RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 10 || సంచిక : 165 || గుంటూరు || బుధవారం, నవంబర్ 27, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 1.00 || పేజీలు : 12


## మన రాజ్యాంగం సజీవమైన, ప్రగతిశీల పత్రం

- రాజ్యాంగంతో సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి లక్ష్యాలను అందుకున్నాం
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- గత కొన్నేళ్ల నుంచి సమాజంలో అన్ని రంగాల కోసం, ముఖ్యంగా బలహీన వర్గాల సంక్షేమం గురించి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నాం
- పేదలకు ఇండ్లు లభిస్తున్నాయని, దేశంలో ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాల కల్పన జరుగుతుంది
- 75 ఏళ్ల సంస్మరణ పోస్టేజ్ స్టాంప్, ఓ నాణేం విడుదల



## ఈవీఎంలు వద్దు.. బ్యాలెట్ పేపరే కావాలి

'ఈవీఎంలను పక్కన పెట్టాలంటే మనం అందరం ఒక్కతాటిపైకి రావాల్సిన అవసరం ఉంది
నేను ఎన్నికల గురించి మాట్లాడాలనుకోవడం లేదు
పేద, బడుగు బలహీన వర్గాల ఓట్లు వృథా అవుతున్నాయి
వాళ్లంతా బ్యాలెట్ పేపర్ ఓటింగ్‌నే కోరుకుంటున్నారు'
కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే






### గత పదేళ్లలో రైల్వే శాఖలో 5లక్షల మందిని రిక్రూట్ చేశాం

- కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్
- ఇది అంతకుముందు దశాబ్దం (20042014) కంటే ఎక్కువగానే ఉందని
- ప్రస్తుతం 12,000 జనరల్ కోచ్‌లు ఉత్పత్తిలో ఉన్నాయి
- రానున్న కాలంలో మరిన్ని ఉద్యోగాలు ఇస్తాం

# స్మార్ట్ వర్క్ చేయండి

## ఉద్యోగులకు సీఎం చంద్రబాబు హితబోధ..



- సాయంత్రం 6 తర్వాత ఆఫీస్‌లో ఉండొద్దు
- తాను కూడా 6 గంటలకే సచివాలయం నుంచి వెళ్లిపోతా
- గతంలో ఎక్కువ గంటలు కార్యాలయంలో ఉండి పనిచేసే సంస్కృతి ఉండేదని
- టెక్నాలజీ కారణంగా ఆ అవసరం ఇప్పుడు లేదు
- 6 గంటల తర్వాత ఎవరూ కార్యాలయాల్లో ఉండొద్దనేది ఇప్పుడు తన విధానం

**అమరావతి**

రాజ్యాంగ దినోత్సవంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇవాళ (మంగళవారం) ఏపీ సచివాలయంలో జరిగిన 75వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. స్మార్ట్ వర్క్ చేయండి... సాయంత్రం 6 తర్వాత ఆఫీస్‌లో ఉండొద్దని సూచించారు. తాను కూడా 6 గంటలకే సచివాలయం నుంచి వెళ్లిపోతానని చెప్పారు. ఉద్యోగులు హార్డ్ వర్క్ వద్దని.. స్మార్ట్ వర్క్ చేయాలని హితబోధ చేశారు. గతంలో ఎక్కువ గంటలు కార్యాలయంలో ఉండి పనిచేసే సంస్కృతి ఉండేదని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. టెక్నాలజీ కారణంగా ఆ అవసరం ఇప్పుడు లేదని సీఎం చంద్రబాబు అన్నారు. 6 గంటల తర్వాత ఎవరూ కార్యాలయాల్లో ఉండొద్దనేది ఇప్పుడు తన విధానమని అన్నారు. సచివాలయ ఉద్యోగులతో సహా ఏ ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కువ గంటలు కష్టపడాల్సిన పనిలేదని చెప్పారు. స్మార్ట్ వర్క్ ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. తాను కూడా సచివాలయం నుంచి 6 గంటలకే ఇంటికి వేళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నానని ముఖ్యమంత్రి తెలిపారు. రాజ్యాంగ దినోత్సవ



### గజేంద్రసింగ్‌కు 7 ప్రాజెక్టులపై ప్రతిపాదనలు అందించాం

- గజేంద్రసింగ్ షెకావత్ అంటే తనకు ఎంతో గౌరవం ఉందన్న పవన్
- తమ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని వ్యాఖ్య
- రాష్ట్రంలో పర్యాటక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరామన్న పవన్

**ఢిల్లీ**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అవుతున్నారు. ఈ క్రమంలో కేంద్ర పర్యాటకశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తో ఆయన భేటీ

## 48 గంటల్లో ఏపీలో భారీ వర్షాలు

5 రోజుల పాటు వర్షాలు పడతాయని అంచనా
అన్ని పోర్టుల్లో ఒకటో నంబరు ప్రమాద హెచ్చరికలు జారీ



**విశాఖపట్నం**


నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర వాయుగుండంగా మారింది. గంటలకు 12 కిలోమీటర్ల వేగంతో ఉత్తర వాయవ్య దిశగా పయనిస్తోంది. చెన్నైకు 800 కిలోమీటర్ల దూరంలో తీవ్ర వాయుగుండం కేంద్రీకతమై ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఇది.. ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ బలపడి బుధవారం తుపానుగా మారే అవకాశం

## రఘురామ టార్చర్ కేసులో.. ఆ అధికారి అరెస్ట్

- ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరైన విజయపాల్...
- రఘురామను కస్టడీలో చిత్రహింసలు పెట్టినట్టు విజయపాల్ పై ఆరోపణలు
- ఇప్పటికే పలు దఫాలుగా విచారించిన పోలీసులు
- ముందస్తు బెయిల్ అభ్యర్థనకు సుప్రీంకోర్టులో చుక్కెదురు

**ప్రకాశం**

డిప్యూటీ స్పీకర్, ఉండి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణమరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్‌ను పోలీసులు ఇవాళ (మంగళవారం) అరెస్ట్ చేశారు. విజయ్‌పాల్ రిమాండ్ రిపోర్ట్‌ను పోలీసులు సిద్ధం చేస్తున్నారు. గుంటూరుకు విజయ్‌పాల్‌ను పోలీసులు





### రష్యా అధీనంలోని అణు ప్లాంట్‌పై ఉక్రెయిన్ డ్రోన్ దాడి

- రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తీవ్రం
- 24 గంటల వ్యవధిలో ఐదు సార్లు డ్రోన్ దాడులు జరిగాయన్న రష్యా
- అణు ప్లాంట్ పరిపాలనా భవనం దెబ్బతిందని వెల్లడి

## రామ్ గోపాల్ వర్మ ఎక్కడున్నా

# వదిలేది లేదు

- పవన్ కల్యాణ్ మాస్ వార్నింగ్
- పోలీసుల సామర్థ్యంపై స్పందించను..
- "ఆర్జీవీతో పాటు పలువురు నోటీసులు ఇచ్చినా విచారణకు రాకపోవడంపై ఇప్పుడే స్పందించను
- ఈ కేసు విషయంలో పోలీసులను పని చేసుకోనివ్వండి. నా పని నేను చేస్తాను...
- సమోసాల కోసమే వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రూ .9 కోట్లు ఖర్చుపెట్టారు
- వైసీపీ ప్రభుత్వంలో అసలు బాధ్యత లేదు.
- పారదర్శక లేదు.. జవాబుదారీతనం అసలే లేదు



**ఢిల్లీ**

సెన్సేషనల్ డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ కోసం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా పోలీసులు రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా గాలిస్తున్నారు. సోషల్ మీడియాలో పోస్టుల కేసులో రామ్‌గోపాల్ వర్మ ఒంగోలు రూరల్ పోలీసు స్టేషన్‌లో హాజరుకావాల్సి ఉండగా డుమ్మా కొట్టారు. దీంతో ప్రకాశం జిల్లా పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి వర్మను అరెస్టు చేసేందుకు వెతుకుతున్నారు. అయితే ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. పలువురు కేంద్రమంత్రులను కలుస్తున్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ వేదికగా మీడియాతో

### ఏపీ సహా 4 రాష్ట్రాల్లో రాజ్యసభ ఖాళీలకు ఉప ఎన్నికలు

- షెడ్యూల్ విడుదల
- ఏపీలో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ
- మరో మూడు రాష్ట్రాల్లో మూడు ఖాళీలు
- మొత్తం 6 రాజ్యసభ ఖాళీలకు డిసెంబరు 20న పోలింగ్
- అదే రోజున ఓట్ల లెక్కింపు



# సంపాదకీయం

## మొక్కుబడిగా 'కాప్' సదస్సులు

ప్రపంచం మొత్తం మీద అసాధారణ వాతావరణ పరిణామాలకు తోడు ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తున్న యుద్ధం ఫలితంగా తలెత్తిన ఇంధన సంక్షోభం, బొగ్గుపులుసు వాయువుల వెల్లువను తగినంతగా ప్రపంచ దేశాలు కట్టడి చేయలేకపోతున్నాయి. భవిష్యత్తులో భూగోళాన్ని ఎలా పరిరక్షించుకోవాలన్న ప్రధాన అంశాలు చర్చించేందుకు ఏటా ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన నిర్వహిస్తున్న వాతావరణ 'కాప్' సదస్సులు మొక్కుబడిగా సాగుతున్నాయి తప్ప అనుకున్న లక్షాలను సాధించడం లేదు. వాతావరణ మార్పులను నివారించడానికి ఎలాంటి ప్రణాళికలు చేపట్టాల్సి ఉంటుందో సదస్సులోని సభ్యదేశాలు తప్పనిసరిగా చర్చించవలసి ఉంటుంది.ఆ మేరకు తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉన్నా అగ్రదేశాలు ఈ విషయంలో అంటీఅంటనట్టు వ్యవహరిస్తున్నాయి. ఇప్పుడు కాప్ 29 సదస్సులో కూడా అగ్రదేశాలు నిధుల కేటాయింపు విషయంలో ఉదాసీనంగా వ్యవహరించడం స్పష్టమైంది. అజర్‌బైజాన్ రాజధాని బాకు వేదికగా ఐక్యరాజ్యసమితి కాప్ 29 పర్యావరణ సదస్సులో దాదాపు (నవంబర్ 11 నుంచి 24 వరకు) 14 రోజుల పాటు సాగిన చర్చలు అనుకున్న లక్షాల సాధన విషయంలో అసంతృప్తినే మిగిల్చాయి. వాతావరణంలో ప్రతికూల మార్పులపై పోరాడేందుకు వర్ధమాన దేశాలకు ధనిక దేశాలు అందజేయాల్సిన ఆర్థిక సాయం 300 బిలియన్ డాలర్లుగా నిర్ణయించారు. పదేళ్లపాటు ప్రతి సంవత్సరం 300 బిలియన్ డాలర్లు అభివృద్ధి చెందుతున్న దేశాలకు సంపన్న దేశాలు నిధులు సమకూర్చాలని కాప్29 సదస్సు చేసిన తీర్మానంపై భారత్‌తో సహా వర్ధమాన దేశాలన్నీ అసంతృప్తి వ్యక్తం చేశాయి.ఏటా 300 బిలియన్ డాలర్లు చాలవని, కనీసం 1.3 ట్రిలియన్ డాలర్లయినా ఇవ్వాలని వాదించాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు ఏటా ఎదుర్కొంటున్న వాతావరణ బీభత్సం, ఇతర సమస్యల సవాళ్లతో పోలిస్తే 2035 వరకు ఏటా కేటాయించే ఈ 300 బిలియన్ డాలర్ల మొత్తం చాలా అల్పమైనదని భారత్ విమర్శించింది. అయితే అగ్రరాజ్యం అమెరికా మాత్రం 300 బిలియన్ డాలర్ల వాతావరణ నిధి తీర్మానం ఎంతో గొప్పగా ఉందని ప్రశంసించింది. 2015లో ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో కాప్ సదస్సులో ఆమోదించిన 1.5 డిగ్రీల సెల్సియస్ స్థాయికి ప్రపంచ ఉష్ణోగ్రతలను తగ్గించే లక్షం ఈనాటికీ సాంకేతికంగా చూసినప్పుడు సాధ్యమేనని, ఐతే రాబోయే పదేళ్లలో మాత్రం వాతావరణంలో కలుషిత వాయువులను గణనీయంగా తగ్గించుకోవలసిన అవసరం ఉందని ఐక్యరాజ్యసమితి సూచించింది. ఆనాడు పారిస్ ఒప్పందంపై 200 దేశాలు సంతకాలు చేశాయి.పరిస్థితులు ఇలాగే ఉంటే ఈ శతాబ్దాంతానికి వాతావరణంలో ఉష్ణోగ్రతలు మూడు డిగ్రీల సెల్సియస్‌కు పెరుగుతాయని తాజా అంచనాలు చెబుతున్నాయి. 2023లో 57.1 గిగా టన్నుల కార్బన్‌డైయాక్సైడ్ వాయువుల వరకు ప్రపంచ ఉద్గారాలు రికార్డు స్థాయిలో చేరుకున్నాయి. ఇవి 2022 నాటికన్నా 1.3 శాతం ఎక్కువ. వీటిలో 77% జి20 దేశాల నుంచే వెలువడుతున్నాయి. ఈ ఉద్గారాలను తక్షణం నిరోధించలేకుంటే 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్ సెల్సియస్ వరకు భూతాపాన్ని అదుపు చేయాలన్న పారిస్ సదస్సు ఒప్పంద లక్షం కొన్నేళ్లలోనే కనుమరుగైపోయే ప్రమాదం ఉంటుంది. వాతావరణ మార్పుల కట్టడికి కట్టుబడి ఉండటం ఎంతో వ్యయంతో కూడుకున్న లక్షం.అందుకు వర్ధమాన దేశాలకు ఏటా 100 బిలియన్ డాలర్ల వరకు ఆర్థిక సాయాన్ని అందిస్తామని అభివృద్ధి చెందిన దేశాలు 2009 కొపెన్‌హెగెన్ వాతావరణ సదస్సులో ప్రతిజ్ఞ చేసినా, అది ఇంతవరకు సరిగ్గా అమలు కాలేదు. అలాగే కాప్ 26 సదస్సులో శిలాజ ఇంధనాల వినియోగాన్ని విడిచిపెట్టాలన్న ప్రతిపాదనపై భిన్నాభిప్రాయాలు వెలువడ్డాయి. ఈ నిర్ణయాన్ని కొంతవరకు పట్టించుకోకుండా పక్కన పెడితే బాగుంటుందని సౌదీఅరేబియా, జపాన్, ఆస్ట్రేలియా వంటి దేశాలు ఐక్యరాజ్యసమితిని పరోక్షంగా అభ్యర్థించాయి. ఈ సమస్యను నీరు గార్చాలని కోరుతూ ప్రభుత్వాల నుంచి, కంపెనీల నుంచి, మరికొన్ని సంస్థల నుంచి దాదాపు 3200 అభ్యర్థనలు వచ్చాయి. మొత్తం మీద శిలాజ ఇంధనాల వినియోగాన్ని అంత తొందరగా తగ్గించవలసిన అవసరం లేదన్న అభిప్రాయంలో అమెరికా తదితర అగ్రదేశాలు ఉన్నాయి. బొగ్గు వినియోగాన్ని బాగా తగ్గించాలన్నదే కాప్ సదస్సుల ప్రధాన అజెండా అయినప్పటికీ ఆ మేరకు బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ కేంద్రాలను మూసివేయడానికి ఆస్ట్రేలియా తదితర దేశాలు ముందుకు రావడం లేదు.బొగ్గు నుంచి వెలువడే వాయువులను శూన్యస్థాయికి తీసుకురావాలన్న ప్రతిపాదనకు అగ్రదేశాలు మొగ్గు చూపడం లేదు. 2030 నాటికి అడవుల నిర్మూలనను పూర్తిగా అరికడతామని ఆస్ట్రేలియాతోపాటు మరో 123 దేశాలు కాప్ 26 సదస్సులో ప్రమాణ పత్రం పై సంతకాలు చేశాయి. అంతకన్నా ముందు కూడా ఇలాంటి ఒప్పందాలు అనేకం జరిగాయి. ఇవి అమలులోకి రానప్పుడు ఫలితం ఏముంటుంది? హిమాలయాలు వంటి సున్నిత ప్రాంతాల్లో అడవులను నరికి వేయడం, నిర్మాణాలు చేపట్టడం ఫలితంగా తీవ్ర వైపరీత్యాలు సంభవిస్తుండటం మనకు నిత్యం అనుభవమవుతున్నాయి. ఆసియా మొత్తం మీద అటవీ భూములు తగ్గిపోగా, అభివృద్ధి నిర్మాణాల పేరుతో అటవీ భూముల పరిరక్షణ చట్టాలనే మార్చి వేస్తున్నారు. ఇవన్నీ పరిశీలిస్తే ఇంతవరకు జరిగిన వాతావరణ సదస్సులు ప్రమాణ పత్రాలకే పరిమితమైన మొక్కుబడి సదస్సులుగా మిగిలిపోయాయి.

# నిబద్ధత గల నేత వీపీ సింగ్



భారత దేశ రాజకీయాలలో తనదంటూ ప్రత్యేక ముద్ర వేసిన నేత విశ్వనాథ్ ప్రతాప్ సింగ్. ప్రధాన మంత్రి కావడానికి ముందు అవినీతిపై పోరాడటానికి అధికారాన్ని త్యాగం చేసిన ఆదర్శ నేత ఆయన. వీపీ సింగ్ అవినీతిని జాతీయ సమస్యగా మార్చాడు. వివాదాస్పదమైన బోఫోర్స్ తుపాకీ ఒప్పందంపై రాజీవ్ గాంధీ ప్రభు త్వాన్ని ఇరకాటంలో పెట్టాడు. అవినీతికి వ్యతిరేకంగా తన పోరా టాన్ని వీధుల్లోకి తీసుకెళ్లడానికి కేబినెట్ నుండి రాజీనామా చేశాడు. హెచ్‌డిడబ్ల్యూ జలాంతర్గామి ఒప్పందానికి సంబంధించిన విచారణపై అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీతో విభేదాల కారణంగా తాను రాజీనామా చేశానని 2005 లో శేఖర్ గుప్తాకు ఇచ్చిన ఇంట ర్వ్యూలో చెప్పాడు. రక్షణ ఒప్పం దాలలో అవినీతి 1989 లోక్ సభ ఎన్నికలలో కేంద్ర సమస్యగా మారింది. అంతేగాక 1990 ఆగస్టులో, విపి సింగ్ పార్ల మెంటులో చాలా కాలంగా మరచి పోయిన మండల్ కమిషన్ నివేదిక సిఫారసులను ప్రవేశపెట్టి, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఓబిసి సమాజ రిజర్వేషన్లకు మార్గం సుగమం చేసిన ప్రధానిగా చరిత్రలో మిగిలి పోయాడు. వీపీ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన జీవితంలో కొన్ని ముఖ్యాంశాలను గుర్తు చేసుకునే చిరు ప్రయత్నం.విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ (జూన్ 25, 1931 – నవంబరు 27, 2008) భారతదేశ ఏడవ ప్రధాన మంత్రిగా 1989 నుండి 1990 వరకు పనిచేసాడు. ఆ సమయంలోనే మండల్ కమిషన్ నివేదిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలలో వెనుకబడిన కులాలకు 27% రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయించాడు. వీపీ సింగ్ 1931 జూన్ 25 న మండా ఎస్టేట్ ను పరిపాలించిన రాజపుత్ర జమీందారీ కుటుంబంలో జన్మించాడు. అయన డెహ్రాడూన్ లోని కలనల్ బ్రౌన్ కేంబ్రిడ్జ్ స్కూలులోబీ అలహాబాద్, పూణె విశ్వవిద్యాలయాలలో చదివాడు. రాజస్థాన్ లోని డియోగర్ – మడారియా రాజు కుమార్తె అయిన సితా కుమారిని 1955 జూన్ 25 న వివాహం చేసుకున్నాడు. ఇది పెద్దలు కుదిర్చిన పెళ్ళి. ఈ వివాహం జరిగినపుడు ఆయనకు 24 సంవత్సరాలు, ఆమెకు 18 సంవత్సరాలు. 1969లో ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున సభ్యుడయ్యాడు. 1971 లో లోక్‌సభకు ఎన్నిక య్యాడు. 1974లో ప్రధానమంత్రి ఇందిరా గాంధీ మంత్రి వర్గంలో వాణిజ్య శాఖ ఉపమంత్రిగా బాధ్యతలు స్వీకరించాడు. 1976 నుండి 1977 వరకు వాణిజ్య శాఖా మంత్రిగా తన సేవలనందించాడు. 1980లో జనతా పార్టీ తరువాత ఇందిరా గాంధీ మరల ఎన్నుకో బడినప్పుడు, ఇందిర ఆయన్ని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిని చేసింది. అలా 1980%–%82 వరకు పని చేశాడు. 1983లో తిరిగి వాణిజ్య మంత్రి పదవిని పొందాడు.1984 సార్వత్రిక ఎన్నికల తరువాత భారతదేశ 10వ కేబినెట్ లో ఆర్థిక మంత్రిగా రాజీవ్ గాంధీచే నియ మితుడయ్యాడు. బహుశా గతంలో కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక సహాయాన్ని అందించిన పారిశ్రామిక వేత్తలపై ఆదాయపు పన్ను శాఖ దాడులు జరుపుతున్నందున ఆ పదవి నుండి తొలగించ బడ్డాడు. ఆర్థిక మంత్రిత్వ శాఖనుండి ప్రక్కకు తప్పించినప్పటికీ, సింగ్ కు దేశ ప్రజలలో ఉన్న జనాదరణ కారణంగా 1987 జనవరిలో రక్షణ మంత్రి బాధ్యతలను అప్పగించారు. నాలుగు వందల 155ఎంఎం శతఘ్నులను స్వీడిష్ కంపెనీ ఏబీ బోఫోర్స్ కంపెనీ నుంచి 1437 కోట్ల రూపాయల ఖర్చుతో కొనడానికి ఒప్పందం కుదిరిన విషయంలో, భారతదేశం, స్వీడన్ ప్రభుత్వాల్లోని పెద్దల మధ్య జరిగిన అవకతవ కలపై దృష్టి సారించాడు. ఈ అంశం రాజీవ్ గాంధీ ప్రభుత్వాన్ని కుది పేసింది. దానిపై దర్యాప్తు చేయించ డానికి ముందే ఆయనను క్యాబినెట్ నుండి తొలగించారు. ఫలితంగా సింగ్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి, లోక్‌సభ సభ్య త్వానికి రాజీనామా చేసాడు. 1989 ఎన్నికలలో రాజీవ్ గాంధీని పదవినుంచి తొలగించటానికి, ఆయనకు వ్యతిరేకంగా వామ పక్షాలు, భారతీయ జనతా పార్టీతో కలసి ఒక కూటమి ఏర్పాటు చేయడానికి సింగ్ బాధ్యత వహించాడు. 1989లో ఆయన పాత్ర భారత రాజకీయాల దిశను మార్చింది. కాంగ్రెస్ పార్టీ నుండి బయటికి వచ్చిన తరువాత సింగ్... అరుణ్ నెహ్రూ, అరిఫ్ మొహమ్మద్ ఖాన్ లతో కలసి జనమోర్చా పేరుతో ప్రతిపక్ష పార్టీని ప్రారంభించాడు. అలహాబాద్ లోక్‌సభకు జరిగిన ఉపన్నికలలో సునీల్ శాస్త్రిని ఓడించి తిరిగి ఎన్ని కయ్యాడు.1988 అక్టోబరు 11 న జనతాపార్టీ సంకీర్ణం నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ జన్మదినం సందర్భంగా రాజీవ్ గాంధీని వ్యతిరేకించే పార్టీలైన జనమోర్చా, జనతాపార్టీ, లోక్‌దళ్, కాంగ్రెస్ (ఎస్) పార్టీలను కలిపి జనతాదళ్ పార్టీని స్థాపిం చాడు. జనతాదళ్ పార్టీకి అధ్యక్షు డైనాడు. ద్రవిడ మున్నేట్ర ఖగజం, తెలుగు దేశం పార్టీ, అసోం గణ పరిషత్ వంటి ప్రాంతీయ పార్టీలతో కలసి జనతాదళ్ పార్టీ నేషనల్ ఫ్రంట్ పేరుతో సంకీర్ణ దళం ఏర్పడినది. దీనికి వి.పి.సింగ్ కన్వీనరుగా, ఎన్.టి.రామారావు అధ్యక్షునిగా, పర్వతనేని ఉపేంద్ర జనరల్ సెక్రటరీగా నియమి తులయ్యారు.1989 సార్వత్రిక ఎన్నికలలో నేషనల్ ఫ్రంటు, కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలైన భారతీయ జనతా పార్టీ, వామపక్ష పార్టీల (రెండు ప్రధాన ప్రతిపక్ష పార్టీలను)తో కలసి సీట్ల సర్దుబాటు చేసుకొని పోటీ చేసింది. అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అద్వానీల నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ, కమ్యూ నిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్కిస్టు), కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా వంటి వామపక్షాలు ప్రభుత్వం బయటి నుండి మద్దతు ఇవ్వడంతో ప్రభుత్వం ఏర్పడింది.పార్లమెంటు సెంట్రల్ హాల్ లో 1989 డిసెంబరు 1 జరిగిన సమవేశం ద్వారా వి.పి.సింగ్ ప్రధాన మంత్రిగా ఎన్నుకోబడి, 1989 డిసెంబరు 2 న భారత దేశ 7వ ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి, 1990 నవంబరు 10 వరకు ఒక సంవత్సరం లోపే ప్రధాన మంత్రిగా పనిచేసాడు. మార్చి 1990 లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో సింగ్ సంకీర్ణ ప్రభుత్వం పార్లమెంటు లోని రెండు సభలలో నియంత్రణ సాధించింది. ఈ కాలంలో జనతాదళ్ పార్టీ ఐదు రాష్ట్రాలలో అధికారం చేజిక్కించు కుంది. హర్యానా రాష్ట్రంలోని ఓం ప్రకాష్ చౌతాలా ప్రభుత్వం, గుజ రాత్ లోని చిమన్ భాయ్ పటేల్ ప్రభుత్వం, ఒడిశాలోని బిజూ పట్నాయక్ ప్రభుత్వం, బీహార్ లోని లాలూ ప్రసాద్ యాదవ్ ప్రభుత్వం, ఉత్తరప్రదేశ్ లోని ములాయం సింగ్ యదవ్ ప్రభుత్వాలను జనతాదళ్ పార్టీ ఏర్పరచింది. నేషనల్ ఫ్రంటు లోని మిత్రపక్షాలైన ఎన్.టి రామరావు, ప్రఫుల్ల కుమార్ మహంతా కూడా ప్రభుత్వాలను ఏర్పరచారు. జనతాదళ్ కేరళ రాష్ట్రంలోని ఇ.కె.నాయనార్ తో, రాజస్థాన్ లో భైరాన్ సింగ్ షెకావత్ తో కూడా అధికారాన్ని పంచుకుంది. మండల్ కమిషన్ నివేదికమండల్ కమిషన్ భారత దేశంలోని సామాజిక, విద్యాపరంగా వెనుక బడిన తరగతుల పరిస్థితులని అధ్యయనం చేసే కమీషన్. దీనిని 1979 జనవరి 1 న అప్పటి జనతా పార్టీ కి చెందిన భారత ప్రధాన మంత్రి మొరార్జీ దేశాయ్ చే ప్రారంభించ బడినది. ఆ కాలంలో ఏర్పాటు చేసిన కమిషన్ ఛైర్మన్ గా బి.పి.మండల్ వ్యవహరించాడు. అయన రూపొందించిన మండల్ కమిషన్ నివేదిక భారత దేశంలో వెనుక బడిన తరగతులు, యితర వెనుక బడిన తరగతులుగా సూచించ బడిన కులాలకు సామాన్య జన ప్రవంతిలో అను సంధానం చేసే మార్గాలను అధ్యయనం చేసి క్రమ బద్ధము, న్యాయ బద్ధమూ అయిన విధాన నిర్మాణాన్ని ప్రభుత్వానికి సమర్పిం చింది. కానీ ఆ సమయానికి మొరార్జీ దేశాయి ప్రధాని పదవి నుండి వైదొలగ వలసి వచ్చింది. తరువాత కాంగ్రెస్ పాలనలో సుమారు 10 సంవత్సరాలు మండల్ కమిషన్ నివేదిక బుట్ట దాఖలు అయిపోయింది. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం పతనమై వి.పి. సింగ్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మండల్ కమీషన్ నివేదికకు తన ప్రభుత్వ ఆమోద ముద్ర వేసాడు.ఓబిసి రిజర్వేషన్లను (క్రిమీలేయర్ కంటే దిగువన) 2008 లో సుప్రీం కోర్టు సమర్థించింది. ఆయన పాలనా సమయంలో శ్రీలంక లోని తమిళ వేర్పాటు వాద ఉద్యమాన్ని ఎదుర్కోవడానికి అంతకు పూర్వం రాజీవ్ గాంధీ భారత సైన్యాన్ని పంపించి చేపట్టిన, విఫలమైన ఆపరేషన్‌కు ముగింపు పలకాలని నిర్ణయించాడు. భారత సరిహద్దులో యుద్ధాన్ని ప్రారంభించేందుకు బెనజీర్ భుట్టో నేతృత్వంలోని పాకిస్తాన్ చేసిన ప్రయత్నాలను ఆయన అడ్డు కున్నాడు. వి.పి.సింగ్ 2008 నవంబరు 27 న న్యూఢిల్లీ లోని అపోలో ఆసు పత్రిలో మరణించాడు. 2008 నవంబరు 29 న అలహాబాదు లోని గంగా నదీ తీరంలో దహనం చేసారు.

# మణిపూర్ మంటలు చర్చలతోనే చల్లారాలి!

స్వల్ప విరామం అనంతరం మణిపూర్ మళ్లీ మండుతోంది. హింసాత్మక సంఘటనలకు సంబంధించిన సరికొత్త వార్తలు రాష్ట్రం అంతటి నుంచి వస్తున్నాయి. వివాదం పరిష్కారంలో వైఫల్యం పట్ల రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పట్ల నిరసనోద్యమానికి ఈ దఫా విద్యార్థులు సారథ్యం వహిస్తున్నారు. ప్రస్తుతం జాతుల మధ్య సాగుతున్న దౌర్జన్యకాండను కట్టడి చేయడానికి మోహరించిన అదనపు కేంద్ర బలగాలను ఉపసంహరించాలని విద్యార్థి సంఘాలు కోరాయి. ఏడాదిన్నర పైగా ఘర్షణలు కొనసాగుతున్నా ప్రశాంత పరిస్థితుల పునరుద్ధరణలో ఆ బలగాలు విఫలమయ్యాయని సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఉధృతమవుతున్న హింసాత్మక సంఘటనలు కారణంగా రాష్ట్రంలోని విద్యా సంస్థలను మూసివేయాలన్న ప్రభుత్వ నిర్ణయం, రాష్ట్ర 'ప్రాంతీయ, పరిపాలన సమగ్రత'ను పరిరక్షించాలన్న పిలుపు పట్ల వారు మణిపూర్ రాజ్‌భవన్ ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు.

ఇంఫాల్ లోయలో ముగ్గురు వ్యక్తులను బలిగొన్న ఇటీవలి డ్రోన్, క్షిపణి దాడుల నేపథ్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. అయితే, ఆ దాడుల్లో డ్రోన్లను గానీ, రాకెట్లను గాని ఉపయోగించలేదని అసోం రైఫిల్స్ విశ్రాంత డిజి లెఫ్టినెంట్ జనరల్ పిసి నాయర్ ఇటీవల ఒక మీడియా ఇంటర్వ్యూలో చెప్పారు. ఆయన మణిపూర్ పోలీసులను 'మెయితీ పోలీసులు' గా కూడా అభివర్ణించారు. జాతుల మధ్య ఘర్షణలో వారు పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నారని ఆయన సూచనప్రాయంగా తెలిపారు. మణిపూర్ పోలీస్ శాఖ దానిని ఖండించింది. డ్రోన్, హైటెక్ క్షిపణి దాడులు జరిగాయనేందుకు ఆధారాలు ఉన్నాయని పోలీస్ శాఖ తెలిపింది. డ్రోన్లను స్వాధీనం చేసుకున్నారు. మణిపూర్ పోలీసులపై వ్యాఖ్యలకు అసోం రైఫిల్స్ విశ్రాంత డిజిని మణిపూర్ పోలీస్ శాఖ తీవ్రంగా విమర్శించింది.మెయితీ, కుకీ జో సమాజాల మధ్య జాతుల పరమైన చీలిక రాష్ట్రం జాతుల మధ్య తీవ్ర వైరుధ్యాలను సృష్టించింది. ఎవరైనా కుకీ అయినట్లయితే సదరు వ్యక్తి పోలీస్ అధికారి లేదా సైనికాధికారి లేదా రాజకీయ నాయకుడు అయినప్పటికీ బఫర్ జోన్ దాటి వెళ్లజాలడు. కుకీ జో తెగకు చెందిన మాజీ సైనికుడు లింఖోలాయ్ మాతె గత సెప్టెంబర్ 9 రాత్రి యాదృచ్ఛికంగా మెయితీ మెజారిటీ ప్రాంతంలోకి ప్రవేశించినప్పుడు అతనిని ఇంఫాల్ పశ్చిమ జిల్లాలో కొట్టి చంపారు. సంఘర్షణల సమయంలో మణిపూర్ పోలీస్, కేంద్ర బలగాల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు సర్వసాధారణంగా మారాయి.ఆ సమాజాల మధ్య అపనమ్మకం ఎంత గాఢంగా ఉంది అంటే భద్రత దళాలు, శాంతి భద్రతల పరిరక్షక సంస్థలు జాతుల పరంగా చీలిపోయాయనే ఆరోపణలు ఉన్నాయి. అటువంటి దౌర్జన్యకరం పరిస్థితిలో సంఘటిత కృషితో ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడి తీరవలసిన అవసరం భద్రత దళాలపై ఉన్నప్పుడు వారు పరస్పరం నిందించుకుంటున్నారు. పోలీసులు, భద్రత బలగాల మధ్య సమన్వయం లేమిని దుండగులు, సంఘ వ్యతిరేక శక్తులు అవకాశంగా తీసుకుంటున్నారు. జర్నలిస్టులు, మేధోవర్గాలు కూడా జాతులపరంగానే కాకుండా, సంఘర్షణపై తమ దృక్పథంలో కూడా మణిపూర్ వివాదంపై చీలిపోయారు. దానిపై విస్తృతంగా ప్రచారం సాగుతోంది. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఎ) వంటి దర్యాప్తు సంస్థలు, ప్రభుత్వంతో కాల్పుల విరమణ, ఫ్రేమ్‌వర్క్ ఒప్పందంపై సంతకం చేసిన ఎన్ఎస్‌సిఎన్ ఐఎం వంటి తీవ్రవాద సంస్థలు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటుండడం కూడా వేధిస్తోంది. రాష్ట్రంలో జాతుల మధ్య హింసాకాండను రేకెత్తించి, రాష్ట్రాన్ని అస్థిరపరచేందుకు మణిపూర్‌లోకి రెండు నిషిద్ధ మెయితీ సంస్థల చొరబాటుకు ఎన్ఎస్‌సిఎన్ ఐఎంలోని 'చైనా మయన్మార్ మాడ్యూల్' సాయం చేసిందని ఆరోపిస్తూ ఎన్‌ఐఎ ఒక చార్జిషీట్ దాఖలు చేసిందని 'ది హిందూ' ఈ ఏడాది మేలో ఒక వార్త రాసింది.మరొక వైపు, మయన్మార్‌లోని మెయితీ విప్లవ వర్గాలపై పోరు సాగించేందుకు కుకీ తీవ్రవాద వర్గాలకు భారతీయ భద్రత బలగాలు సాయం చేస్తున్నాయని ఎన్ఎస్‌సిఎన్‌ఐఎం మే 15న ఆరోపించింది. కుకీ తీవ్రవాద వర్గాలకు లాజిస్టిక్ మద్దతు ఇస్తూ నాగాలకు వ్యతిరేకంగా రక్తపాతంతో కూడిన ఘర్షణలో పాల్గొనేందుకు అనుబంధ బలగాలుగా కుకీలను భారతీయ భద్రత దళాలు వినియోగించుకుంటున్నాయని కూడా ఎన్ఎస్‌సిఎన్ ఐఎం ఆరోపించింది. మణిపూర్‌లో హింసాకాండను అణిచివేచి, శాంతి స్థాపన కృషిలో బీరేన్ సింగ్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైనప్పటికీ ఆ ప్రభుత్వంపై మోదీ ప్రభుత్వం సంపూర్ణ విశ్వాసం ప్రదర్శిస్తున్నప్పుడు కేంద్ర ప్రభుత్వ అజమాయిషీలోని భారతీయ భద్రత దళాలు కుకీ తీవ్రవాదులకు ఎందుకు సాయం చేస్తున్నాయి? మణిపూర్ హింసాకాండ వెనుక అనేక స్వప్రయోజక శక్తుల లోపాయికారీ పాత్ర ఉందని ఇది సూచిస్తోంది.ఈ వివాదంలో సంబంధిత సంస్థల పాత్రను స్పష్టంగా అర్థం చేసుకోవడానికి వాటిని వేరు చేసి చూడవలసి ఉంటుంది. వివిధ భౌగోళిక ప్రాంతాల మధ్య జనాభా విభజన, ఆధిపత్య భావంతో అధికారం కేంద్రీకరణ, ప్రాంతీయ పరిపాలన సమగ్రత అనే దానికి ముప్పు భావన, జాతుల గ్రూపుల్లో వివిధ మతపరమైన గుర్తింపుపై వ్యవస్థాగత లోపం ఆధారపడి ఉంది. మణిపూర్ జనాభాలో 51 శాతం మేర ఉన్న ప్రధానమైన హిందు వర్గం మెయితీలు రాష్ట్రంలో పది శాతం భూమిని మాత్రమే కలిగి ఉన్నారు. మరొక వైపు జనాభాలో 40 శాతం ఉన్న, చాలా వరకు క్రైస్తవులైన కుకీలు, నాగాలు 90 శాతం భూమిని ఆక్రమించుకుని ఉన్నారు. తమ సంఖ్య అధికంగా ఉన్న కారణంగా మెయితీలు శాసనసభలో భారీ ప్రాతినిధ్య వాటా కలిగి ఉన్నారు. అది మెయితీ ఆధిక్యవాదాన్ని ప్రోత్సహిస్తోంది. మెయితీ ముఖ్యమంత్రులు 1990 నుంచి రాష్ట్రాన్ని పాలిస్తున్నారు. అది కుకీలు, నాగాల్లో నిరసన పెరుగుదలకు దారి తీస్తోంది. రాజకీయ వ్యవస్థలో తమను చిన్నచూపు చూస్తున్నారని, తమకు తక్కువ ప్రాతినిధ్యం ఉంటున్నదని వారు భావిస్తున్నారు.మణిపూర్ బడ్జెట్, అభివృద్ధి కార్యక్రమాల్లో అత్యధిక భాగం మెయితీ ఆధిక్యంలోని ఇంఫాల్ లోయ లక్షంగా ఉంటున్నదని కూడా రాష్ట్రంలోని మైనారిటీలు పేర్కొంటున్నారు. మణిపూర్‌లో ఏళ్ల తరబడి సంఘర్షణలకు లక్షంగా నాగాలు ఉంటున్నారు. కుకీ జో సమాజం ఆ తరువాత ఆ సంఘర్షణ బరిలోకి ప్రవేశించింది. ఎన్ఎస్‌సిఎన్ ఐఎంతో భూభాగం పరిమితి లేకుండా కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన నేపథ్యంలో మణిపూర్‌లో ప్రాంతీయ, పరిపాలన పరిధికి డిమాండ్ తలెత్తింది. 2001లో ఎన్ఎస్‌సిఎన్ (ఐఎం)తో కాల్పుల విరమణ పొడిగింపు ఒప్పందంలో ఇతర అంశాలతో పాటు సరికొత్త క్లాజ్ : 'ఏ విధమైన భూభాగ పరిమితులు లేకుండా' అనేది చేర్చారు. ఇప్పుడు ఆ కాల్పుల విరమణ ఒప్పందం మణిపూర్ సహా నాగా నివాసిత ప్రాంతాలు అన్నిటికీ వర్తిస్తుంది.

# స్త్రీ చైతన్యం...ఓల్గా రచనల లక్ష్యం



పోపూరి లలిత కుమారి. ఈ పేరు చాలా మంది సాహిత్యా భిమానులకు అపరిచితం. కానీ ఓల్గా అంటే– తెలియని సాహితీ ప్రియులు లేరు. తెలుగునాట ఆమె పరిచయ అవసరం అసలే లేని అభ్యుదయ రచయిత్రి. ఓల్గా అంటే వేయి వోల్టుల ఒక అక్షర ప్రవాహం. ఆమె రచనలు కణకణ మండే నిప్పు కణికలు. ఆమె ప్రసంగాలు భగభగ మండే నినాదాలు. ఓల్గా అసలు సిసలైన స్త్రీ వాది. ఆమెకు స్త్రీవాదమే సందర్భం. స్త్రీవాదమే ఉద్యమం. స్త్రీవాదమే సాహిత్యం. స్త్రీవాదమే నేపథ్యం. స్త్రీవాదం సాహిత్యం లోనూ, సమాజంలోనూ బలంగా నాటుకు పోవాలన్నదే ఆమె సంకల్పం. బలమైన ఉద్యమాలను నిర్మించుకుంటూ వెళ్తే తప్ప ఆకాశంలో సగం అవకాశంలో సగం లాంటి పదాలకు న్యాయం చేకూరదని ఆమె నమ్మారు. అందుకు ఆమె సాహిత్యాన్ని ఎంచుకున్నారు. ఆమె పెరిగిన నేపథ్యం, చుట్టూ ఉన్న సాన్ని హిత్యం, చదువుకున్న సాహిత్యం– అన్నీ కలగలిపి అభ్యుదయ భావాలకు ఊపిరి లూదాయి. గోర్కీలాంటి అనువాద పుస్తకాలు. పదో ఏటనే శ్రీశ్రీ మహాప్రస్థానం ఆమెపై ఎంతో ప్రభావం చూపాయి. తర్వాత చలం, కొడవటిగంటి కుటుంబరావు రచనల వల్ల ప్రభావితమై, స్త్రీ చైతన్యము అంశముగా రచనలు చేసి, తనకై ఒక ప్రత్యేక స్థానం సంపాదించారు.ఆధునిక తెలుగు సాహిత్యంలో ఓల్గాగా సుపరిచితులైన "పోపూరి లలిత కుమారి''కి ప్రత్యేక స్థానం ఉంది. రాజకీయ, సాహిత్య రంగపు చర్చల్లో స్త్రీవాద దృక్పథాన్ని ప్రవేశ పెట్టిన తెలుగు రచయిత్రిగా ఆమె గుర్తింపు పొందారు. ప్రగతిశీల రచయిత్రిగా... ఓల్గా కథలు, నవలలు, పద్యాలు స్త్రీ సాహిత్య ములో ఎన్నదగినవి. పత్రికలలో, సాహిత్యములో, అనువాద ములలో మహిళా హక్కులపై విస్తృత చర్చలకు ఆమె తెర లేపారు. స్త్రీవాద ఉద్యమానికి ప్రతీకగా నిలిచిన ఓల్గా, తనను తాను తెలుగులో గురజాడ అప్పారావు వ్రాసిన కన్యాశుల్కంతో ప్రారంభమైన అభ్యుదయ రచనా పరంపరలో భాగంగా కూడా భావించారు.నవంబర్ 27, 1950న గుంటూరు జిల్లా చుండూరు మండలం యడ్లపల్లి గ్రామములో పోపూరి వెంకట సుబ్బారావు, వెంకట సుబ్బమ్మ దంపతులకు ఆమె జన్మించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయంలో తెలుగు సాహిత్యంలో స్నాతకో త్తర విద్య (ఎం.ఎ) పూర్తి చేసిన తర్వాత తెనాలిలోని వి.ఎస్.ఆర్. కళాశాలలో తెలుగు అధ్యాపకు రాలిగా పనిచేశారు. చలన చిత్ర రంగములో 'ఉషా కిరణ్' సంస్థకు కథా రచయిత్రిగా పనిచేసి మూడు చిత్రాలు నిర్మించి పురస్కారాలు పొందారు. ఆమె రాసిన "స్వేచ్ఛ" నవలను వివిధ భారతీయ భాషల్లోకి అనువదించ డానికి నేషనల్ బుక్ ట్రస్టు స్వీకరించింది.1986 నుండి 1995 వరకు ఆమె ఉషా కిరణ్ మూవీస్ లో సీనియర్ కార్యవర్గ సభ్యురాలిగా పని చేసారు. 1991 నుండి 1997 వరకు అస్మిత రిసోర్స్ సెంటర్ ఫర్ విమెన్ కు అధ్యక్షురాలిగా పని చేసారు.

అమెరికన్ లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్ వారు ఓల్గా వ్రాసిన 12 రచనలను, ఆమె కథల ఆంగ్లానువాదములను తమ సంగ్రహములో చేర్చారు.రాజకీయ కథలు – 1993, స్వేచ్ఛ – 1994, సహజ – 1995, ప్రయోగం – 1995, మానవి – 1998, కన్నీటి కెరటాల వెన్నెల – 1999, గులాబీలు – 2000, అకాశంలో సగం (ఉత్తమ నవల పురస్కారం), పలికించకు మౌన మృదంగాలు, అలజడి మాజీవితం, జీవితం, కన్నీటి కెరటాల వెన్నెల, అక్షర యుద్ధాలు – 2009, అతడు – ఆమె మనం – 2005, నవలా మాలతీయం – 2006, సరిహద్దులు లేని సంధ్యలు తదితరాలు ఆమె ప్రముఖ రచనలు.

"స్వేచ్ఛ" నవలకు 1987 – ఉషోదయ పబ్లికేషన్స్ వారి ఉత్తమ నవల రచయిత అవార్డు, 1990 – ఉదయం మాగజిన్ వారు తోడు' అనే కథకు ఉత్తమ నవల రచయిత అవార్డు, 1998 – ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు నంది అవార్డు ఉత్తమ కథ రచయిత, 1999 – తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ స్త్రీ రచయిత అవార్డు, 2014 – లోక్ నాయక్ ఫౌండేషన్ సాహితీ పురస్కారానికి ఓల్గా ఎంపిక య్యారు. 2015 – ఆమె వ్రాసిన "విముక్త" కథల సంపుటి ద్వారా ప్రతిష్ఠాత్మకమైన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుకు ఎంపికైనారు. ఈ సంకలనాన్ని డాక్టర్ కె.రామ చంద్రమూర్తి, డాక్టర్ ఎ.మంజులత, డాక్టర్ జి.యోహాన్ బాబుల జ్యూరీ బృందం ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. ఈ కథల గురించి ఓల్గా... వర్తమాన సమాజంలో స్త్రీల వేదనలకు ప్రాతినిధ్యం వహించే కథలు కూడా. ఇవాల్టి సమాజంలో అనేక ఆంక్షలకూ అవమానలకూ హింసలకూ గురై వాటినధిగమించి

లేస్తున్న స్త్రీలు కొందరైతే, వాటిలోనే కూరుకుపోయి వాటిని దాటలేక, దాటాలని తెలియక, నానా యాతనలు పడుతున్న స్త్రీలెందరో – తమను హింసించే భర్తల నుండి విముక్తం కావాలనే స్పృహ లేకుండా వారిని ద్వేషిస్తునే, అసహ్యించు కుంటునే వారిని గట్టిగా పట్టుకునే స్త్రీలు – ద్వేషంతో

తమను తాము హింసించుకోడం అలవాటైన స్త్రీలు – ఆ స్త్రీల కోసం ఈ కథలు అని పేర్కొన్నారు. స్వేచ్ఛ ఎవరో ఇచ్చేది కాదు. ఎవరినుండి సాధించుకునేది కాదు. మన అవసరాలను, మన ఉనికికి అత్యవసర విషయాలను మనం గుర్తించడమే స్వేచ్ఛ. నిజానికి అది సాధించడం చాలా కష్టం" అంటారు స్వేచ్ఛ నవల రాసిన సందర్భంలో. స్త్రీ ఎదుర్కొనే ప్రతి సమస్య గురించీ ఆమె ఒకో కథలో కనిపి స్తుంది. ప్రత్యేకత దాని ప్రయోజ కత్వం. తాను సాహిత్యానికి ఓ ప్రయాజనం ఉండాలన్న ఆశయం తోనే రచనలు మొదలు పెట్టానని చెబుతారు ఓల్గా. ప్రతి కథలోనూ తన లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నం చేస్తుంటారు. అందుకనే ఆమె కథలో ఓ సూటిదనం కనిపిస్తుంది. అందులో ఒకోసారి సుదీర్ఘమైన చర్చలూ వినిపిస్తాయి. చివరికి ఓ పరిష్కారమూ ఉంటుంది. ఇలా స్త్రీ విముక్తి కోసం ఆమెకు ఉన్న మొక్క వోని ధృఢ సంకల్పం ఆమె ప్రతి కథలోనూ కనిపిస్తుంది.

# కోదండ రామాలయం ఆధ్వర్యంలో కాళోజీ గ్రంథాలయ ప్రథమ వార్షికోత్సవం

## ముఖ్యఅతిథిగా శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ అధ్యక్షులు సైప సురేష్



గంగారం :నవంబర్ 26(వుదయం ప్రతినిధి) గంగారం మండల కేంద్రంలోని కోమట్లగూడెం గ్రామంలో కాళోజి గ్రంథాలయ వార్షికోత్సవం వల్లె నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ అధ్యక్షులు సైప సురేష్ హాజరయ్యారు. కాళోజి గ్రంథాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గంగారం మండలంలోని జడ్.పి.హెచ్,ఎస్.హెచ్.ఎస్ కేజీవీబీ పాఠశాలలో వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ఎంపిక అయిన విజేతలకు సైప సురేష్, ప్రతాపని శ్రీకాంత్, పల్లె సురేష్ , పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి ప్రశంసా పత్రాలు విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. అనంతరం ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం నర్సంపేట నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కోదండ రామాలయం కోమట్లగూడెం చైర్మన్ సైప సురేష్ కు గ్రామంలోని పెద్దలు, యూత్ సభ్యులు సన్మానించడం జరిగింది. అనంతరం కోదండ రామాలయ సేవ కమిటీ చైర్మన్ సైప సురేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎల్లాపూర్ గ్రామానికి చెందిన సమీక్ష కు వీల్ చైర్,ఈ మధ్యకాలంలో జంగాలపల్లి గ్రామానికి చెందిన గంగోత్రి అమ్మాయి మృతి చెందారు వారి కుటుంబ సభ్యులకు 15వేల రూపాయలు ఆర్థిక సహాయం,ఇర్ప నగేష్ జంగాలపల్లి ,ఇర్ప వెంకన్న చింతగూడెం గార్లకు వినికిడి మిషన్స్ కోదండరామ సేవ కమిటీ ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోదండరామ వైద్య కమిటీ చైర్మన్ ప్రతాపని శ్రీకాంత్, కోదండరామలయం డైరెక్టర్ దుర్గం వేణు, కృష్ణ, గిరగని రవి, గోగ్గల లక్ష్మయ్య, మెడ లక్ష్మణ్ రావు, యువజన సంఘాలు, అయ్యప్ప స్వాములు, పాఠశాల ఉపాధ్యాయయులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుల మతాలకు అతీతంగా భారత రాజ్యాంగాన్ని అధ్యాయనం చెయ్యాలి.

## తహాశీల్దార్ హేమ, ఎంపీడీవో జయశ్రీ, ఎస్సై ఖాన్.

భూపాలపల్లి ,నవంబర్26(వుదయం ప్రతినిధి): దేశ వ్యాప్తంగా కుల మతాలకు అతీతంగా అందరూ భారత రాజ్యాంగాన్ని అధ్యాయనం చెయ్యాలని నేటి యువత అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని తహశీల్దార్ హేమ అన్నారు.మంగళవారం రోజున చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య ఆద్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు అయినసందర్భంగా కేక్ కట్ చేశారు .అనంతరం తహశీల్దార్ హేమ ఎంపీడీవో జయశ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీదేవి వెలుగు ప్రిన్సిపాల్ గోల్కొండ భిక్షపతి ఎస్సై ఖాన్ మాట్లాడుతూ మనకు,1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య వచ్చిన తరువాత డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన ముసాయిదా కమిటీ చైర్మన్ గా భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు రచించి 26 నవంబర్ 1949న ఆమోదించిందని అన్నారు. అలాగే 26 జనవరి 1950 న్త అమలులోకి వచ్చిందని చెప్పారు. ఆ రోజు నుండి గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. రాజ్యాంగాన్ని అమలు పర్చి 75 సంవత్సరాలు పూర్తి కావడం. గొప్ప విషయం అని తెలిపారు. ఈ రాజ్యాంగ ద్వారా మనకు విదులు స్వేచ్ఛ హక్కులు సమానత్వం సౌభ్రాతృత్వం వివిధ రకాల ఉద్యోగాలు రిజర్వేషన్లన్లు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఇలా ప్రతి ఒక్క జీవో రాజ్యాంగం ప్రకారం అమలు అవుతున్నాయని వారు అన్నారు. నేటి యువత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను కొనసాగించాలని చెప్పారు. అనంతరం



గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి కుమార్ కి శాలువాతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి కుమార్ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దబ్బుగ్రపు రాజేందర్ ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గౌల్కొండ సురేష్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య అంబేద్కర్ వాదులు కట్కూరి మొగిలి పుల్ల ప్రతాప్ బొట్ల ఆనందం గురుకుంట్ల కిరణ్ కనకం తిరుపతి గుర్రపు తిరుపతి రాజమౌళి విగ్రహం దాతా కట్కూరి నర్సయ్య అంబేద్కర్ వాదులు మేదావులు కాలేజీ సిబ్బంది విద్యార్థులు యువతి, యువకులు కుల మతాలకు వివిధ రాజకీయ పార్టీలు అందరు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులలో ఉన్న ఆత్మవిశ్వాసం సామర్థ్యాలు వెలికి తీసేందుకే క్రీడలు



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 26(వుదయం ప్రతినిధి) క్రీడల ద్వారా దివ్యాంగులలో ఉన్న ఆత్మవిశ్వాసం, సామర్థ్యాలను వెలికి తీయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో జిల్లా మహిళా, శిశు వయోవృద్ధులు, దివ్యాంగ్గుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో. నిర్వహిస్తున్న జిల్లా స్థాయి దివ్యాంగ్గుల క్రీడా మహోత్సవ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికే కానీ మనసుకు కాదని దివ్యాంగుల అద్భుత ప్రతిభను అభినందించారు. శరీరం సహకరించక పోయినా ఎందులోను తాము తక్కువ కాదని దివ్యాంగ్గులు ఆటల్లో పాల్గొని నిరూపించారని అభినందించారు. వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొన్న దివ్యాంగులు తమ ప్రతిభను ప్రదర్శించి, విజేతలుగా నిలిచిన వారికి అంతర్జాతీయ దివ్యాంగ్గుల దినోత్సవం సందర్భంగా సన్మానాలు, బహుమతులు అందచేయనున్నట్లు ఆయన తెలిపారు.

అనంతరం దివ్యాంగ్గులతో ఫోటోలు దిగి అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మహిళా శిశు వయోవృద్దుల, దివ్యాంగ్గుల సంక్షేమ అధికారి చిన్నయ్య, ఎన్జీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ కార్తిక వనభోజనాలు,ఆత్మీయ సమ్మేళనం



రంగారెడ్డి జిల్లా నవంబర్ 26: 'వత్స' సమాఖ్యకు చెందిన విశ్వకర్మ ఆంధ్ర, తెలంగాణ సేవా సంస్థలు శ్రీనివాస నిలయం చారిటీస్ విజయవాడ, ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ ధర్మ పీఠం ఏలూరు, హైదరాబాద్ కు చెందిన విశ్వంలో విలీనం సేవా ట్రస్ట్, విశ్వకర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్ మరియు వెస్సో ట్రస్ట్ లు కార్తీక మాస వన సమారాధన సందర్భంగా రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగుడ మండలం రావిర్యాల గ్రామంలో ఉన్న జ్యోత్స్న వరప్రసాద్ గురజాపు ప్రకృతి వనం (ఫామ్ హౌస్) లో ఆదివారం జరిగిన కార్తిక వనభోజనాలు,ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమం లో 500 పైగా బంధు మిత్రులు వనభోజనాలు చేశారు. ఈ సందర్భంగా జానపద నృత్యాలు, పాటలు, కోలాటం వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్వర్ణకారులపై పోలీసులు అక్రమ కేసులు బనాయించి మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్న విషయం పై చిత్రీకరించిన లఘు చిత్రం మరియు 'వత్స' సేవా సంస్థల సేవా కార్యక్రమాల గురించిన వీడియోను ప్రదర్శించారు. శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ముని మనుమలు వీరభద్ర స్వామి మరియు శ్రీ విశ్వ జ్యోతిర్లింగ పీఠం ఖమ్మంపీఠాధిపతి డాక్టర్ రామడుగు నరసింహాచార్య స్వామి వార్ల ప్రవచనాలు బంధుమిత్రులను బాగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమాన్ని ఆద్యంతం విజయవాడ నుండి విచ్చేసిన ప్రముఖ మిమిక్రీ కళాకారులు ధ్వన్యనుకరణ చక్రవర్తి భవిరి రవి వ్యాఖ్యానం తో జరిగింది.ఈ సందర్భగా గురజాపు ప్రకృతి వనం వారు నిర్మించిన స్విమ్మింగ్ పూల్ మరియు సంబంధిత వెబ్సైటు ను తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ ఆచార్య, ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు పద్మాచారి, డిఎస్పి ఉమాచారి, తెలంగాణ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు రఘునాథ్ తదితర ముఖ్య అతిథులు ఆవిష్కరించారు.కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులకు 'కామధేను నేచర్ క్రాఫ్ట్ అండ్ ఈవెంట్స్' తరఫున వింజరపు గోవింద రావు జ్ఞాపికలను అందజేశారు. విశ్రాంత ప్రొఫెసర్ మల్లంపల్లి మల్లికార్జున రావు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు మరియు పర్యావరణం గురించి ప్రసంగించారు. నగరానికి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న కార్యస్థలంలో 500 మంది బంధుమిత్రులతో సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించిన నిర్వాహకులు బంగారు తాతారావు, కటకం శ్రీనివాసచారి, పెంట శ్రీనివాసచారి, చింతాడ నరేంద్ర కుమార్, పి వి ఆర్ కె ప్రసాద్, అప్పల భక్తుల శివకేశవ రావు (శివశ్రీ), వంగల శాంతి కృష్ణ ఆచార్య, వింజరపు గోవిందరావు, కడారు వీరబ్రహ్మం, పట్నాల సుశీల గార్లను పలువురు బంధుమిత్రులు ప్రశంసించారు.

# ఇథనాల్ ఫ్యాక్టరీని నిలిపివేయకుంటే..!!

- పురుగుల మందు తాగి సస్తాం మహిళలు ఆందోళన
- నిర్మల్ - భైంసా రహదారిపై రాస్తారోకోలి
- నాయకులు కనిపించుట లేదంటూ ఫ్లెక్సీలు






నిర్మల్, నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) పురుగుల మందు తాగి ప్రాణాలైనా అర్పిస్తాం కానీ తమ గ్రామాల మధ్య ఇథనాల్ ఫ్యాక్టరీని అడ్డుకొని తీరుతమంటూ గుండంపల్లి, దిలావర్పూర్,కంజల్, లోలం గ్రామాలకు చెందిన మహిళలు రోడ్డుమీద నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.తాడోపేడో ఏదైనా తీర్చుకుంటాం అంటూ మంగళవారం నిర్మల్ బైంసా 44వ జాతీయ రహదారిపై ధర్నా కొనసాగిస్తున్నారు.124 రోజుల నుండి శాంతియుతంగా రెండు గ్రామాల ప్రజలు నిరసనలు వ్యక్తపరుస్తున్నా ప్రభుత్వానికి, పాలకులకు కనిపించడం లేదా అంటూ అగ్రహం వ్యక్తం చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చేసిన పాపానికి,దానిలోనే పురుడు పోసుకున్న బిజెపి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి,డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావులను కూడా వదిలిపెట్టమంటూ మహిళలు నినాదాలు చేశారు. ఫ్యాక్టరీ యజమాన్యం వద్ద అక్రమంగా డబ్బులు సంపాదించుకొని తమ గ్రామాలను విషవాయువుగా మార్చేందుకు, మూడు పంటలు పండే పచ్చని పంట పొలాలలో నిర్మించడం అంటే తమ బతుకుపై మట్టి పోసినట్లే కదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింద్రు మహిళలు. తమ ఓట్లతో గెలిచిన నాయకులకు సిగ్గు శరం ఉంటే వెంటనే ఆ ఫ్యాక్టర్ ని నిలిపివేయాలని లేదంటే తమ అగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ ధర్నాతో రోడ్డుపై వందలాది వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. ఫలితంగా పోలీసు శాఖ గొల్లమాడ, బీరవెల్లి మీదుగా రాకపోకలను కొనసాగించారు. నిరసనలో భాగంగా మంగళవారం రోజున మండల బంద్ కు పిలుపునిచ్చారు. ఎన్ని రకాలుగా నచ్చజెప్పినా వినకపోగా తమ రాస్తారోకో కొనసాగిస్తున్నారు. ఫ్యాక్టరీ నిర్మాణం ఆపే దాకా తమ నిరసనలు కొనసాగిస్తామని వారంటున్నారు. దీంతో ఫ్యాక్టరీ వైపు వెళ్లే మార్గం పోలీసు దిగ్బంధంలోకి వెళ్ళింది. నిరసనకారులకు నచ్చజెప్పేందుకు నిర్మల్ ఆర్డీవో రత్నకళ్యాణి వెళ్లారు. ఆమెను మహిళలు ఘెరావ్ చేసి నిరసన వ్యక్తం చేశారు. గత నెలరోజులుగా నిరసనలు వ్యక్తం చేస్తూ తమ వ్యతిరేకత చాటుతున్నా ప్రజాప్రతినిధులు తమ గోడును పట్టించుకోనందుకు నిరసన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ఎంఎల్ఏ మహేశ్వర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు కనిపించటం లేదంటూ వారి చిత్ర పటాలతో ప్లకార్డులు చేత పట్టుకొని నిరసన వెలిబుచ్చారు. ఆర్డీవో ను అడ్డుకున్న మహిళలు.. ఇన్ని రోజులు ఎక్కడికి వెళ్లారు తమ గ్రామం లో నిరవధిక రిలే దీక్ష చేస్తున్న పట్టించుకోని మీరు ఈరోజు మేమందరం రోడ్డు పైకి వస్తేనే గుర్తొచ్చామా..? అని నిర్మల్ ఆర్డీవో ను మహిళలు చుట్టుముట్టి నిలదీశారు.ఇథనాల్ ఫ్యాక్టరీని నిలిపివేయాలని లేదంటే, తమ సహనానికి హద్దులు ఉంటాయని, అతి మించితే ఏం జరుగుతుందో చెప్పలేమని అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు.

# సముద్ర స్నానం ఆచరించిన నర్సంపేట అయ్యప్ప స్వామి భక్తులు.



నర్సంపేట ,నవంబర్26(వుదయం ప్రతినిధి): నర్సంపేట నుండి అయ్యప్ప మాల దీక్ష దారులు దీక్షలో భాగంగా కార్తీక మాసాన్ని పురస్కరించుకొని సముద్ర స్నానం, నది స్నానానికి బయలుదేరి సముద్ర స్నానం, నది స్నానం ఆచరించినారు. కార్తిక మాసంలో నది స్నానం సముద్ర స్నానం ఎంతో పుణ్యాన్ని అందిస్తుందని అయ్యప్ప స్వాములు మాలాధారణ దీక్షలో ఉన్నప్పుడు క్షేత్రాలు దర్శించుకుంటే ఎంతో పుణ్యఫలం వస్తుందని భావిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా నర్సంపేట నుండి అయ్యప్ప స్వాములు కుటుంబ సభ్యుల తో కలిసి విజయవాడ కనకదుర్గ, మంగళగిరిలో ప్రముఖ ఆలయాలను, పొన్నూరులో ఆంజనేయ సమి ఆలయాన్ని, అటు నుండి బాపట్ల సముద్ర స్నానమును ఆచరించినారు. కార్తీక మాసంలో సముద్ర స్నానం ఆచరించడం వల్ల మోక్షం లభిస్తుందని నిన్న జన్మల పుణ్యం వస్తుందని భక్తులు తెలియజేశారు. అయ్యప్ప స్వాములతో కలిసి వారి కుటుంబ సభ్యులు దరిదాపు 30 మంది సభ్యుల దాకా ఈ ప్రయాణంలో పాల్గొనటం తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని, మాజీ సర్పంచ్ గుంటి కిషన్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ కుమార్ గుప్తా, మల్యాల కిరణ్మై, కావేరి ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్ జక్క రవి, రిటైర్డ్ ఎంఈఓ కొలిశెట్టి. పూర్ణాచందర్ రావు. లక్ష్మీ. చింతల టార్జాన్, రేఖ, అకౌంటెంట్ దొడ్డ రమేష్, రమాదేవి, బిసినెస్ మెన్ కొమాండ్ల భూపాల్ రావు,సునీత, రంగుల వ్యాపారి తక్కలపల్లి అది తేజ్, శిల్ప, ముచ్చు వెంకన్న, ప్రభుత్వ ఉపాధ్యాయులు బందారి శ్రీనివాస్, స్టూడెంట్ మల్యాల సన్యరీత్, ప్రైవేట్ ఎంప్లాయ్ వలస రాజేష్ తదితరులు పాల్గొన్నట్లు తెలియజేశారు.

# పల్లకి సేవతో రాజాపేట లో ఏకాదశి నగర సంకీర్తన





: యాదాద్రి భువనగిరి/ రాజాపేట, నవంబర్ 26. వుదయం ప్రతినిధి : కార్తీక మాసం ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం రాజపేట మండలంలో పలు గ్రామాలలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నగర సంకీర్తన కార్యక్రమాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నిర్వహించారు. రాజపేటలో శ్రీ రామకృష్ణ సాయి మందిరం లో, రఘునాథపురం, చల్లూరు, కాల్వపల్లి, గ్రామాలలో మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో జరిగింది. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఏకాదశి పర్వదిన ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం ఏక నామంతో ఏకాదశి విశేషమైన రోజు పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజాపేట లో ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. శ్రీశ్రీశ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండు రంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజపేటలో ఉదయం శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమైంది. ప్రధాన వీధుల గుండా ఆలయాల సందర్శన చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరే రామ నామ జపంతో గ్రామంలో మార్మోగింది. అభయాంజనేయ స్వామి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం, శివాలయం, మార్కండేయ స్వామి వారి ఆలయం, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి (మఠం) ఆలయం, పుట్ట హనుమాన్ ఆలయంల ముందునుండి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ దర్శనాలు చేసుకున్నారు. ఆలయాల్లో ప్రదక్షిణ చేసి పూజలు చేశారు. మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది . మొదటగా ఆలయంలో ప్రతిష్టమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. గోత్రనామాలతో అష్టోత్తర పూజలు జరిగాయి. ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చివరగా ఆలయంలో శ్రీ భావానంద అష్టకం సామూహికంగా జరిగింది. భావానంద అష్టక పఠణం ద్వారా కలిగే మంచిని ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు. ఈ కార్యక్రమంలో బల్ల దామోదర్, బెజగం చంద్ర శేఖర్ ,, బెజుగం శ్రీనివాసులు, నాళ్ల శేఖర్, బిజ్జాల నర్సింలు, భరత్, గంగిశెట్టి శివశంకర్, మా శెట్టి శ్రీనివాసులు, పెంట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. మొదటగా ఉసిరి, బిల్వ వృక్షం కింద దీపారాధన చేసి శివుడికి అభిషేకం నిర్వహించారు.

# బాసర అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు

బాసర నవంబర్ 26 ( వుదయం ప్రతినిధి) నిర్మల్ జిల్లాలోని బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపును మంగళవారం ఆలయ అధికారులు లెక్కింపు చేపట్టారు. ఇందులో 1,00,30,657 నగదు, మిశ్రమ బంగారం 143 గ్రాములు, మిశ్రమవెండి 4 కిలోల, 250 గ్రాములతో పాటు వివిధ దేశాలకు చెందిన కరెన్సీలు 147 వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

ఈ ఆదాయం మొత్తం 89 రోజులలో సమకూరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



# దీక్ష దివస్ పై బిఆర్ఎస్ సన్నాహక సమావేశం...



కుత్బుల్లాపూర్, నవంబర్ 26,(వుదయం ప్రతినిధి ),బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఈనెల 29న తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న దీక్ష దివాస్ కార్యక్రమ నిర్వహణపై గండిమైసమ్మలోని బిఆర్ఎస్ మేడ్చల్ జిల్లా కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అధ్యక్షతన మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మా రెడ్డి, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్, మల్లారెడ్డి, మాధవరం కృష్ణారావు, బండారి లక్ష్మారెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దీక్షా దివాస్ కార్యక్రమ జిల్లా ఇంచార్జ్ శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకుల పాలనలో అడుగడుగునా వివక్షకు గురైన తెలంగాణ ప్రాంత అభివృద్ధి కేవలం స్వరాష్ట్ర సాధనతోనే సాధ్యమని నమ్మి "తెలంగాణ వచ్చుడో... కెసిఆర్ సచ్చుడో" అనే ఉద్యమ పంథాలో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసిన దార్శనికుడు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అని అన్నారు. దీక్షా దివాస్ రోజును స్మరించుకుంటూ దీక్షా దివాస్ రోజున ప్రతి కార్యకర్త తమ ఇంటి ముందు కెసిఆర్ ఫోటోతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ఈనెల 29వ తేదీన ఉదయం 10:30 గంటలకు ప్రారంభమయ్యే దీక్షా దివాస్ కార్యక్రమానికి ప్రతి నాయకుడు, కార్యకర్త స్వచ్ఛందంగా తరలివచ్చి దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన కార్పొరేటర్లు, మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, పాక్స్ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాదండి లావణ్య - రవి కుమార్ పెళ్లి రోజు సందర్భంగా ఆహారం పంపిణీ



బెల్లంపల్లి, నవంబరు26 (వుదయం ప్రతినిధి)రాద%శీ%డి లావణ్య – రవి కుమార్ పెళ్లి రోజు సందర్భంగా మంచిర్యాల రైల్వే స్టేషన్ దగ్గర నిరుపేదలకు ఆహారం పంపిణీ చేయడం జరిగిందని ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటివ్యవస్థాపద్యక్షుడు షేక్ ఆజీమొద్దీన్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మీ పెళ్లి రోజులు కానీ పుట్టిన రోజులు ఉన్నప్పుడు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీకి సంప్రదించినట్లయితే మీ వంతుగా పేద ప్రజలకు సహాయం చేస్తామని అని చెప్పారు. ఎంతోమంది ఆకలితో ఆలమటించిపోతున్నారు వారందరికీ మనమంతా కలిసి ఆహారం పెట్టి దేశంలోనే ఒక ఆకలి మరణం లేకుండా చేద్దాం అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన రాద%శీ%డి లావణ్య – రవి కుమార్కు కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో. ఎండి జావిద్ పాషా,చరణ్, చిలువేరి రాజు,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మనువాదాన్ని తరిమికొట్టి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి.

**ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ లంక సదయ్య**



శ్రీరాంపూర్ ,నవంబర్26(వుదయం ప్రతినిధి): దేశంలో ఉన్న మనువాదాన్ని తరిమికొట్టి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ మాజీ జెడ్పిటిసి లంక సదయ్య అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం సమీపంలో 75వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి పాల రాజేశం మండల కన్వీనర్ దుర్గం మల్లేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజమల్లు మాజీ ఎంపీటీసీలు మొగిలి సదానందం, పోట్యాల మొండయ్య మాజీ సర్పంచులు ఓరుగంటి కొంరయ్య,
మాదాసి సతీష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మునీర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్, వేద వ్యాస పాఠశాల ప్రిన్సిపల్ జూపాక ఉమామహేశ్వర్ అంబేద్కర్ సంఘం నాయకులు కుంట శ్రీకాంత్ పాల శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను పరిశీలించిన కేంద్ర సచివాలయ అధికారులు



ధర్మసాగర్ ,నవంబర్26(వుదయం ప్రతినిధి): కేంద్ర సచివాలయ కార్యాలయమునకు సంబంధించిన ఎనిమిది మంది సచివాలయం అధికారులు రాష్ట్రంలో జరుగుచున్న కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కు సంబంధించిన కార్యక్రమముల పరిశీలన కొరకు రెండవ రోజు పర్యటనలో భాగంగా ధర్మసాగర్ మండలములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను పరిశీలించడం జరిగినది. ఆరోగ్య కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వంకు సంబంధించిన అమలు జరుగుచున్న వివిధ పథకంల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా ధర్మసాగర్ గ్రామంలో అంగన్ వాడి సెంటర్ ను సందర్శించి కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం కు సంబంధించిన పథకాల అమలు తీరును పరిశీలించడం జరిగినది అంగన్వాడీలో పిల్లలకు ఇస్తున్న బాలమృతం, పిల్లల డైట్ ను పరిశీలించడం జరిగినది. అలాగే మహిళ సమాఖ్య సభ్యులను కలసి వారికి ప్రభుత్వం ద్వారా అందుతున్న లబ్ధి మరియు వారు చేస్తున్న పొదుపు వివరములు, వారు నిర్వహిస్తున్న డైరీకి సంబంధించిన వివరాలు తెలుసుకోవడం జరిగినది అనంతరం కె.జి.బి.వి పాఠశాలను సందర్శించి బాలికల విద్య సౌకర్యాలను, వారికి ఇస్తున్న ఫుడ్ ను పరిశీలించి సంతృప్తి చెందడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ అనిల్ కుమార్, ఎం.పి.ఓ అఫ్జల్ , ఏ.పి.ఏం. అనిత , పి.హెచ్.సి మండల వైద్య అధికారి గోపి నాథ్, ఎం.ఈ.ఓ రమదాన్, కె.జి.బి.వి ప్రిన్సిపాల్ మాధవీ, మరియు టీచర్లు పాల్గొనడం జరిగినది.

# పదవి బాధ్యతలు చేపట్టిన నూతన చైర్మన్లు...



కుత్బుల్లాపూర్, నవంబర్ 27,(వుదయం ప్రతినిధి ), మేడ్చల్-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ గా బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, వైస్ చైర్మన్ గా విట్టల్ నాయక్, ప్రధమ కార్యదర్శి, డైరెక్టర్లు కొలన్ మాధవ్ రెడ్డి, గాదె వినోద్ ప్రమాణ స్వీకరణ సందర్బంగా ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసన మండలి చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, తెలంగాణ గ్రంథాలయ పరిషద్ చైర్మన్ డా.ఎం.డీ రియాజ్, తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, ప్రమాణ స్వీకరణ మహోత్సవం, నుతన భవన ప్రారంభోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నక్క ప్రకాష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలి...

**: మేయర్ నీలాగోపాల్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, నవంబర్ 26,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమిషనర్ సాబేర్ అలి తో కలసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు, సిబ్బందితో కార్పొరేషన్ పరిధిలో పలు నిర్మాణ అభివృద్ధి పనులు, పెండింగ్ దశలో ఉన్న పలు పనులు వాటి పూర్తి, అదే విధంగా కౌన్సిల్ సమావేశం నిర్వహణ, వంటి కీలక అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులుకు ఆదేశించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి,ఎస్.ఈ సత్యనారాయణ, మేనేజర్ పవన్ కుమార్, టిపీఓ జ్యోత్స్న, ముఖ్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ధామంలో వసతుల ఏర్పాటుకు కృషి చేస్తాం...

**: మేయర్ నీలాగోపాల్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, నవంబర్ 26,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని, కమిషనర్ సాబేర్ అలిని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డితో మర్యాద పూర్వకంగా కలిసిన ప్రగతి నగర్ ఆల్విన్ మాజీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆల్విన్ ఎక్స్ ఎంప్లాయిస్ డెత్ రిలీఫ్ ఫండ్ కమిటీ సభ్యులు ప్రగతినగర్ వైకుంఠ ధామం ఏర్పాటు, సంబంధిత సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పనకై కృషి చేయగలరని కోరారు. మేయర్, కమీషనర్ సానుకూలంగా స్పందిస్తూ మౌలిక వసతుల రూపకల్పనకు ఎల్లపుడూ కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, లక్ష్మీ కుమారి, ఎస్.ఈ సత్యనారాయణ, టిపిఓ జ్యోత్స్న, ఆయా విభాగాల అధికారులు,

# యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడవద్దు



శాయంపేట 25 (వుదయం ప్రతినిధి)శాయంపేట మండల కేంద్రంలో ఈరోజు గంజాయి మాదక ద్రవ్యాల వాడకంపై శాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసిపి పరకాల గారు అటెండ్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శాయంపేట ఎంపీడీవో శాయంపేట మెడికల్ ఆఫీసర్ శాయంపేట ఎక్సైజ్ ఎస్సై హాజరు కావడం జరిగింది

# ప్రతి వ్యక్తి దేశాన్ని, భారత రాజ్యాంగాన్ని గౌరవించాలి



బెల్లంపల్లి, నవంబరు26 (వుదయం ప్రతినిధి)బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయం ఆవరణలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలు సింగరేణి ఎస్సి ఎస్టీ ఉద్యోగుల సంఘం రిజిస్టర్ నెం240/2028 ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రపంచంలోనే అత్యంత విలువలు గల ప్రజా జీవన విదానం, ప్రజాస్వామ్య దేశంగా మంచి పేరు రావడానికి కారణం మన రాజ్యాంగమే అని అన్నారు. ప్రతి వ్యక్తి దేశాన్ని, భారత రాజ్యాంగాన్ని గౌరవించాలన్నారు.ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పిఓ ప్రశాంత్, ఎస్సి ఎస్టీ ఉద్యోగుల ఏరియా కన్వీనర్ చంద్రగిరి అనిల్, కో కన్వీనర్ బొజ్జపల్లి రావేందర్, చీఫ్ ఆర్గనైజర్ సెక్రటరీ సార్ల రమేష్, జాయింట్ సెక్రటరీ తిరుసుల రమేష్, జీఎం ఆఫీస్ స్టాప్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



నల్లగొండ నవంబర్ 26(వూదయం ప్రతినిధి): భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావే మందిరంలో భారత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా ఆమె రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాజ్యాంగ పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని, దేశ సమగ్రత కు కట్టుబడి ఉంటానని ప్రతిజ్ఞ చేయించారు. కాగా మంగళవారం రాష్ట్ర విద్యా కమిషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణకు హాజరైన రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరు మురళి, సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర్, వెంకటేష్, జోష్నా రెడ్డి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్ఓ అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న విద్యావేత్తలు, మేధావులు ,ప్రొఫెసర్లు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు ఈ ప్రతిజ్ఞలో పాల్గొన్నారు.

# భక్తులతో ఐదవ శక్తిపీఠం కిటకిట..

## హోరెత్తిన శివనామ స్మరణం

అలంపూర్ నవంబర్26(వుదయం ప్రతినిధి) భక్తులు ఎంతో పవిత్రంగా భావించే కార్తీక మాసం అన్ని మాసాలతో పోలిస్తే కార్తీక మాసం చాలా పవిత్రమైనది. మహిళా భక్తులు ప్రత్యేకంగా నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేస్తూ శివనామ స్మరణం జపిస్తూ దీపారాధన చేయడం ఈ మాసానికి ప్రత్యేకత. అందులో భాగంగా అలంపూర్ పుణ్యక్షేత్రమైన జోగులాంబ బాలబ్రహ్మేశ్వరుని ఆలయాలు కార్తీక మాసం పురస్కరించుకొని భక్తుల తాకిడితో కిటకిటలాడుతున్నాయి.తుంగభద్ర నది తీరాన పుష్కర ఘాట్ లో ఉన్న పుణ్య స్నానాలు ఆచరించి కార్తీకదీపాలను నది ఒడిలో వదులుతూ శివనామస్మరణతో ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఆరోజు ఈరోజు అని తేడా లేకుండా



ప్రతినిత్యం జోగులాంబ అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు భారీ సంఖ్యలో తరలిస్తున్నారు.

కార్తీక మాసం ముగింపు దశలో ఉండటంతో కర్ణాటక, ఏపీ, మహారాష్ట్ర నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు, బాల బ్రహ్మేశ్వరునికి అభిషేకాలు చేస్తూ దర్శించుకుంటున్నారు.

# ఉపాధిహామీ పథకంలో పశువుల కొట్టాల నిర్మాణ పనులకు శంఖుస్థాపన



అనంతగిరి, వుదయం( నవంబర్ 26) భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా పశువుల షెడ్డు నిర్మాణ పనులను అనంతగిరి మండల ఉపాధి హామీ పథకం ఏపీవో గోదేశి శ్రీనివాసరావు శంఖుస్థాపన చేయడం జరిగింది ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఉపాధి హామీ పథకం పనులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈసంధర్భంగా ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పూర్తి చేసుకున్న కూలీలను మరియు గ్రామ పంచాయితీ కార్మికుడిని సన్మానించడం జరిగిందిఇట్టి కార్యక్రమంలో మాజీ యంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు టిఏ శ్రీలక్ష్మి గ్రామ పంచాయితీ కార్యదర్శి అక్షయ్ తేజ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ నందిగామ శ్రీనివాస్ మాజీ6వ వార్డు సభ్యురాలు కొల్లు స్వప్న గ్రామ పెద్దలు కొల్లు సుబ్బారావు గద్దె రామారావు బుర్రా పెద్దగొల్ల వెంకన్న కంటు వేణు గడ్డం వీరబాబు గరిడేపల్లి కనకయ్య గ్రామ పంచాయితీ సిబ్బంది విజయ్ మరియు ఉపాధి హామీ పథకం కూలీలు పాల్గొన్నారు

# మన ఊరిలో పనుల జాతర ప్రారంభించిన ఎమ్మెల్యే

నర్సాపూర్ నవంబర్ 26 (వుదయం ప్రతినిధి ) మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం నర్సాపూర్ మండలంలో పెద్ద చింతకుంట గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మన ఊరులో పనుల జాతర చెట్లను ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ స్వామి అశోక్ గౌడ్, DREO శ్రీనివాసరావు APO అంజిరెడ్డి వైస్ చైర్మన్ నయీముద్దీన్ మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ నాయకులు మన్సూర్ సుధాకర్ రెడ్డి గ్రామ సెక్రెటరీలు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు..



# జీతాలు రాక ఆర్థికంగా చితికిపోతున్న 1962 సిబ్బంది

## -నానాటికీ కుటుంబ పోషణ భారం
## -అరకొర జీతమే అయినా సమయానికి రావు
## -మూగ జీవాల సేవల్లో ప్రథమం జీతాల్లో అధమం
## -1962 సిబ్బందిని పట్టించుకోని ప్రభుత్వం



జగిత్యాల, నవంబర్26(వుదయం ప్రతినిధి): వారు మూగజీవాల బాధను అర్థం చేసుకొని చికిత్స చేసే సేవకులు, మూగజీవాలకు ఏ చిన్న ఆపద వచ్చిన ఒక్క ఫోన్ కాల్ తో క్షేత్రస్థాయికి వచ్చి చికిత్స అందించే నిపుణులు అలాంటి సిబ్బందికి సమయానికి జీతాలు రాక ఆర్థిక భారంతో కొట్టుమిట్టాడుతున్నారు. 2017 వ సంవత్సరం నుండి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన 1962 పశు సంచార వాహన సేవలను రాష్ట్రంలోని ప్రతి నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన100 వాహనాలు క్షేత్రస్థాయిలో మూగజీవాలకు సేవలు అందిస్తూ పాడి రైతుల ప్రజల నుండి ప్రశంసలు అందుకున్నారు. ఈ ప్రశంసలు సేవల వరకే పరిమితమయ్యాయే తప్పా వారి కష్టాలను తీర్చలేకపోయాయి. వివరాల్లోకి వెళితే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా 100 వాహనాల్లో పనిచేస్తున్న పశు వైద్యాధికారి, పారావేట్ పైలెట్, హెల్పర్ లకు ఈఎంఆర్ఐ అనే సంస్థ నడిపిస్తున్నా సకాలంలో ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయితే తప్ప సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. గత కొన్ని నెలలుగా ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో ఉద్యోగుల కుటుంబ పోషణ భారమైందని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈఎమ్ఆర్ఐ అనే సంస్థ సిబ్బందికి నిధులు సర్దుబాటు చేసినా ప్రభుత్వం నుండి నిధులు విడుదల కాకపోవడంతో బకాయి పడ్డ జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. 1962 వాహనాల్లో మందులు కూడా నిండుకోవడంతో క్షేత్రస్థాయిలో మూగజీవాలకు వైద్యం అందించలేని పరిస్థితి వచ్చిందని సిబ్బంది వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి క్షేత్రస్థాయిలో పనిచేసే 1962 సిబ్బందికి వేతనాలకు నిధులు విడుదల చేయాలని, పథకం ప్రవేశపెట్టిన నాటి నుండి ఉద్యోగుల జీతాల పెరుగుదల లేదని జీతాలను పెంచి ఉద్యోగులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మల్లేష్ 1962 ఉద్యోగి గత కొన్ని నెలలుగా ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేయకపోవడంతో వేతనాలు రావడం లేదని దీనితో ఆర్థికంగా ఉద్యోగులు చితికిపోతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగుల వేతనాలను పెంచి సకాలంలో నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఏడుపాయల్లో బహిరంగ వేలములు

## - ఎగ్జిబిషన్ ఆదాయం రూ.9.6 లక్షలు
## - పలు టెండర్లు తాత్కాలిక వాయిదా



పాపన్నపేట,,నవంబర్26(వుదయం ప్రతినిధి): ప్రఖ్యాతిగాంచిన ఏడుపాయల దేవస్థానం ఒక సంవత్సర కాలానికి గాను పలు టెండర్లకు మంగళవారం బహిరంగ వేలం పాట నిర్వహించారు. జాతరలో ఎగ్జిబిషన్ నిర్వహించుకోవడానికి గాను జరిగిన వేలంపాటలో రూ. 9.6 లక్షలు అత్యధిక వేలంపాట పాడి ఆర్కే అమేజ్ మెంట్ హైదరాబాద్ వారు దక్కించుకున్నారు. మిగతా కొబ్బరికాయలు అమ్ముకొనుట, ఒడిబియ్యం, తలనీలాలు పోగు చేసుకోవడం, పూజా సామాగ్రి విక్రయించుకోవడం ,కొబ్బరి ముక్కలు పోగు చేసుకోవడం వంటి టెండర్లు వివిధ కారణాలతో అధికారులు తాత్కాలికంగా వాయిదా వేశారు. తదుపరి షెడ్యూల్ త్వరలో ప్రకటిస్తామని దేవస్థానం ఈఓ చంద్రశేఖర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ రంగారావు, ఆలయ సిబ్బంది, వేలంపాటదారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

## - మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



పాపన్నపేట ,నవంబర్26(వుదయం ప్రతినిధి): మెదక్ నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పేర్కొన్నారు. మంగళవారం పాపన్నపేట మండల పరిధిలోని ఎల్లాపూర్, శానాయిపల్లి గ్రామాలలో సి ఆర్ ఆర్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని, గత పదేళ్లలో మెదక్ అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. అందరి సహకారంతో మెదక్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవిందు నాయక్, నాయకులు శ్రీకాంతప్ప నర్సింలు గుప్త తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోని ప్రతి వ్యవస్థ రాజ్యాంగానికి లోబడి పనిచేయాలి

## సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే.జయరాం రెడ్డి



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 26(వుదయం ప్రతినిధి)ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో రాజ్యాంగాలను అధ్యయనం చేసిన తరువాత మన దేశాన్ని నడిపించడానికి అనుగునంగా భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేయడం జరిగిందని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి తెలిపారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమావేశం జరిగింది. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో జడ్జి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ పందొమ్మిది ప్రకారం ప్రాథమిక హక్కులు కల్పించబడినాయని అన్నారు. ఆర్టికల్ పదిహేడు ప్రకారం అంటరానితనం నిర్మూలన చేయడం జరిగిందని, అంతకు పూర్వం చాలా దుర్భర పరిస్థితులు ఉండేవని జడ్జి పేర్కొన్నారు. ఆర్టికల్ పధ్నాలుగు ప్రకారం చట్టం ముందు అందరూ సమానం అనే హక్కును పొందడం జరిగిందని అన్నారు. చదువు అనేది మనిషిని విజ్ఞానవంతుడిగా తాయారు చేస్తుందని, చదువు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, అధ్యాపకులు శ్రీనివాస్, రాగోత్తం రెడ్డి, న్యాయవాది సంధ్య మరియు న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో రత్న కళ్యాణిని నిర్బంధించిన గ్రామస్తులు



దిలావర్పూర్, నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) దిలావర్పూర్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని దిలావర్పూర్ మండల ప్రజలు రోడ్డుపై రాస్తారోకో నిర్వహిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఆర్డీవో రత్న కళ్యాణి నచ్చజెప్పడానికి రాగా కలెక్టర్ వచ్చేవరకు పంపించేది లేదంటూ ఆర్డీవో రత కళ్యాణిని తన వాహనంలో గత 5 గంటలుగా నిర్బంధించి రోడ్డుపై బైఠాయించారు.

# మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ హాస్పిటల్ కు పంపిస్తున్న బస్సును జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే



నకిరేకల్ నవంబర్ 26(వుదయం ప్రతినిధి ):నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర పరీక్ష శిబిరం నుండి 40 మందినీ మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని పుష్పగిరి హాస్పటల్ కి పంపిస్తున్న బస్సును జెండా ఊపి ప్రారంభించిననకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం.

# వెన్నార గ్రామన్నికి ఇచ్చిన మాట గుర్తు ఉంది.. ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్ మండలం వెన్నారం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం గ్రామంలో సీసీ రోడ్లు శంఖుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ డాక్టర్ రామచంద్ర నాయక్.. ముందుగా ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ ను, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో వెన్నారం గ్రామాన్నికి కమ్యూనిటీ హాలు, కేటాయిస్తానని మరియు వెంకటేశ్వర స్వామి ఆలయానికి.. గౌడ్ సంఘం ఆరాధ్య దైవమైన కంఠ్లమహేశ్వర స్వామి,కి విద్యుత్ సరఫరా అందజేస్తానని గ్రామ ప్రజలకు మాట ఇచ్చానని.. ఇచ్చిన మాట ప్రకారం రెండు సంవత్సరాలలో నిలబెట్టుకుంటానని చెప్పారు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంట్రాక్టర్ల పేరుతో ధనిక రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని అన్నారు.. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ శెట్టి వెంకన్న గ్రామ పార్టీ అధ్యక్షుడు రాము, వార్డ్ నెంబర్ బండారి వెంకన్న, మత్స్యశాఖ డైరెక్టర్ వీరేందర్ ఎస్సీ సెల్ స్టేట్ సెక్రటరీ కొప్పుల రంజాన్, యాదవ సంఘం అధ్యక్షుడు ఓట్టె మల్లయ్య, మాజీ ఎంపిటిసి శశి, మాజీ సొసైటీ డైరెక్టర్ నల్లమాస శీను, నరటీ గంగయ్య, తేజవత్ కిషన్, లాలు, మార్గని వెంకన్న, కుందులు సతీష్, ఆగు తోట వెంకన్న, నల్ల మాస వెంకన్న, గుడిగంట యాదగిరి, వీరేష్, నాగేశ్వరావు, బోయినపల్లి సత్యనారాయణ మహిళా అధ్యక్షురాలు నరటీ సురాంబా,పంసులేటి కళావతి, చెంచల రంబాయమ్మ, డోక్రా సి ఏ లు చంద్రకళ, సుభద్ర, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా బడుగు అరుణ



చిట్యాల నవంబర్ 26(వుదయం ప్రతినిధి): టి ఎస్ యు టి ఏఫ్ నల్గొండ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఇటీవల కాలంలో నార్కట్పల్లిలో జరిగిన టీఎస్ యుటిఎఫ్ ఆరవ మహాసభ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఈ ఎన్నికలలో బడుగు అరుణ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సేవ చేసేందుకు సంఘం అభివృద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. చిట్యాల మండల శాఖ తరపున హర్షం వ్యక్తం చేయడం జరిగింది జరిగింది జిల్లా ఉపాధ్యక్షులు పదవి ఈ మండలం నుంచి రావడం మండలంలో ఫెడరేషన్ కార్యక్రమాలకు మరింత బలచే కోరుతుందని మండల శాఖ అభిప్రాయపడింది. క్రమంలో ఏశమల్ల నాగయ్య,ప్రధాన కార్యదర్శి గడిగోజు సతీష్,బి యాదయ్య,ఆర్ రామలింగయ్య, జానకి,టి చంద్రశేఖర్,డి శ్రీరాములు, ఆర్ రఘు,బి రామ్మోహన్,పి శ్రీనివాస్,ఎన్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 26(వుదయం ప్రతినిధి )నాణ్యత పై నిరంతరం పర్యవేక్షణ చేయాలని సంక్షేమ, అంగన్వాడీ, పాఠశాలల్లో బియ్యం, సరుకుల నాణ్యతను ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు మంగళవారం గణపురం మండల కేంద్రంలోని జడ్పిఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను భోజనం ఎలా ఉంటుంది, కూరలు బావుంటున్నాయా అడిగి తెలుసుకున్నారు. బియ్యం, సరకులు స్టోర్ ను పరిశీలించారు. బియ్యం కానీ సరుకులు కానీ బాగా లేకపోతే తక్షణమే మార్చాలని, తప్పనిసరి నాణ్యత పాటించాలని సూచించారు. ఆహార తనిఖీలు చేయాలని మండల ప్రత్యేక అధికారులను, తహసీల్దార్లను, ఎంపీడీవోలకు సూచించారు.సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, మధ్యాహ్న భోజన పథకాల్లో పిల్లలు, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం శుభ్రత, పోషకాహార విలువలు కలిగి ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మెనూ పాటించాలని సూచించారు. అధికారుల పర్యవేక్షణలో ఏవైనా లోపాలు ఉంటే తక్షణమే న చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలను పాటించే విధంగా తనిఖీలు నిర్వహించి, నివేదికలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల, చిన్నారుల ఆరోగ్యం, శ్రేయస్సు చాలా ముఖ్యమని ప్రతి ఒక్కరూ ఈ నాణ్యతా ప్రమాణాలను పాటించాల్సిన అవసరం ఉందని ఆయన ఆదేశించారు.ఈ సందర్భంగా విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు మొక్కను అందించి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్ విజయలక్ష్మి మండల ప్రత్యేక అధికారి కుమారస్వామి, డిఆర్డీఓ నరేష్, తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# కంటి చూపు ప్రతి ఒక్కరికీ ప్రధాన నేత్రం

## ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 26 ( వుదయం ):కంటి చూపు ప్రతి ఒక్కరికీ ప్రధాన నేత్రం ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు.ఉచిత నేత్ర వైద్య శిబిర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొన్నారు.రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో తంగెళ్ల రమేష్ ఆధ్వర్యంలో వినోద్ కుమార్ అధ్యక్షతన లయన్స్ క్లబ్ ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించగా కిష్టంపేట్ సింగరావుపేట్ అల్లిపూర్ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూవయసు పై బడిన తర్వాత కంటి చూపు ప్రధానం అన్నారుప్రభుత్వ పరంగా కాకుండా ఆర్గనైజేషన్ ద్వారా లయన్స్ క్లబ్ వారు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించి సేవలు అందించడం అభినందనియం ఇలాంటి సేవలు ఇంకా అందించాలని తాటిపాముల వినోద్ కుమార్ గారిని అభినందించారు
బీర్పూర్ సారంగపూర్ మండలాలో కూడా ఉచిత వైద్య నేత్ర శిబిరాలను నిర్వహించాలి అని వినోద్ కుమార్ కి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సూచించారు.

# ఇంట్లో సిలిండర్ పేలి అగ్నిప్రమాదానికి గురైన ఏఎస్సై చికిత్స పొందుతూ మృతి



కరీంనగర్ (వుదయం ప్రతినిధి): కరీంనగర్ లోని సీసీఆర్బి విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై టి. రామస్వామి ఈ నెల 17వ తేదీ ప్రమాదవశాత్తు ఇంట్లో సిలిండర్ పేలి అగ్ని ప్రమాదానికి గురయ్యాడు. చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. దురదృష్టవశాత్తు తొమ్మిది రోజుల అనంతరం చికిత్స పొందుతూ మంగళవారంనాడు ఉదయం ఆయన మృతి చెందారు.

# ఎంఈఓ సైదా నాయక్ ను సన్మానించిన ఉపాధ్యాయులు



చిట్యాల నవంబర్ 26(వుదయం ప్రతినిధి)బీ నల్లగొండ జిల్లా చిట్యాల మండల ఏపూరి గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలకు మండల విద్యాధికారి సైదా నాయక్ విచ్చేసి పాఠశాలను పరిశీలించి పలు సూచనలు ఉపాధ్యాయులకు చేశారు. అనంతరము మండల విద్యాధికారి బాధ్యతలు స్వీకరించిన తొలిసారిగా పాఠశాల కు విచ్చేసిన సందర్భంగా ఉపాధ్యాయులు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఖిసర్ సభిహ,బుచ్చిరెడ్డి,భూపాల్ రెడ్డి, చంద్రారెడ్డి,నరసయ్య,వహీద్, లీలావతి,వెంకన్న,సిఆర్పి జై కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



జన్నారం,నవంబర్ 26(వుదయం విలేఖరి) జన్నారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు.ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఎన్నికల నిర్వహణ,పార్లమెంటరీ ప్రభుత్వ విధి విధానాలు సజావుగా జరగడానికి గల ప్రధాన కారణం మన దృఢమైన రాజ్యాంగమేనని ఎన్ఎస్ఎస్ అధికారి బర్ల కరుణాకర్ అన్నారు.ఈ సందర్భంగా పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు మెట్టు సాయికుమార్ ను పాఠశాల సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి.శ్రీనివాస్, అధ్యాపకులు బాపురావు, దేవేందర్,కుమారస్వామి నాగేశ్వరరావు,మోహన్, తిరుపతి,శశికళ,స్వరూప, రేఖ పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని



నర్సాపూర్ నవంబర్ 26 %ళి%వుదయం ప్రతినిధి ఊమెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల మరియు జూనియర్ కాలేజీ బాయ్స్-1 నర్సాపూర్‌లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఉత్సాహంగా మరియు ఘనంగా జరుపుకున్నారు. భారత రాజ్యాంగ స్వీకరణకు గౌరవం తెలియజేయడం మరియు దాని ప్రాముఖ్యతను విద్యార్థులకు అవగాహన కలిగించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.

విద్యార్థులు రాజ్యాంగంపై అద్భుతమైన ప్రసంగాలు అందించారు. వారు సెక్యులరిజం, సార్వభౌమత్వం, స్వేచ్ఛ వంటి మౌలిక భావనలను వివరిస్తూ రాజ్యాంగం యొక్క అసలు మహత్తును వివరించారు. ఈ ప్రసంగాలు ప్రజాస్వామ్యమైన మరియు న్యాయ పూర్వక సమాజాన్ని నిర్మించడంలో రాజ్యాంగం పాత్రను ఉట్టిపడజేశాయి. ఉపాధ్యాయులు సభను ఉద్దేశించి మాట్లాడుతూ, రాజ్యాంగం మన దేశానికి ప్రాణం అని, అది వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలను ఏకతాటిపైకి తీసుకువస్తుందని మరియు సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వైపు దేశాన్ని నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల రసవత్తర సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంగీతం, నృత్యం, నాటకం వంటి రూపాల్లో వారు రాజ్యాంగంలో నిక్షిప్తమైన విలువలను సృజనాత్మకంగా ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు వేడుకకు మరింత వైభవం చేకూర్చాయి.కార్యక్రమం రాజ్యాంగ సూత్రాలను పాటిస్తూ బలమైన మరియు ఐక్య భారతదేశాన్ని నిర్మించడానికి ప్రతిజ్ఞతో ముగిసింది. ఈ కార్యక్రమం అందరికీ స్ఫూర్తిదాయకం మరియు విద్యామయమైన అనుభవంగా నిలిచింది.

## మహాత్మా గాంధీ రాజ్యంగా దినోత్సవ సందర్భంగా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని శంకుస్థాపం చేసిన పినపాక ఎమ్మెల్యే



పినపాక నియోజకవర్గం ,నవంబర్26(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సోంపెల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సందర్భంగా 6 లక్షల 5 వేల ఖర్చుతో కూడిన గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి గ్రావెల్ రోడ్డు పనిని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం అనంతరం వంద రోజుల పనులను వందకి వంద రోజులు చేసిన నస్కూరి క్రాంతి, బోర్ర రాజేష్ ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

## కోరుట్ల లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం.




జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 26( వుదయం ):రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను, ఆచరణలు కొనసాగిద్దామని ఎం. జె. ఎఫ్. రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్టుపల్లి లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంతం రాజు పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ లు అన్నారు.. మంగళవారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద 75, సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతరత్న, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, పలు నినాదాలు చేస్తూ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించా మని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచం లో అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాలలో ఎంతో గుర్తింపు ఉన్నదని అన్నారు. భారత దేశానికి స్వసంత్రం వచ్చిన కానీ దేశానికి రాజ్యాంగమే లేదని అన్నారు.అప్పుడు బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశ పరిపాలన,ప్రతి మనిషికి కావలసిన హక్కులను అందులో పొందుపరిచా రని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే ప్రస్తుతం దేశం లో పరిపాలన కొనసాగు తుందని వారు అన్నారు. రాజ్యాంగాన్ని అనుసరించి దేశంలో అన్ని కార్యక్రమాలు రూపకల్పన జరుగుతు న్నాయని అన్నారు. ప్రస్తుతం కొందరు రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.రాజ్యాంగాన్ని రక్షించు కోవలసిన బాధ్యత దేశంలోని ప్రతి ఒకరి పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ, సంఘ లింగం, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, వార్డు ఇన్చార్జ్ ఎడ్ల రమేష్, చెవుల మద్ది శంకర్ డాక్టర్, మోర్తాడు రాజశేఖర్, చిట్యాల ప్రభాకర్, తెడ్డు విజయ్ కుమార్, సామల్ల దశరథం, సమీర్, చిట్యాల కరణ్, ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులతో పాటు సంఘ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య భూమి పూజలు శిలాఫలకాల ఆవిష్కరణ.

## -ఇందిరమ్మ రాజ్యం మన అందరిది.
## -ఎమ్మెల్యే కోరంకనకయ్య



బయ్యారం(వుదయం ప్రతినిధి)నవంబర్ 26.తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి జాతీయ ఉపాధి హామి నిధులతో రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో ఒకే రోజు పనుల ప్రారంభోత్సవలకు స్థానిక ఎమ్మెల్యే లకు ఆదేశాలు రావడంతో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే మండలంలోని పలు అభివృద్ధి పనులకు 60 లక్షల నిధులు వెచ్చించినట్లు తెలిపారు.మంగళవారం బయ్యారం సొసైటి అధ్యక్షుడు మూల మధూకర్ రెడ్డి,ఇల్లందు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బిజ్జ వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో పనుల ప్రారంభోత్సవానికి శిలాఫలకాన్ని మంగళవారం ఆవిష్కరించారు.శిలాఫలకంలో కేటాయించిన నిధులు పలు గ్రామ పంచాయతీలకు ఈ విధంగా కేటాయించారు. రామచంద్రపురం ఐదు లక్షలు,, వెంకటాపురం 5లక్షలు, కొత్తపేట ఐదు లక్షలు, బాలాజీపేట 5 లక్షలు, కొత్తగూడెం ఐదు లక్షలు, కంబాలపల్లి ఆరు లక్షలు, చర్లపల్లి నాలుగు లక్షలు, కస్తూరి నగరం ఐదు లక్షలు, వీటిలో ఇల్లందు ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఫారెస్ట్ ఆఫీస్ వరకు సిసి రోడ్డు నిర్మాణం నకు 15 లక్షల నిధులు మొత్తం పనులకు 60 లక్షలు నిధులు వెచ్చించి పనుల ప్రారంభోత్సవంనకు ఎమ్మెల్యే శిలాఫలకం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని,ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ,బడుగు ,బలహీన వర్గాల వారికి న్యాయం చేస్తుందని ,ప్రతిపక్షాలు చేసే అసత్య ఆరోపణలు ఎవరు నమ్మ వద్దని అన్నారు. రాబోయే రోజులలో మరిన్ని అభివృద్ధి పనులు చేసి మండల అభివృద్ధి కి పాటు పడుతానని హామి ఇచ్చారు.అనంతరం చెన్నంగుల గడ్డ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంబించారు.రామచంద్రాపురం అంగన వాడి భవన నిర్మాణం నకు భూమి పూజ ,బాలాజీపేట , కస్థూరి నగరం ,వెంకటాపురం గ్రామాల్లో సిసి రోడ్డు పనులకు శంకు స్థాపనలు చేశారు ,వినోభనగర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ విజయ,ఎంపిడిఓ విజయలక్ష్మి, పిఆర్ డిఈ వాసు,ఏఇ అనిల్,నాయకులు,తిరుమల ప్రబాకర్ రెడ్డి,శైలజ,సూరం సుధాకర్ రెడ్డి,వీరబోయిన సంపత్,కవిత,తిరుమల చంద్రారెడ్డి,తమ్మిశెట్టి వెంకటఫతి,చెరుకుపల్లి నర్సయ్య,సనప సోమేష్,పోలె బోయిన వెంకటేశ్వర్లు, రమణమ్మ,బాష,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ ఆమోదిత దినోత్సవ వేడుకలు



కోదాడ టౌన్ నవంబర్ 26(వుదయం) ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య భారతదేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం గొప్పదని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు లిగుండెపంగు.రమేష్లి , లిగంధం పాండులి ఆధ్వర్యంలో హుజూర్నగర్ రోడ్డు లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో పౌరులు అందరూ స్వేచ్ఛగా జీవించడానికి రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు బాధ్యతలను కల్పించిందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితోనే నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీపాలన సాగిస్తుందన్నారు.అంబేద్కర్ ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనినేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండెపంగు రమేష్, గంధం పాండు, రాష్ట్ర నాయకులు షేక్ బషీర్,భాష బోయిన భాస్కర్,గంధం యాదగిరి,బాగ్దాద్,కానర్ల రాజశేఖర్, ,సోమపంగు వెంకటయ్య,పిడతల శ్రీను,జంగం శ్రీను, కుడుముల సైదులు,కుడుముల రాంబాబు, ఎర్ర శ్రీను, లచ్చిమల్ల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సుందరీకరణకు ప్రభుత్వం కృషి.

## ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్ నవంబర్ 26(వుదయం ప్రతినిధి( నియోజకవర్గంలోని గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు మంగళవారం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో మండల కేంద్రాలలో అంగన్వాడీ కేంద్రాల భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు పలు గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు నిర్వహించారు ఈ సందర్భంగా తాడూరు మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు ప్రజల అవసరాలను తీర్చేందుకు ప్రజలకు ప్రజాపాలన అందించేందుకు నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఒక కోటి 24 లక్షల నిధులతో నేడు పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. అవినీతికి అతీతంగా పాలన సాగించడంతోపాటు ప్రజలకు అందుబాటులో ఉండేందుకే తాను రాజకీయాలలోకి రావడం జరిగిందని ఇప్పటికే నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యారంగానికి కృషి చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు పేదలకు కూడా మెరుగైన వైద్యం అందించేందుకు మెడికల్ కళాశాలలో 550 పడకలతో ఆసుపత్రులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలోని ప్రజలు అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రజలు పాల్గొన్నారు

# ఎన్నో ఏళ్లుగా చీకటిలో జీవిస్తున్న 100 కుటుంబాలకు వెలుగు నిచ్చిన పినపాక ఎమ్మెల్యే



పినపాక నియోజకవర్గం,నవంబర్26(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల పర్యటనలో రేగళ్ల పంచాయతీ మాదన్నగూడెం లో కరెంటు లేక గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు ఆ గ్రామస్తులు కరెంటు లేక నానా అవస్తులు పడుతున్నారని

ఎమ్మెల్యే దృష్టికి మాదన్నగూడెం గ్రామస్తులు తెలిపారు తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే పై అధికారులతో మాట్లాడి 2 లక్షల ఖర్చుతో 25 కెవి ట్రాన్స్ఫారాన్ని రేగళ్ల మాదన్నగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించి మాదన్నగూడెం గ్రామస్తులకు ఇచ్చిన మాట తప్పను అంటూ

ఎమ్మెల్యే నూతనంగా ట్రాన్స్ఫారాన్ని ప్రారంభించారు, అడిగిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అనంతరం ఆ గ్రామస్తులు ఇంత కాలం మేము చీకటిలో జీవించామని మా గ్రామానికి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కూడా ఎన్నో ఏళ్లగా మండలాల చుట్టూ తిరిగాము. కానీ మా గ్రామాన్నికి అభివృద్ధి పరచాలని ఆలోచనే కలగలేదు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది మా గ్రామానికి వెలుగు ఇచ్చింది అని ఆ గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు మా గ్రామానికి

వెలుగునిచ్చిన ఎమ్మెల్యేకి మేము ఎప్పుడూ రుణపడి ఉంటామని

కృతజ్ఞతలు తెలియజేసిన రేగళ్ల మాదన్నగూడెం గ్రామ ప్రజలు

ఈ కార్యక్రమానికి ఎలక్ట్రికల్ ఏ నరేందర్ రెడ్డి ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# బాయ్స్ హై స్కూల్లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం




కోదాడ టౌన్ నవంబర్ 26(వుదయం) :స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం 75 వ వార్షికోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. 75 వసంతాల భారత రాజ్యాంగం విశేషాలను దేశంలో జాతిని ఒకటిగా నిలిపి సామాన్యులకు రక్షణగా నిలబడి సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయ ఫలాలను అందించిన భారత రాజ్యాంగం విలువలను కాపాడవలసింది నేటితరం విద్యార్థులు యువకులపై ఉందని కోదాడ మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి సలీం షరీఫ్ మాట్లాడినారు. విద్యార్థుల చేత రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించినారు. విద్యార్థుల చేత మానవహారంగా నవంబర్ 26 పాఠశాల లో ప్రదర్శన ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ గారు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొన్న పి ఏ సి చైర్మన్ అరికపూడి గాంధీ



అయ్యప్ప స్వామి మలా ధారణతో శరీరానికే కాదు,మనసుకి కూడా ఎంతో ప్రశాంతత ఏర్పడుతుంది అని పి ఏ సి చైర్మన్ ఆరికపూడి గాంధీ అన్నారు.మంగళవారం హాఫీజ్ పేట డివిజన్ పరిధిలోని ఆలయంలో గోళ్ళ కృష్ణ గురుస్వామి ఆద్వర్యం లో మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ పూజ కార్యక్రమములో పి ఏ సి చైర్మన్ అరి కపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతంగా, భక్తి శ్రద్ధలతో ప్రీతిని నిత్యం భగవంతుని స్మరిస్తూ ఆహార నియమాలు పాటిస్తూ చేసే దీక్ష అయ్యప్ప స్వామి మాలాధారణఅని వారన్నారు. ప్రతి ఒక్కరిలో భక్తి విశ్వాసాలు పెంపొందాలని పెద్ద చిన్న తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా భగవంతుని స్మరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,హఫీజ్పేట్ డివిజన్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, వెంకటేష్ గౌడ్, ప్రసాద్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# భారీ జాతీయ జెండాతో ర్యాలీ



జన్నారం,నవంబర్ 26(వుదయం విలేకరి) భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని జన్నారం పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు వినూత్న రీతిలో ర్యాలీ నిర్వహించారు.భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సతీష్ ఉపాధ్యాయులు,విద్యార్థులు మంగళవారం మధ్యాహ్నం 100 మీటర్ల జాతీయ జెండాతో అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కస్తూరి సతీష్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బస్సు కోసం విద్యార్థుల ఆందోళన



గద్వాల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల మండలం జిల్లెడ బండ గ్రామంలో మంగళవారం ఆర్టీసీ బస్సు ఆపకపోవడంతో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్వాల జిల్లా కేంద్రంలో చదువుకోడానికి కళాశాల, పాఠశాలలకు వచ్చే విద్యార్థులు సమయానికి ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నమన్నారు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించడంతో ప్రమాదాలు జరుగుతున్నయన్నారు. పాఠశాలలు, కళాశాలలకు ఆలస్యంగా వస్తుండడంతో హాజరు శాతం తక్కువ కావడంతో పరీక్షలు రాయడానికి అర్హత కోల్పోతున్నమన్నారు. జిల్లెడ బండ, మర్లపల్లి, సంఘాల గ్రామాలలో ప్రతిరోజు బస్సు ఆపకపోవడంతో విద్యార్థులు ఇంటికి వెళ్తున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా అధికారులు స్పందించి బస్సు సర్వీసు నడపాలని విద్యార్థులు కోరారు.

# గద్వాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుక




గద్వాల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి): గద్వాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ప్రిన్సిపాల్ వీరన్న డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పౌరశాస్త్ర అధ్యాపకులు నరసింహులు మాట్లాడుతూ 1949సం నవంబరు 26వ తేదిన భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించింది. అయితే భారత రాజ్యాంగం మాత్రం 1950 జనవరి 26 నుంచి అమలులోకి వచ్చింది. అందుకే నవంబరు 26ను భారత రాజ్యాంగ దినోత్సవం గాను, జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగాను మనం జరుపుకుంటున్నాము. భారత పౌరులమైన మనమందరం నేడు మన రాజ్యాంగ దినోత్సవాన్ని బాధ్యతగా జరుపుకుందామని తెలిపారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, లౌకిక రాజ్యం లాంటి ప్రత్యేకతలతో మన రాజ్యాంగం విలసిల్లుతున్నది. లౌకిక రాజ్యం అంటే మతాతీత రాజ్యం కాదు. రాజ్యానికి మతం వుండదని అర్థం. నేటినుంచి భారత దేశపౌరులమైన మనం, మన పాలకులు రాజ్యాంగం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, రాజ్యాంగ విలువలను ప్రచారం చేయడం ఒక విధిగా ఆచరించాలని, అప్పుడే సమాజంలో హింస, లైంగిక దాడులు, మత విద్వేషాలు పూర్తిగా తగ్గుతాయని తెలిపారు మన పిల్లలు విజ్ఞానవంతులుగా తయారవుతారని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని బండ్ల దేవేందర్ రెడ్డి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలి

## - అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ నవంబర్ 26 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వము ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్యే విజయుడు పేర్కొన్నారు. ఉండవెల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే విజయుడు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రభుత్వము ఐదు నెలల యాక్షన్ ప్లాన్ నిర్వహిస్తున్నది. అందులో భాగంగా పశువుల షెడ్లు, కోళ్ల ఫారం షెడ్లు, నీటి తొట్లు (అజోల్ల), వర్మి కంపోస్టు, నాడెప్ కంపోస్ట్, ఇంకుడు గుంతల నిర్మాణం, అంగన్వాడి భవన నిర్మాణము, పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం, చెక్ డ్యాముల నిర్మాణం, మెటల్ రోడ్డు నిర్మాణము, ఫారం ఫండ్స్, వర్షపు నిల్వ నీటి తొట్లు, వంటి పనులు చేసుకునేందుకు అవకాశం ఉన్నది. కావున అర్హులైన రైతులు, ప్రజలు ఉపాధి పనులను సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్యే విజయుడు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే విజయుడు ఉండవెల్లి గ్రామానికి చెందిన పుష్పలతకు మంజూరైన పశువుల షెడ్డు నిర్మాణం, అజోల్లా పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీ డీ రవీందర్ రెడ్డి



లక్షెట్టిపేట, నవంబర్ 26:( వుదయం ప్రతినిధి ):- పట్టణంలోని స్థానిక ప్రభుత్వ దళిత బాలుర వసతి గృహాన్ని ఆ శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి వాకబు చేశారు. అంతేకాకుండా వసతి గృహంలో వినియోగిస్తున్న ఆహార పదార్థాలు, వసతి గృహానికి సరఫరా అవుతున్న నిత్యావసర సరుకుల నాణ్యత గురించి వసతి గృహ సంక్షేమాధికారి రాజు ను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేవలం నాణ్యమైన సరుకులనే ఆహారంలో వినియోగించాలని, ప్రభుత్వం నుంచి సంబంధిత కాంట్రాక్టర్ లకు బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని డీ డీ వివరించారు. ఆహార పదార్థాల నాణ్యత విషయంలో రాజీ పడవద్దని ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. స్టాక్ రూమ్ ను సందర్శించి పలు సూచనలు చేశారు. మెనూ ప్రకారం భోజనం ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చలి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వసతి గృహ పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలో డీ డీ వెంట వసతి గృహ సంక్షేమాధికారులు రాజు, రాజు కుమార్, సిబ్బంది ఉన్నారు.

# పట్టణ బిజెపి కార్యాలయంలో సంవిధాన్ దివస్ కార్యక్రమం



అలంపూర్ నవంబర్ 26 (వుదయం ప్రతినిధి): అయిజ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో 76 వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో రాజ్యాంగ పీఠికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేడికొండ భీమ్ సేన్ రావ్ హాజరై మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 26న జరువుకుంటారు. దీన్నే సంవిధాన్ దివస్ అని కూడా అంటారు. ఇదే రోజును జాతీయ చట్ట దినోత్సవంగా కూడా జరుపుకుంటారని 1949 నవంబర్ 26న ప్రభుత్వం భారతదేశ రాజ్యాంగాన్ని దత్తత చేసుకుని స్వీకరించింది. ఆ తర్వాత 1950 జనవరి 26 నుంచి భారత్‌లో రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. ఐతే ఆగస్ట్ 15న స్వాతంత్ర్య దినోత్సవం, జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని మాత్రమే దేశ ప్రజలు ఎక్కువగా జరుపుకుంటున్నారని తెలిపారు. 2015 నవంబర్ 19న కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2015 అక్టోబర్ 11న ముంబైలో సమానత్వ జ్ఞాపిక దగ్గర డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పునాది రాయి వేస్తూ ఈ ప్రకటన చేశారు. 2021లో అంబేద్కర్ 131వ జయంతి జరిగింది. భారత రాజ్యాంగ ప్రతిని రూపొందించిన రాజ్యాంగ కమిటీకి అంబేద్కర్ అధ్యక్షుడిగా వ్యవహరించారు. రాజ్యాంగ రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ స్వామి, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, లక్ష్మణా చారి, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని రక్షించేందుకు అయ్యప్ప స్వాముల నిర్ణయం



(వుదయంప్రతినిది): మద్నూర్ అయ్యప్ప సేవా సమితి సన్నిధానం లోని స్వాముల కోసం మద్నూర్ కి చెందిన గల్బేవార్ హనుమంత్ వంద స్టీల్ ప్లేట్లు, వంద స్టీల్ గ్లాస్ లు విరాళంగా అందజేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని స్వాములు నిర్ణయం తీసుకున్నారు. ఈటి కార్యక్రమంలో గురుస్వామి హన్మాండ్లు లక్ష్మీమాన్ రాములు రామ్ పటేల్ తదితరులు ఉన్నారు..

# ప్రజాపాలన విజయోత్సవాలు ప్రారంభం



అలంపూర్ నవంబర్ 26 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉత్తనూరు, చిన్న తాండ్రపాడు, నౌరోజీ క్యాంపు గ్రామ పంచాయతీలలో మహిళ శక్తి ఉ పాధి భరోసా ప్రోగ్రాంలో భాగంగా ఉపాధి హామీ పథకం కింద పౌల్ట్రీ షెడ్, పశువుల పాక లాంటి వర్కులను భూమి పూజ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటయ్య, ఉపాధి హామీ పథకం ఏపీఓ పి రాజేష్ లాల్ నాయక్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# కొండగట్టు అంజన్న మొక్కు తీర్చుకున్న అడ్లూరి అభిమాని



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 26( వుదయం ): జిల్లాలోని బుగ్గారం మండల కేంద్రం కు చెందిన కాంగ్రెస్ నాయకులు జంగ శ్రీనివాస్ సంవత్సరం క్రితం ఇదే రోజు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ 2023ఎన్నికల్లో గెలుస్తే కొండగట్టు అంజన్న కు తల నీలాలు అర్పిస్తానని మొక్కుకొని నేటికీ సంవత్సరం పూర్తి అయినా సందర్బంగా కొండగట్టు అంజన్న కు మొక్కులు చెల్లించి తల నీలాలు అర్పించడం జరిగింది. దర్శనం అనంతరం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని కలిసి శాలువా తో సన్మానం చేసి ప్రసాదం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దనవేణి శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు కొడిమ్యాల రాజన్న, దసర్తి పోసన్న,తాడేపు ప్రేమ్ కుమార్, నగునూరి రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.లి

# భారత రాజ్యాంగ దినోత్సవం



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగాలలో ఈరోజు భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా విద్యార్థులతో రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది రాజ్యాంగ విశిష్టతను గురించి మరియు భారత రాజ్యాంగంలో గల స్వేచ్ఛ సౌభ్రాతృత్వం సమానత్వం మొదలైన వాటిని అలవర్చుకొని జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ప్రధానోపాధ్యాయులు వివరించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కొండయ్య గారు వెంకటేశ్వర శర్మ శంకరయ్య పురుషోత్తం శేఖర్ నరసింహులు రమేష్ చంద్రకళ శశికళ శివకుమార్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# రాజ్యాంగం ద్వారానే సమసమాజం నిర్మాణం

## - అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు
## - ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



లక్షెట్టిపేట నవంబర్ 26 :( వుదయం ప్రతినిధి ):-రాజ్యాంగం ద్వారానే సమసమాజం నిర్మాణం సాధ్యమౌతుందని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగం ఆమోదం పొందిన రోజును పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా స్థానిక నాయకులతో కలిసి అయన మాట్లాడుతూ.. నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందడంతో అందరికీ సమాన హక్కులు అందయాన్నారు. అంతకుముందు పట్టణంలో అంబేద్కర్ విజ్ఞాన మందిరం నుండి డీజే తో ర్యాలీ నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో దమ్మ నారాయణ, చిప్పకుర్తి నారాయణ, ప్రధాన కార్యదర్శి అల్లం పెల్లి రమేష్ , మండల ఉపాధ్యక్షుడు బైరం లింగన్న,తోగరి కాంతన్న, దొంత నరసయ్య,గుత్తికొండ శ్రీధర్, పెండెం సత్తయ్య, పెరుగు తిరుపతి, బైరం రవి, మినుముల జనార్ధన్, పెండం రాజు, మినుముల వేణు, ఆకనపల్లి శిల్పత్రి, శ్రీనివాస్, సన్నీ, నరేష్, సత్తయ్య, రవీందర్, సుధాకర్, కుమార్, నవీన్, మండల నాయకులు, పట్టణ నాయకులు, అంబేద్కర్ అభిమానులు, అన్ని వర్గాల ప్రజలు, పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు...



రాయపర్తి నవంబర్ 26( వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ శాశ్విత విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలో ఎం జె ఎఫ్ మండల అధ్యక్షులు గిద్దె ఎల్లయ్య, దళితరత్న అయిత యాకయ్య, కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగానివాళులర్పించారు.
ఎంజీఎఫ్ మండల అధ్యక్షులు గిద్దె ఎల్లయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెల 18 రోజులు పూర్తి చేసి అప్పుడున్నటువంటి భారత ప్రభుత్వంనికి భారతరాజ్యాంగాన్ని సమర్పించారు. భారత రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కులు విధులు భారతదేశం పరిపాలన విధానాన్ని ముందు చూపుతో రాయడం భారత దేశంలో ఉన్న ప్రతి పౌరునికి గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ హక్కులను ప్రతి పౌరుడు స్వదినియోగం చేసుకొని తను అభివృద్ధి చెందుతూ భారత దేశ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గారే శ్రీనివాస్, దళిత రత్న జర్నలిస్ట్ అయిత మల్లేష్, అయిత లక్ష్మణ్, రావుల భాస్కరరావు, గబ్బేట బాబు,అయిత సుధాకర్ , అయిత యాకయ్య, గాడిపెల్లి యాకన్న,అయిత సంపత్, గూడ పెల్లి యాకయ్య, జి కిషన్ పాల్గొన్నారు.


# భారత రాజ్యాంగాన్నిగౌరవించడం అందరి బాధ్యత

## - రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసిన జిల్లా అధికారులు,
## - జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు



నాగర్ కర్నూల్ నవంబర్ 26(వుదయం ప్రతినిధి): భారత రాజ్యాంగం ప్రపంచ దేశాల్లోనే ఎంతో గొప్పదని... ఇతర దేశాలకు మన దేశ రాజ్యాంగం స్ఫూర్తిదాయకమని జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వాతంత్రం అనంతరం 1949 నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును పురస్కరించుకొని రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అన్ని వర్గాల వారికి ప్రాథమిక హక్కులను ప్రసాదించిందని, ప్రతి ఒక్కరు స్వాతంత్ర ఫలాలను అనుభవించేందుకు అండగా ఉంటుందని, ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగమైన భారత రాజ్యాంగం కల్పించిన అన్ని అవకాశాలను ప్రజలు అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. భారత ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటన విశ్వాసం ధర్మం ఆరాధనల స్వాతంత్రాన్ని అంతస్తులోనూ అవకాశాల్లోనూ సమానత్వాన్ని చేకూర్చడానికి వారందరిలో వ్యక్తిత్వ గౌరవాన్ని జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి మన ఈ రాజ్యాంగ పరిషత్ లో 1949 నవంబర్ 26వ తేదీన ఎంపిక చేసుకొని శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా అమ్మే వ్యక్తి పై పీడీ యాక్ట్




పరకాల నవంబర్ 26 వుదయం ప్రతినిధి పరకాల ఎక్సయిజ్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన దారావత్ ధన్ సింగ్ తండ్రి మాన్య వయస్సు :50 సం. అనే వ్యక్తి ని పీడీ యాక్ట్ క్రింద అరెస్ట్ చేసి వరంగల్ కలెక్టర్ ఆదేశాల మేరకు అతడిని చర్లపల్లి సెంట్రల్ జైలు నందు అప్పగించడం జరిగింది. మొగిలిచర్ల గ్రామానికి చెందిన దారావత్ ధన్ సింగ్ అనే వ్యక్తి పై ఇప్పటి వరకు 6 కేసులు అతడి బార్య పై 4 కేసులు గుడుంబా అమ్ముతున్నందుకు నమోదైనప్పటికి ఇంకా గుడుంబా వ్యాపారం చేస్తూ ఎంతోమంది జీవితాలు నాశనం అయ్యేందుకు కారణం అవుతున్నందున వరంగల్ ఎక్సయిజ్ డిప్యూటీ కమీషనర్ అంజన్ రావు, జిల్లా ఎక్సయిజ్ అధికారి అరుణ్ కుమార్ల ఆదేశాల మేరకు సదరు వ్యక్తి పై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరిగింది. గుడుంబాను నిర్మూలించడం లో భాగంగా పెద్దఎత్తున గుడుంబా తయారీ, రవాణా, అమ్మకాలు చేస్తున్న వ్యక్తులు గుడుంబా వ్యాపారం మానుకోనట్లయితే వారందరి పై కూడా పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో .ఎం. మురళీధర్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ పి.తాతాజీ, సీఐ వై.జ్యోతి, ఎస్సై పి . సత్తయ్య, కానిస్టేబుల్ అఖిల్, కానిస్టేబుల్ విజయకుమార్, కానిస్టేబుల్.

# షీ టీం అవగాహన పోస్టర్ అవిష్కరణ.



సూర్యాపేట నవంబర్ 26(వుదయం)మహిళా భద్రత, రక్షణ కోసం షీ టీం అవగాహన పోస్టర్లను ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా భద్రత రక్షణ కోసం జిల్లాలో షీ టీం పోలీస్ సిబ్బంది పని చేస్తున్నారనీ కోదాడ, సూర్యాపేట సబ్ డివిజన్ ల పరిధిలో షీ టీం ఆధ్వర్యంలో మహిళా, విద్యార్థుల భద్రత, చట్టాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అన్నారు. షీ టీం సిబ్బంది బాగా పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట సబ్ డివిజన్ డి.ఎస్.పి రవి , డి సి ఆర్ బి డి ఎస్ పి మట్టయ్య, సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాస రావు, ఏ ఆర్ డి ఎస్ పి నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు.

# వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**.కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి దిశగా తెలంగాణ**

**పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**



పెద్దవంగర, నవంబర్ 26 (వుదయం ప్రతినిధి):కాంగ్రెస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి దిశగా నడుస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని గంట్లకుంట, కొరిపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే మంగళవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు సీసీ రోడ్లు, అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి దిశగా పయనిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు, ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకొని, వెంటనే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. నియోజకవర్గంలో జరుగుతున్న నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ పడేది లేదని హెచ్చరించారు. గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరలో హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు హమ్యా నాయక్, తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి ,ఉపాధ్యక్షులు రంగు మురళి, గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్తినేని సోమన్న,గౌరవ అధ్యక్షులు %ఎం% ముక్తర్ పాషా, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్,మండల యూత్ ప్రధాన కార్యదర్శి, కొండ్రతి శ్రీనాథ్,గ్రామ ఉపాధ్యక్షులు కన్నె సతీష్, చింతల వెంకన్న, బండి లచ్చయ్య, ఎరుకలి యాకయ్య,కొండ్రతి కొమరమల్లు,ఈరేంటి శ్రీనివాస్, బందు వెంకన్న, చెరుకు సత్యం,కన్నె సంతోష్, చింతల యాకయ్య,చింతకింది ఆంజనేయులు,చింతల రామకృష్ణ,మరియు అధికారులు, పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వే వివరాలను పక్కాగా నమోదు చేయాలి.!

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**



హనుమకొండ నవంబర్ 26(వుదయం జిల్లా ప్రతినిధి) : సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే )లో పేర్కొన్న అన్ని వివరాలను ఎన్యూమరేటర్ సమక్షంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు జాగ్రత్తగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల ను ఎన్యుమరేటర్ల సమక్షంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఆన్లైన్ చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. సర్వే వివరాల నమోదు ప్రక్రియను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు సర్వే వివరాలను నమోదు చేస్తున్నారని, ఇప్పుడు వరకు ఎన్ని పూర్తి చేశారని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను ఆన్లైన్లో డేటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ సర్వే వివరాలను నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా పకడ్బందీగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు చేయాలన్నారు. ఇచ్చిన సర్వే వివరాలతో కూడిన పత్రాలు, ఆన్లైన్లో నమోదు చేసిన వాటి సంఖ్యను సరిచూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా జ్యోతిలో రాజ్యాంగా దినోత్సవ వేడుకలు



బెల్లంపల్లి, నవంబరు26 (వుదయం ప్రతినిధి) తాండూర్ మండలం లోని సేవాజ్యోతి శరణలయంలో లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు నినాదాలు చేసారు, రాజ్యాంగం రాజ్యాంగం భారత మాత రాజ్యాంగం అంటూ పలికారు, రాజ్యాంగ విలువలు నేటి తరం పిల్లలకు తెలిచేట్లు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని శ్రీ స్వశక్తి భారత్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీదేవి మల్లేశం గజ్జెల్లి సగర దంపతులు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సేవాజ్యోతి శరణాలయం నిర్వాహకులు, మానసిక మతిస్థిమితం లేని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్, ఎం జె ఎఫ్ ఆధ్వర్యంలో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



కోదాడ టౌన్ నవంబర్ 26(వుదయం) స్థానిక కోదాడ పట్టణం మసీద్ చౌరస్తాలో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ అనంతరం ఏపూరి రాజు మాదిగ ,ఎం జె ఎఫ్ రాష్ట్ర కమిటీ మెంబర్ పిడమర్తి గాంధీ లు మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్య పరిపాలన నడవడానికి ముఖ్య కారణం బడుగు , బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత , సృష్టికర్త , అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారని ప్రపంచంలోనీ దేశాలన్నిటికీ ఆదర్శం మన భారతదేశమని తెలుపుతూ ఇంతటి గొప్ప ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి సిద్ధాంతాలను, ఆలోచనలను నేటి యువత పునికి పుచ్చుకొని ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో యం యస్ పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ ,ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు పడిశాల రఘు, ఏపూరి సత్యరాజు మాదిగ ,స్టూడెంట్ యూనియన్ నియోజకవర్గ నాయకులు జలంధర్ భగత్ , ఎంఎస్పి పట్టణ నాయకులు ఎస్ కే మౌలానా, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



అలంపూర్ నవంబర్ 26 (వుదయం ప్రతినిధి)

అలంపూర్ నియోజకవర్గము వడ్డేపల్లి మండలం జూలెకల్ గ్రామంలో కైలాష్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఎన్జీవో లత బాల్య వివాహాల నిర్మూలన మీద అవగాహన సదస్సు కార్యక్రమము నిర్వహించడమైనది. చిన్న వయసులో బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల కలిగే నష్టాల గురించి జూలెకల్ గ్రామ ప్రజలకు, మహిళలకు అవగాహన కల్పించడం జరిగింది. గ్రామంలో పాఠశాల విద్యార్థులతో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సంగీతమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ రాజ్ కుమార్, కృష్ణ, జి వెంకటేశ్ యాదవ్, ఓబులేష్ గౌడ్, మధు, పురుషోత్తం, అంజి, గ్రామపెద్దలు, పంచాయతీ కార్మికులు, పాల్గొన్నారు.

# ఇంట్లో సిలిండర్ పేలి అగ్ని ప్రమాదానికి గురైన ఏఎస్సై చికిత్స పొందుతూ మృతి.



కరీంనగర్, నవంబర్26(వుదయం ప్రతినిధి)కరీంనగర్ లోని సీసీఆర్బి విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై టి. రామస్వామి ఈ నెల 17వ తేదీ ప్రమాదవశాత్తు ఇంట్లో సిలిండర్ పేలి అగ్ని ప్రమాదానికి గురయ్యాడు. చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. దురదృష్టవశాత్తు తొమ్మిది రోజుల అనంతరం చికిత్స పొందుతూ మంగళవారంనాడు ఉదయం ఆయన మృతి చెందారు.

# విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

**విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామలలో విధిగా పర్యటించాలి**

**నూతన సాంకేతిక వ్యవస్థ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి**

**వార్షిక తనిఖీల్లో భాగంగా జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్**



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 26( వుదయం ):ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు సూచించారు. ఈరోజు వార్షిక తనిఖీ లో భాగంగా జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని,బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చుని అన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణ0లో 5%o% అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%బా% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాల ను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో స త్స ం బ ం ధ ా ల న ు మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాలపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, సి.ఐ కృష్ణ రెడ్డి , ఎస్సైలు సుధాకర్ దత్తాత్రి ,కుమారస్వామి , సతీష్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి ఘన నివాళులు



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 26( వుదయం ):బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భాభా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత ఘన నివాళులు అర్పించినారు. మంగళ వారం దీక్షా దివస్ సన్నాహక సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు స్థానిక బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులతో కలిసి జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంతసురేష్ పాల్గొన్నారు.



ప్రజా పాలన పథకాలు వివరిస్తూ కళా ప్రదర్శన: యాదాద్రి భువనగిరి /రాజాపేట నవంబర్ 26 వుదయం ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పథకాలను వివరిస్తూ మంగళవారం రాజాపేట మండలంలో కళాకారులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు, ప్రాంతాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. నమిల మహేందర్ గౌడ్ నేతృత్వంలో కళాకారుల ప్రదర్శన సాగింది

# కలెక్టరేట్లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



సూర్యాపేట నవంబర్ 26 (వుదయం) రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అధికారులు జిల్లా కలెక్టర్ సమక్షంలో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలో స్వతంత్ర భారతం కోసం పోరాటం చేసిన తర్వాత లిఖిత పూర్వకంగా రాజ్యాంగం ఉండాలని సభలో తీర్మానం చేసి చైర్మేన్ గా బాబా సాహెబ్ అంబేద్కర్ ను నియమించడం జరిగింది.ప్రపంచవ్యాప్తంగా ఎన్నో రాజ్యాంగాలను చదివిన తరువాత మన దేశాన్ని నడిపించటానికి భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేయడం జరిగింది, మనం భారత రాజ్యాంగం గురించి అందరికీ తెలవాలని భారత రాజ్యాంగం దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది. చాలా ముఖ్యమైన అంశాలు ఉన్నాయి ప్రతి ఒక్కరు 21 పేజీలో ఉన్న రాజ్యాంగాన్ని అందరు చదవాలని 1949 నవంబర్ 26న మనము మనకోసం మనం ఏర్పాటు చేసుకున్న రాజ్యాంగం, స్వాతంత్రం వచ్చిన తర్వాత రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం ప్రపంచంలో ఎన్ని దేశాల్లో అభివృద్ధి జరుగుతుంది ఆవి ఇప్పుడు ఎలా ఉన్నవి, మన భారతదేశ అభివృద్ధి ఎలా ఉందో మనము చూడవచ్చు అని తెలిపారు.శాసనమండలిలో పొందుపరిచిన చట్టాలు అమలుకు అందరం కృషి చేయాలని ,మనకి ఉన్న బాధ్యతలు చిన్నవి కావాలని, మన ద్వారా అందరికీ ఉపయోగం జరగాలని, ఈ విషయంలో అందరం సమానమే అని కలెక్టర్ తెలిపారు. సూర్యాపేట జిల్లాను అగ్ర స్థానంలో నిలవటానికి మనమందరం కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నుండిసకిలంరాజేశ్వరరావు, బిఆర్ఎస్ నుండిసత్యనారాయణ ,జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా



కుకునూర్ పల్లి నవంబర్ 26/వుదయం:నేడు కుకునూరుపల్లి మండల కేంద్రంలో75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కుకునూరు పల్లి బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి రాజ్యాంగ పీఠిక చదివడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు ఆశని కనక ప్రసాద్,

కరుణాకర్, హరికృష్ణ, మధు, శ్రీకాంత్ పాల్గొన్నారు

# చక్కని ఆరోగ్యం

## ఉప్పు ఎక్కువ తింటే ప్రమాదాలివే..



పచ్చళ్లు, మసాలా వంటకాలు, స్నాక్స్‌లో ఉప్పు కాస్త ఎక్కువగా ఉంటుంది. వీటిని ఎక్కువగా తినేవారికి బాడీలో ఉప్పు ఎక్కువవుతుంది. సాల్ట్ ఏమాత్రం ఎక్కువైనా మొత్తం ఆరోగ్యం దెబ్బతింటుందని ఎపిడెమియోలజీ జర్నల్ లోని ఓ అధ్యయనం చెబుతోంది. ఉప్పు అంటే సోడియం. ఇది బాడీకి సరిపడా మాత్రమే అందాలి. ఎక్కువగా అందిస్తే ప్రమాదం. చాలా మందికి తాము సరిపడా ఉప్పును వాడుతున్నదీ లేనిదీ తెలియదు. ఎప్పుడైనా అనారోగ్యం వచ్చినప్పుడు డాక్టర్ దగ్గరకు వెళ్తే... ఉప్పు తగ్గించాలనో, లేక మరికాస్త పెంచాలనో చెబుతుంటారు. అందుకే ఉప్పు సరిపడా తీసుకుంటున్నదీ లేనిదీ తేల్చుకునేందుకు ఇలా చెయ్యాలి. జనరల్‌గా ఓ వ్యక్తి రోజుకు 7.2 గ్రాముల ఉప్పు వాడుతారు. ఉప్పు ఎక్కువైతే... హైబీపీ వస్తుంది. తక్కువైతే లోబీపీ వస్తుంది. ఎవరైనా సరే... రోజూ 6 గ్రాముల దాకా మాత్రమే ఉప్పును వాడాలని పరిశోధకులు సూచిస్తున్నారు. మాటిమాటికీ యూరిన్ (ఒకటికి) వెళ్తున్నారా... అయితే... మీరు ఉప్పు కాస్త తగ్గించాలి. చాలా మంది అర్ధరాత్రి నిద్రలేస్తారు. ఒకటికి వెళ్తారు. అంటే వారు ఉప్పు ఎక్కువగా వాడుతున్నట్లే. ఐతే... ఇందుకు ఇతర కారణాలు కూడా ఉంటాయి. ఎక్కువగా ఉప్పే కారణం అవుతుంది. మాటిమాటికీ దాహం వేస్తున్న ఫీలింగ్ కలుగుతోందా? అయితే ఉప్పు తగ్గించాలి. అధిక సోడియం మన బాడీలోకి వెళ్లాక... లోపలి ద్రవాల క్రమపద్ధతిని పాడుచేస్తుంది. అందువల్ల దాహం వేస్తుంటుంది. ఐతే... సోడియం బ్యాలెన్స్ సరిచేసేందుకు... మీరు చేయాల్సింది... ఎక్కువ నీరు తాగడమే.

శరీరంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉబ్బినట్లు అవుతోందా? చేతులు, కాళ్లపై ఉబ్బినట్లు కనిపిస్తోందా? అక్కడ టచ్ చేస్తే... మెత్తగా ఉంటోందా... అయితే... అది సాల్ట్ ఎక్కువ అవ్వడం వల్ల కావచ్చు. బాడీలోని కణజాలాల్లో ఎక్కువగా ద్రవాలు ఉండిపోతే ఇలా అవుతుంది. బాడీలో సాల్ట్ ఎక్కువైనప్పుడే అలా ద్రవాలు ఉంటాయి. వెంటనే మీరు చేయాల్సింది... ఉప్పు తక్కువగా వాడటమే. మీరు తినే ఆహారం మీకు నచ్చట్లేదా? ఇంట్లో అందరికీ ఉప్పు సరిపోతున్నా... మీకు సరిపోనట్లు అనిపిస్తోందా? అంటే... మీరు ఉప్పు ఎక్కువగా వాడుతున్నట్లే. కంటిన్యూగా ఎక్కువ ఉప్పు వాడితే... నోట్లోని రుచి నాళికలు కూడా దానికి అలవాటు పడిపోతాయి. కానీ ఇది మంచిది కాదు కాబట్టి... ఉప్పును తగ్గించాలి. ఇది మరో ప్రమాదకర లక్షణం. మీకు తరచూ తలనొప్పి వస్తోందా? బాడీలో సరిపడా ద్రవాలు లేనప్పుడు తలనొప్పి వస్తుంది. ద్రవాలు అలా సరిపోవట్లేదంటే... బాడీలో ఉప్పు ఎక్కువ అవుతున్నట్లే. ఈ తలనొప్పి ఎక్కువ సేపు ఉండదు. నీరుతాగగానే తగ్గిపోతుంది. ఐతే... మళ్లీ మళ్లీ అలా వస్తూనే ఉంటుంది. ఇది రాకుండా ఉండాలంటే ఆహారంలో ఉప్పు తగ్గించుకోవాలి. కొంతమందికి స్వీట్లు తెగ నచ్చుతాయి.

ఆటోమేటిక్‌గా వారి బాడీలో షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉంటాయి. అలాగే... కొంత మంది స్పైసీ ఫుడ్ బాగా నచ్చుతుంది. అందులో ఉప్పు ఎక్కువ కాబట్టి... వారికి అదే నచ్చుతూ ఉంటుంది. అలా మీకూ జరుగుతూ ఉంటే... మీరు జాగ్రత్త పడాల్సిందే. ఉప్పు వేసిన వేరుశనగలు, ఉప్పుతో బఠాణీలు, ఉప్పుతో మరమరాలు, ఉప్పుతో చిప్స్, ఉప్పుతో కరకరలాడేవి తినాలని మీకు అనిపిస్తూ ఉంటే... మీరు కచ్చితంగా ఉప్పు తగ్గించుకోవాలి. లేదంటే... ఆరోగ్యాన్ని చేజేతులా నాశనం చేసుకున్నట్లు అవుతుంది అంటున్నారు పరిశోధకులు.

## గ్వారానా పండు గురించి మీకు తెలియని అసలు నిజాలు ఇవే..!



గర్వానా పండు చూడటానికి ఒంటి కన్ను రాక్షసుడిలా కనిపిస్తుంది. ఇలాంటి పండ్లు కూడా ఉన్నాయంటే నమ్మలేం. కానీ ఇవి దక్షిణ అమెరికాలోని అమెజాన్ అడవుల్లో పాకుతూ వెళ్లే గ్వారానా మొక్కలకు కాస్తాయి. అధిక బరువు తగ్గిస్తాయి. ఇంకా ఎన్నో ప్రయోజనాలు కలిగిస్తాయి. అవేంటో చూద్దామా.అయితే తలనొప్పి, ఫీవర్, కాలిన గాయాల్ని నయం చేయడంతోపాటూ... లైంగిక పటుత్వాన్ని పెంచే అద్భుత ఔషధ గుణాలు ఈ పండ్లలో ఉన్నాయి. కాస్త పుల్లగా, ఉప్పగా ఉండే ఈ పండ్ల నుంచీ గ్వారానా పౌడర్ తయారు చేస్తారు. ఈ పౌడర్‌ను నీటిలో కలిపి తాగితే... ఎక్కువ కాలం జీవిస్తామని అమెజాన్ ప్రజలు నమ్ముతారు. ఇది సంజీవని లాంటిదని నమ్ముతారు. కాఫీ గింజల్లో ఉండే కెఫైన్ కంటే నాలుగు రెట్లు ఎక్కువ కెఫైన్... గ్వారానా బెర్రీస్‌లో ఉంటుంది.

గ్వారానా పండ్ల ఉత్పత్తిలో... 70 శాతాన్ని సాఫ్ట్, ఎనర్జీ డ్రింక్స్ తయారీలో ఉపయోగిస్తున్నారు. మిగతా 30 శాతం ఉత్పత్తిని నీటిలో పౌడర్‌లా కలుపుకొని తాగేందుకు, కాస్మొటిక్స్, ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీలో ఉత్పత్తుల కోసం వాడుతున్నారు. ఈకోలీ, సాల్మొనెల్లా, మ్యూటాన్స్ వంటి ప్రాణాంతకమైన బ్యాక్టీరియాను చంపేయడంలో ఈ పండ్లలోని పొటాషియం కీలక పాత్ర పోషిస్తోంది. మన ఎముకలు బలంగా ఉండేందుకు, పటిష్టంగా అయ్యేందుకు ఈ పండులోని పోషకాలు మేలు చేస్తాయి. సంతాన సాఫల్యత కలిగించేందుకూ, స్పెర్మ్ కౌంట్ పెంచేందుకూ ఈ పండ్లతో ప్రత్యేక టాబ్లెట్లను తయారుచేస్తున్నారు. వాటికి ప్రపంచ మార్కెట్‌లో విపరీతమైన డిమాండ్ ఉంది. బరువు తగ్గాలంటే ఈ పండ్లతో తయారుచేసిన వెయిట్ లాస్ ట్యాబ్లెట్లు వాడొచ్చు. మన శరీరంలో బ్యాడ్ కొలెస్ట్రాల్‌ను ఈ పండ్ల పౌడర్ తరిమికొడుతుంది. జీర్ణ ప్రక్రియ సరిగా జరగనివారు ఈ పండ్లతో తయారు చేసిన పిల్స్ వాడుతుంటారు. మెమరీ లాస్ ఉండేవారు, మతిమరపుతో ఇబ్బంది పడేవారికి దివ్య ఫలంలా పనిచేస్తోంది గ్వారానా. దీనితో తయారుచేసిన మందులను వాడే వారికి జ్ఞాపక శక్తి పెరుగుతోందని పరిశోధనల్లో తేలింది. భయంకరమైన వ్యాధి కాన్సర్ అంతు చూసే అద్భుత గుణాలు కూడా గ్వారానాలో ఉన్నాయని తేలింది. ఈ పండ్లలోని కాటెచిన్, ఎపికాటెచిన్, ఎంట్-ఎపికాటెచిన్, ప్రొసియానిడిన్స్, బీ1, బీ2, బీ3, బీ4, ఏ2, సీ1 వంటి పోషకాలు... కాన్సర్ వ్యాధిని తరిమికొడుతున్నాయి. అందుకే ఈ పండ్లకు మెడిసిన్‌లో విపరీతమైన డిమాండ్ ఉంది.

## కొబ్బరి పాలు వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాల

క్రీమ్ చేసిన కొబ్బరి మరియు కొబ్బరి పాలను వారి పాల ప్రతిరూపాలతో ఆశ్చర్యకరంగా తయారుచేస్తారు. కొబ్బరి మాంసం (తెల్ల భాగం) తురిమిన మరియు వేడి నీటిలో ముంచినది. కొబ్బరి క్రీమ్ పైకి లేచి, స్కిమ్ చేయవచ్చు. కొబ్బరి పాలు అయిన తెల్లటి ద్రవాన్ని తీయడానికి మిగిలిన ద్రవాన్ని చీజ్‌క్లాత్ ద్వారా పిండుతారు. ఈ విధానాన్ని పునరావృతం చేయడం ద్వారా, కొబ్బరి పాలు సన్నగా మారుతుంది. మందమైన వెర్షన్ డెజర్ట్స్ మరియు రిచ్ సాస్‌ల కోసం ఉపయోగించబడుతుంది. సన్నని కొబ్బరి పాలు కూరలు మరియు సూప్‌ల వంట కోసం ఉపయోగిస్తారు. జు లో, తాజా కొబ్బరి పాలు అందుబాటులో లేవు మరియు కొబ్బరి పాలను డబ్బాల్లో కొంటారు.

కొబ్బరి పాలు కొబ్బరి నీటికి భిన్నంగా ఉంటాయి. కొబ్బరి నీరు యువ, ఆకుపచ్చ కొబ్బరి మధ్య నుండి స్పష్టమైన ద్రవం మరియు కొవ్వు తక్కువగా ఉంటుంది కాని సులభంగా జీర్ణమయ్యే కార్బోహైడ్రేట్లతో సమృద్ధిగా ఉంటుంది. కొబ్బరి నీరు దాని యొక్క ఆరోగ్య ప్రయోజనాల కోసం చాలా శ్రద్ధ తీసుకుంది మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలలో తీవ్రమైన విరేచనాలకు ఇది ఒక ముఖ్యమైన చికిత్స. ఐసోటోనిక్ పానీయాలలో కనిపించే మాదిరిగానే ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్ ఉన్నట్లు చెబుతారు, ఇది తీవ్రమైన వ్యాయామం తర్వాత రీహైడ్రేషన్‌కు ఉపయోగపడుతుందని కొందరు పేర్కొన్నారు. ఏదేమైనా, ఈనాటి పరిశోధన కొబ్బరి నీటిని ప్రత్యామ్నాయ స్పోర్ట్స్ డ్రింక్‌గా ఉపయోగించడాన్ని సమర్థించడానికి అస్థిరమైన ఫలితాలను చూపించింది.కొబ్బరి మాంసం అధిక పోషకమైనది మరియు ఫైబర్, విటమిన్లు సి, ఇ, బి 1, బి 3, బి 5 మరియు బి 6 మరియు ఐరన్, సెలీనియం, సోడియం, కాల్షియం, మెగ్నీషియం మరియు ఫాస్ఫరస్ వంటి ఖనిజాలతో సమృద్ధిగా ఉంటుంది. ఏదేమైనా, జు లో మనకు లభించే కొబ్బరి పాలు సాధారణంగా తయారుగా ఉంటాయి మరియు ఈ విలువైన సూక్ష్మపోషకాలలో చాలా వరకు ఉండవు. ఆవు పాలలో కాకుండా, కొబ్బరి పాలు లాక్టోస్ లేనివి కాబట్టి లాక్టోస్ అసహనం ఉన్నవారు పాలు ప్రత్యామ్నాయంగా ఉపయోగించవచ్చు. ఇది శాకాహారులతో ప్రసిద్ధి చెందిన ఎంపిక, మరియు స్మూతీస్, మిల్క్‌షేక్‌లు లేదా బేకింగ్‌లో పాల ప్రత్యామ్నాయంగా గొప్ప స్థావరం చేస్తుంది. 'మంచి' ఆహారం మరియు 'చెడు' ఆహార శిబిరాల మధ్య డోలనం చేసే ఆహారాలలో కొబ్బరికాయలు ఒకటి. కొబ్బరి పాలు, ముఖ్యంగా తక్కువ కొవ్వు రకాన్ని మితంగా వాడవచ్చు (వారానికి 1-2 సార్లు). ఏదేమైనా, బ్రిటీష్ హార్ట్ ఫౌండేషన్ వంట చేసేటప్పుడు అసంతృప్త నూనెల కోసం కొబ్బరి నూనెతో సహా సంతృప్త కొవ్వులను మార్చుకోవాలని సిఫార్సు చేస్తుంది. కొబ్బరికాయలు గణనీయమైన కొవ్వును కలిగి ఉంటాయి, కాని ఇతర గింజల మాదిరిగా కాకుండా, ఇవి ఎక్కువగా మీడియం చైన్ సంతృప్త కొవ్వు ఆమ్లాలు (ఓఅఈం లు) రూపంలో ఉండే కొవ్వును అందిస్తాయి, వీటిని ముఖ్యంగా లారిక్ ఆమ్లం అని పిలుస్తారు. లారిక్ ఆమ్లం శరీరంలో మోనోలౌరిన్ అనే యాంటీవైరల్, యాంటీ ఫంగల్ మరియు యాంటీ బాక్టీరియల్ అని పిలువబడే చాలా ప్రయోజనకరమైన సమ్మేళనంగా మార్చబడుతుంది, ఇది అనేక రకాలైన వ్యాధిని కలిగించే జీవులను నాశనం చేస్తుంది. అందువల్ల కొబ్బరి పాలు మరియు ఇతర కొబ్బరి ఉత్పన్నమైన ఆహారాన్ని తీసుకోవడం శరీరాన్ని అంటువ్యాధులు మరియు వైరస్ల నుండి రక్షించడంలో సహాయపడుతుందని భావిస్తున్నారు. ఓఅఈం లు కాలేయంలోని శక్తిగా వేగంగా జీవక్రియ చేయబడతాయి. ఇతర సంతృప్త కొవ్వుల మాదిరిగా కాకుండా, ఓఅఈం లను శరీరం త్వరగా ఉపయోగిస్తుంది మరియు కొవ్వుగా నిల్వచేసే అవకాశం తక్కువగా ఉంటుంది. పరిశోధన మిశ్రమంగా ఉంది కాని ఇటీవలి అధ్యయనాలు కొబ్బరికాయ నుండి వచ్చే కొవ్వులు రక్త లిపిడ్లు మరియు హృదయ ఆరోగ్యంపై ఒకసారి అనుకున్నట్లుగా హానికరమైన ప్రభావాన్ని చూపించవని సూచిస్తున్నాయి. ఇది ఖచ్చితంగా చూడవలసిన పరిశోధన యొక్క ఒక ప్రాంతం.మీరు తాజా కొబ్బరి పాలను పొందగలిగితే, అది చాలా త్వరగా చెడ్డదని తెలుసుకోండి మరియు నొక్కిన రోజే వాడాలి. తయారుగా ఉన్న రకం ఉపయోగకరమైన స్టోర్కప్బోర్డ్ పదార్థం మరియు గది ఉష్ణోగ్రత వద్ద ఎక్కువసేపు నిల్వ చేయవచ్చు. ఉపయోగం ద్వారా తేదీలను తనిఖీ చేయడానికి జాగ్రత్తగా ఉండండి మరియు డబ్బాల్లో నష్టం లేదా డెంట్ల కోసం చూడండి. తెరిచిన తర్వాత, విషయాలను పునర్వినియోగపరచదగిన కంటైనర్‌కు బదిలీ చేసి, అతిశీతలపరచుకోండి. కొద్ది రోజుల్లో వాడండి. అధిక నూనె పదార్థం సరైన పరిస్థితులలో నిల్వ చేయకపోతే కొబ్బరికాయ త్వరగా రాన్సిడ్ అవుతుంది. మీ స్వంత కొబ్బరి పాలను కేవలం నీరు మరియు తియ్యని కొబ్బరి రేకులుతో తయారు చేయడానికి ప్రయత్నించండి. నీటిని వేడి చేయండి (అది ఉడకబెట్టలేదని నిర్ధారించుకోండి), రేకులు వేసి కలపండి. కొబ్బరి గుజ్జును ఫిల్టర్ చేయడానికి కోలాండర్ ద్వారా పోయాలి, ఆపై చిన్న ముక్కల కొబ్బరికాయను ఫిల్టర్ చేయడానికి చీజ్‌క్లాత్ ద్వారా పిండి వేయండి. వెంటనే వాడండి లేదా నాలుగు రోజుల వరకు ఫ్రిజ్‌లో భద్రపరుచుకోండి.

## మొలకెత్తిన గింజల వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలివే..



మొలకెత్తిన గింజలు అధిక మొత్తాలలో సజీవ ఎంజైములను కలిగి ఉంటాయి. ఇవి జీవక్రియ ప్రక్రియను పెంచడంలో మరియు శరీరంలోని రసాయనిక చర్యలను మెరుగుపరచడంలో సహకరిస్తాయి. ఆహారాన్ని పగలగొట్టి, జీర్ణ వాహిక ద్వారా పోషకాల శోషణను పెంచడానికి ఎంజైములు సహాయం చేస్తాయి. దీనికి అదనంగా, మొలకెత్తిన గింజలు అధిక మొత్తంలో పీచును (కరగని రకం) కలిగి ఉంటాయి, ఇది మలవిసర్జన సజావుగా సాగేలా చేస్తుంది. మరియు మలబద్ధకం అవకాశాలను తగ్గిస్తుంది. మొలకెత్తిన గింజలను తినడం మూలంగా, శరీరంలో మంచి కొలెస్ట్రాల్ పెరిగి చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. బ్రోకలీ మొలకలు అనేకరకాల జీవ క్రియాత్మక సమ్మేళనాలను కలిగి ఉంటాయి, ప్రత్యేకంగా సల్ఫోరఫనే సమ్మేళనాన్ని కలిగి ఉంటుంది. ఇది ప్లాస్మా యొక్క యాంటీ ఆక్సిడెంట్స్ సామర్థ్యాన్ని పెంచుతుంది. మరియు లిపిడ్ పెరోక్సిడేషన్, సీరం ట్రైగ్లిసరాయిడ్స్, ఆక్సిడేటివ్ స్ట్రెస్ ఇండెక్స్, సీరం ఇన్సులిన్, ఇన్సులిన్ నిరోధకత, మరియు టైప్ 2 డయాబెటిక్ రోగుల్లో ఆక్సీకరణం చెందిన ఎల్.డి.ఎల్(చెడు) కొలెస్ట్రాల్ నిల్వలను తగ్గిస్తుంది. ఇదేవిధంగా, ఫైటోఎరోజెన్ నిల్వలు ఉన్న కారణంగా, గుండె ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడతాయని చెప్పబడుతుంది.

మొలకెత్తిన గింజలు వాటిలోని అధిక ఫైబర్ కంటెంట్ మూలంగా బరువు తగ్గడంలో ఉత్తమంగా సహాయం చేస్తుందని చెప్పబడుతుంది. ఫైబర్ మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చూడగలుగుతుంది. మరియు ఆకలి కోరికలను నిరోధిస్తుంది, ఇది ఘ్రెలిన్ అనే ఆకలి హార్మోన్ విడుదలను ఆపుతుంది. వేరుశనగ మొలకలు ఊబకాయంతో బాధపడుతున్న మహిళల్లో ఉదర భాగంలో కొవ్వును తగ్గించగలవని చెప్పబడుతుంది. మొలకెత్తిన గింజలను తరచుగా తీసుకోవడం మూలంగా, మీ రక్తంలోని చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు. మొలకెత్తిన గింజలు అమైలేజ్ ఎంజైమ్ యొక్క కార్యకలాపాలను నియంత్రించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని ఒక అధ్యయనంలో చెప్పబడింది. ఈ ఎంజైమ్లు చక్కెరలను కరిగించి జీర్ణం చేయడంలో సహాయపడగలవని చెప్పబడింది. బ్రోకోలీ గింజలు సల్ఫొరఫే సమ్మేళనాలలో సమృద్ధిగా ఉంటాయి, ఇది టైప్ 2 మధుమేహంతో ఉన్న ప్రజలలో గ్లూకోజ్ స్థాయిలను మెరుగుపరుస్తుంది.


ముడి బ్రోకోలి మొలకలలోని సమ్మేళనాలు క్యాన్సర్ పోరాట సమ్మేళనాల ఘనమైన మూలంగా చెప్పబడుతుంది. బ్రోకోలీ మరియు దాని మొలకలలో కనిపించే ప్రధాన సమ్మేళనాలైన గ్లూకోసైనోట్స్ విచ్ఛిన్నమైన తర్వాత, అవి ఐసోథియోసైనేట్స్ వలె రూపాంతరం చెందుతాయి. ఈ ఐసోథియోసైనేట్స్ లో యాంటీ క్యాన్సర్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు అధికంగా ఉంటాయని చెప్పబడుతుంది. బ్రోకోలీ గింజలు ప్రోస్టేట్ క్యాన్సర్ను నిరోధించడంలో ప్రభావవంతంగా ఉండగలవని మరో అధ్యయనం తేల్చింది. మొలకెత్తిన గింజలు విటమిన్ ' అ ' తో ప్యాక్ చేయబడి ఉంటాయి. ఇది తెల్ల రక్త కణాలు (చిఃఅబ)కు శక్తివంతమైన ఉద్దీపనంగా పనిచేస్తుంది. ఇది వ్యాధులు మరియు సంక్రామ్యతలకు వ్యతిరేకంగా పోరాడుతుంది, తద్వారా మీ రోగనిరోధక శక్తిని పెంచగలుగుతుంది. .

## శాశ్వత ఆనందం ఎలా వస్తుంది?

భగవాన్ రమణ మహర్షి లోకానికి అందించిన 30 శ్లోకాల ఆత్మజ్ఞానామృత గ్రంథం.. 'ఉపదేశ సారం'లోని 28వ శ్లోకమిది. పరమపూర్ణ చిదానందాన్ని పొందడానికి, ఆత్మానుభూతికి రమణులు ఈ గ్రంథంలో అందించిన అంతిమ ఉపదేశమిది. 'నా నిజ స్వరూపం ఏమిటి? అని విచారణ చేసినప్పుడు ఆత్మానుభూతి కలిగి.. తరిగిపోని, పుట్టుకలేని, నిండైన ఆనందం అనుభవంలో ఉంటుంది. తాను అనంత, అఖండ, చిదానంద స్వరూపుడిగానే ఉండిపోతాడు' అని దీని అర్థం. ఈ లోకంలో ప్రతి ఒక్కరూసుఖాన్ని, ఆనందాన్ని కోరుకుంటారు. అందుకోసం ఎన్నో విషయ వస్తువుల వెంట, భోగాల వెంట పిచ్చిగా పరుగులు పెడుతూ.. వాటిని అందుకుంటూ.. అనుభవిస్తూ.. ఆనందిస్తారు. తర్వాత మళ్లీ మరొక వస్తువు కోసం, భోగం కోసం పరుగులు తీస్తారు. అందితే ఆనందం. అందకపోతే దుఃఖం. అందితే అంతటితో ఊరుకోవడం ఉండదు. మరొకదాని కోసం పరుగు మొదలవుతుంది. ఇలా ఎప్పుడూ పరుగులు తీస్తూ శాశ్వత సుఖాన్ని పొందలేక నిరాశ, నిస్పృహలకు గురవుతున్నారు. మరి ఆనందం.. శాశ్వత ఆనందం ఎలా వస్తుంది? అది బయట వస్తువుల్లో ఉందా? లేక లోపల నీలోనే ఉందా? ఆనందం బయటి వస్తువుల్లో లేదని తేలిపోయింది. కనుక 'నా'లోనే ఉందేమో అని ప్రతి ఒక్కరూ పరిశీలన చేయాలి.

అంటే 'నా' యథార్థ స్వరూపం ఏమిటో తెలుసుకోవాలి. ప్రతి వస్తువులకూ ఒక సహజ స్వభావం ఉంటుంది. ఆ వస్తువు

**కిం స్వరూప మిత్యాత్మ దర్శనే**
**అవ్యయా భవా పూర్ణ చిత్సుఖం**



దాని స్వభావాన్ని విడిచి ఉండదు. అగ్ని స్వభావం వేడి. అగ్ని వేడిని విడిచి ఉండదు. మంచు స్వభావం చల్లదనం. మంచుముక్క చల్లదనాన్ని విడిచి ఉండదు. ఈ విధంగా ఆలోచిస్తే మన సహజ స్వభావం ఏమిటి? ఆనందమా? దుఃఖమా? మన సహజ స్వభావం దుఃఖం అనుకుందాం. అదే నిజమైతే మనం దుఃఖాన్ని విడిచి ఉండలేం. ఎప్పుడూ దుఃఖం ఉండాలనుకుంటాం. కానీ.. దుఃఖం కలిగితే దాన్ని పోగొట్టుకునేందుకు మనం ఎందుకు ప్రయత్నిస్తున్నాం? ఎందుకంటే.. ఆనందం మన సహజ స్వభావం. అందుకే దుఃఖం వస్తే బయటకు పంపేయాలనుకుంటాం. ఎప్పుడూ సుఖంగా ఉండాలనుకుంటాం. ఆనందం కలిగినప్పుడు దాన్ని పారద్రోలాలని చూడం సరికదా.. ఎప్పటికీ అలాగే ఆనందంగా ఉండాలని కోరుకుంటాం. ఆనందంగా లేకపోతే.. 'ఎలా ఆనందాన్ని, సుఖాన్ని పొందాలా?' అని ఆలోచిస్తాం. కనుక మనం ఆనందస్వరూపులమే. కానీ, అజ్ఞానం వల్ల ఆ విషయాన్ని తెలుసుకోలేకపోతున్నాం. మన నిజస్వరూపంలో మనం ఉండలేకపోతున్నాం.'నేను దేహాన్ని' అనుకోవడం వల్ల.. 'నేను ఆత్మను' అని గ్రహించకపోవడం వల్లే ఈ సమస్యలన్నీ. 'నేను దేహాన్ని.. దుఃఖంలో ఉన్నాను' అనుకొని ఆనందం కోసం ఏవేవో విషయాలతో సంపర్కం పెట్టుకుంటున్నాం. రాత్రింబవళ్లూ ఇలా సంబంధం పెట్టుకున్నా కోరుకున్న ఆనందం మాత్రం లభ్యం కావట్లేదు. మరేం చేయాలి? అంటే.. మన యథార్థ స్వరూపం ఆత్మయేనని గుర్తెరగాలి. ఆత్మ ఆనంద స్వరూపం కనుక మనం ఎల్లప్పుడూ ఆనందంలో ఉన్నట్టే. కనుకనే ఈ దిశగా విచారణ సాగాలని రమణులు చెప్పారు. అందుకు సద్గురువు మార్గదర్శనం, నిరంతర శాస్త్ర శ్రవణం, విచారం అవసరం.

## బ్రేక్ ఇవ్వాల్సిందే

సోషల్ మీడియాలో ప్రపంచ వ్యాప్తంగా 396 కోట్ల మంది ప్రజలు సుమారుగా రోజుకు 144 నిమిషాలు గడిపేస్తున్నారట. సోషల్ మీడియా ప్రత్యేకతే అది మరి. రకరకాల విషయాలతో ఆకట్టుకుంటూ... ఏదో ఒక అప్ డేట్, లింక్ పంపుతూ మనకు సమయమే తెలియకుండా చేస్తుంది. దీంతో మనకు తెలియకుండానే సోషల్ మీడియా అడిక్ట్స్ అయిపోతాము. గంటల తరబడి ఆ సైట్లతోనే గడిచిపోతుంది. అందుకే ఇలాంటి సైట్స్ నుంచి బ్రేక్ తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ సైట్లు, యాప్స్ నుంచి ఒక్కసారి బ్రేక్ తీసుకంటే మీకే తేడా తెలుస్తుంది. ఎంతో ఉత్సాహంగా కనిపిస్తారు అని నిపుణులు చెబుతున్నారు.సోషల్ మీడియాతో కొంతవరకు మానసికంగా తోడు దొరుకుతుంది. ఒంటరితనం, భయాలు పోతాయి. వర్చువల్ వరల్డ్‌లో తోడు దొరికితే... ఆనందపడే వారు చాలామంది ఉన్నారు. అది ఆరోగ్యానికి మంచిదే. తోడు దొరికిందన్న సంతోషంతో మానసికంగా మరింత బలవంతులుగా మారుతారు. కానీ సోషల్ ఐసోలేషన్‌తో ఒంటరితనం మిమ్మల్ని వేధిస్తుంది. దీంతో చాలా దుష్పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. మిమ్మల్ని ఎవరైనా అన్ ఫాలో చేసినా, సోషల్ మీడియాలో క్లోజ్ అయిన వారు దూరం పెట్టినా మానసిక ఆందోళన బాగా పెరిగిపోతుంది. సోషల్ మీడియా నుంచి కొంతకాలం పాటు బ్రేక్ తీసుకోవడంతో వీటిని జయించవచ్చు అంటున్నారు నిపుణులు.సైబర్ సమస్యలు ఎదుర్కోని సెలబ్రిటీలు ఈ మధ్య కాలంలో ఒక్కరు కూడా లేరు. అన్ని వయసుల వారు ఎప్పుడోకప్పుడు ఈ సమస్యను ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇతరులతో రోజూ పోలికలు పెట్టి విమర్శించడం ఓ అలవాటుగా మారిన నేటి రోజుల్లో సైబర్ బుల్లియింగ్ విపరీతంగా మారింది. దీనివల్ల మానసికంగా కుంగుబాటు చెందుతున్నవారి సంఖ్య పెరుగుతోంది. ఇది ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోంది.గంటల తరబడి కూర్చోవడం అంటే మీలో బద్ధంకం పెరిగినట్టే. దీంతో శారీరక సమస్యలు కూడా వస్తాయి. పైగా వర్చువల్ వరల్డ్‌లోనే గడిపేందుకు మీరు ఇష్టపడుతూ రియల్ వరల్డ్‌కు దూరంగా ఉండిపోవడానికే ప్రాధాన్యం ఇస్తారు. డైరెక్టుగా కలవటం ఎందుకు హ్యాపీగా లైవ్‌లో మాట్లాడుకోవచ్చు కదా అనుకుంటారు. ఈ ఆలోచనా ధోరణితో మీరు అధిక ఒత్తిడి, అందోళనకు లోనవుతారు. అందుకే అప్పుడప్పుడూ డీటాక్స్ అవసరం. ఎప్పుడు బ్రేక్ తీసుకోవాలో మీరే గుర్తించి, ఓ పద్ధతి ప్రకారం తరచూ సోషల్ మీడియా నుంచి బ్రేక్ తీసుకోండి.



# సినిమా

## రాజాసాబ్ లైన్‌లో.. మంచు విష్ణు కన్నప్ప రిలీజయ్యేది అప్పుడే

టాలీవుడ్ యాక్టర్ మంచు విష్ణు టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం కన్నప్ప బాలీవుడ్ డైరెక్టర్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు, గ్లోబల్ స్టార్ ప్రభాస్, మోహన్ లాల్, నయనతార, మధుబాల, శరత్‌కుమార్, శివరాజ్‌కుమార్, ఐశ్వర్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే ఆయా పాత్రలకు సంబంధించిన లుక్స్ విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా సినిమా విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన ఉజ్జయిని మహాకాళేశ్వర్ ఆలయం సాక్షిగా కన్నప్ప విడుదల తేదీని ప్రకటించారు. లార్డ్ శివ అపర భక్తుడు కన్నప్ప చిత్రాన్ని 2025 ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ప్రభాస్–మారుతి కాంబినేషన్‌లో వస్తోన్న రాజాసాబ్ ఏప్రిల్ 10న విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ లెక్కన ఏప్రిల్‌లో రెండు సినిమాల మధ్య పోరు ఎలా ఉంటుందనేది ఆసక్తిగా మారింది. ఇప్పటికే కన్నప్ప నుంచి లాంచ్ చేసిన టీజర్, పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతూ.. సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. కన్నప్ప నుంచి షేర్ చేసిన తిన్నడు, ముండడు, చండుడు, మారెమ్మ, పిలక–గిలక పాత్ర సోషల్ మీడియాలో రౌండప్ చేస్తున్నాయి. కన్నప్పలో బాలీవుడ్ యాక్టర్ అక్షయ్‌కుమార్ శివుడిగా నటిస్తున్నాడు. ఈ చిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ, స్టీఫెన్ దేవసి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఈ మూవీని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. మంచు విష్ణు తొలి పాన్ ఇండియా సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.






## అతడెవరో అందరికీ తెలుసు

### రిలేషన్‌షిప్‌పై ఓపెన్ అయిపోయిన రష్మిక మందన్నా


టాలీవుడ్‌లో మోస్ట్ క్రేజీయెస్ట్ కాంబోలో టాప్‌లో ఉంటుంది విజయ్ దేవరకొండ –రష్మిక మందన్నా గీతగోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాలతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన ఈ ఇద్దరు ఆఫ్ స్క్రీన్‌లో కూడా సూపర్ బాండింగ్ మెయింటైన్ చేస్తుంటారని తెలిసిందే. ఎప్పటికప్పుడు కలిసి కనిపిస్తూ నెట్టింట హాట్ టాపిక్‌గా నిలుస్తుంటారు. ఈ ఇద్దరు రిలేషన్‌షిప్‌లో ఉన్నారని చాలా కాలంగా నెట్టింట చర్చ నడుస్తుంది. అయితే దీనిపై మాత్రం అటు రష్మికకానీ, ఇటు విజయ్ దేవరకొండ కానీ సస్పెన్స్ మెయింటైన్ చేస్తూ వస్తున్నారు. అభిమానుల్లో నెలకొన్న డైలామాకు రష్మిక మందన్నా చెక్ పెట్టేసింది. చెన్నైలో జరిగిన పుష్ప 2 వేడుకలో తన రిలేషన్ షిప్ స్టేటస్‌పై ఓపెన్ అయిపోయింది కన్నడ సోయగం. మీకు ఇష్టమైన వ్యక్తి ఎవరు..? అతడు ఇండస్ట్రీ చెందిన వాడేనా..? అని యాంకర్ అని అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. అతడెవరో అందరికీ తెలుసునని చెప్పింది. రష్మిక సమాధానంతో ఆడిటోరియం అంతా అరుపులు,కేకలతో దద్దరిల్లిపోయింది. విజయ్ దేవరకొండతో ఉన్న రిలేషన్‌షిప్‌పై చాలా కాలంగా నెలకొన్న సస్పెన్స్‌కు తాజా కామెంట్స్‌తో ఫుల్ స్టాప్ పెట్టేసింది రష్మికమందన్నా. మరోవైపు ఇటీవలే తాను డేటింగ్‌లో ఉన్నానని, ఇప్పుడు తన వయస్సు 35 ఏండ్లు. ఇంకా సింగిల్‌గా ఉండమంటారా..? అందరం ఏదో ఒకటైంలో పెళ్లి చేసుకోవాల్సిందే..అంటూ రిలేషన్‌షిప్ గురించి హింట్ ఇచ్చేశాడు విజయ్ దేవరకొండ. ఈ లెక్కన త్వరలోనే విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా పెండ్లిపై క్లారిటీ వచ్చే అవకాశాలు లేకపోలేదంటున్నారు సినీ జనాలు.

## హిందీలో రెండో సినిమా..

### ఆ అగ్రిమెంట్‌పై తారక్ సైన్ చేశాడా ఏంటీ?

జూనియర్ ఎన్టీఆర్ యాక్షన్ డ్రామా ప్రాజెక్ట్ వార్ 2తో బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. అయాన్ ముఖర్జీ డైరెక్షన్‌లో హృతిక్ రోషన్ మరో లీడ్ రోల్‌లో నటిస్తోన్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. కాగా ఈ సినిమా విడుదల కాకముందే తారక్ మరో హిందీ సినిమాకు సంతకం చేశాడన్న వార్త నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం యశ్ రాజ్ ఫిలిమ్స్‌తో తారక్ మరో భారీ సినిమా కోసం చర్చలు జరుపుతున్నాడని బీటౌన్ సర్కిల్‌లో ఓ వార్త హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు చెప్పిన కథ తారక్‌కు నచ్చిందట. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే 2025 చివరలో ఈ సినిమా లాంచ్ కాబోతుందట. ప్రస్తుతానికి ఆ డైరెక్టర్ ఎవరనేది సస్పెన్స్ నెలకొంది. యశ్ రాజ్ ఫిలిమ్స్ తరచూ స్టార్ యాక్టర్లలో మూడు సినిమాల ఒప్పందం కుదుర్చుకుంటుందని తెలిసిందే. మరి ఎన్టీఆర్ కూడా ఇలాంటి అగ్రిమెంట్‌కు సంతకం ఏమైనా చేశాడా..? అన్నది తెలియాల్సి ఉంది. మొత్తానికి ఏదేమైనా తారక్ త్వరలో హిందీలో రెండో సినిమాకు సైన్ చేసేందుకు రెడీ అవుతున్నాడన్నది మాత్రం నిజమేనని తాజా వార్తలు క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. ఆర్ఆర్ఆర్‌తో గ్లోబల్ స్టార్ డమ్ సంపాదించుకున్న తారక్ ఇక హిందీలో కూడా తన సత్తా చూపించాలని డిసైడ్ అయినట్టు తాజా న్యూస్ హింట్ ఇచ్చేస్తుంది.






## లక్కీ భాస్కర్ ఓటీటీలోకి వచ్చేస్తున్నాడు

ఇటీవలే 'లక్కీ భాస్కర్' సినిమాతో సూపర్ సక్సెస్ అందుకున్నాడు మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ బ్యాంకింగ్ సెక్టార్‌లో జరిగే స్కాం నేపథ్యంలో సాగే ఈ చిత్రానికి వెంకీ అట్లూరి దర్శకత్వం వహించాడు. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించింది. అక్టోబర్ 31న గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ మూవీ ఇక ఓటీటీలో సందడి చేయనుంది. పాపులర్ డిజిటల్ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో నవంబర్ 28న ప్రీమియర్ కానుంది. నెట్‌ఫ్లిక్స్‌లో కూడా తెలుగుతోపాటు ఆయా భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. ఇంకేంటి మరి థియేటర్‌లో మిస్సయిన వారు ఓటీటీలో చూసి ఎంజాయ్ చేయండి. ఫస్ట్ డే నుంచి రికార్డు వసూళ్లతో నాలుగో వారం తర్వాత కూడా సక్సెస్‌ఫుల్‌గా స్క్రీనింగ్ అవుతోంది. రూ.100 కోట్లకు వసూళ్లతో దూసుకెళ్తోన్న లక్కీ భాస్కర్ మరి ఓటీటీలో ఎలాంటి ఇంప్రెషన్ కొట్టాస్తాడనేది ఆసక్తికరంగా మారింది. నా పేరు భాస్కర్ కుమార్.. నా జీతం ఆరు వేల రూపాయలు. బార్డర్ లైన్ దరిద్రంలో బతుకుతున్నా.. నేనే కావాలని నన్ను చేసుకుంది నా భార్య సుమతి. నా బలం నా భార్య.. అసలు కథ ఇప్పుడే మొదలైందంటూ.. కాలి గోటి నుంచి తల వరకు ఏది కావాలంటే అది కొనుక్కో.. అంత సంపాదించానంటూ.. అంటూ సాగే డైలాగ్స్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేశాయి. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య తెరకెక్కించారు. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించాడు.

# స్మార్ట్ వర్క్ చేయండి

-మొదటిపేజీ తరువాయి


సభలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల గురించి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు.

**సవాళ్లను అధిగమిస్తున్నాం..**

రాజ్యాంగం అమలు చేసి 75 సంవత్సరాలు అయినా సవాళ్లను అధిగమించి ముందుకు వెళ్తున్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవంతోపాటు, జనవరి 26ను జరుపుకుంటున్నామని, అయితే రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును కూడా పాటించాలని అన్నారు. భారత రాజ్యాంగం అన్ని మతాలకు, అన్ని ప్రాంతాలకు అందరికి పవిత్రమైన గ్రంధం ఇదని పేర్కొన్నారు.

**వారితో రాజ్యాంగ ప్రయోజనం ఉండదు..**

ప్రపంచంలో ఉండే అన్ని దేశాల రాజ్యాంగాలను అధ్యాయనం చేసి అందులోని బెస్ట్ ప్రాక్టిస్ తీసుకుని దేశానికి రాజ్యాంగం తయారు చేశారని, భవిష్యత్తు సవాళ్లను కూడా ఊహించి రాజ్యాంగంలో పరిష్కారాలు చూపారని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీ నుంచి 11మంది రాజ్యాంగ సభలో సభ్యులుగా ఉన్నారని చెప్పారు. సాంఘిక, ఆర్థిక , రాజకీయ న్యాయాన్ని ఆరోజే కల్పించేలా రాజ్యాంగంలో ఉంచారని చెప్పారు. సమానత్వంపై ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ



రాజ్యాంగాన్ని భారత పౌరులుగా మనకు మనం సమర్పించుకుంటున్నట్టు రాశారని చెప్పారు. ఎంతమంచి రాజ్యాంగం ఉన్నా.. అమలు చేస్తున్న వారు చెడ్డవారైతే రాజ్యాంగం వల్ల ప్రయోజనం ఉండదని వ్యాఖ్యానించారు. ఎంత చెడ్డ రాజ్యాంగం ఉన్నా అమలు పరిచే వ్యక్తులు మంచి వారైతే దాని వల్ల మంచే జరగుతుందన్నారు. ఎవరైనా రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తే దాన్ని కరెక్టు చేసే శక్తి ఓటర్లకు ఉందన్నారు. ఎవ్వరు అయినా రాజ్యాంగాన్ని అతిక్రమించినా రాజ్యాంగ స్పూర్తిని దెబ్బతీసినా అది రాజ్యాంగ ఉల్లంఘనేనని, గత అయిదేళ్లుగా ఏపీలో కూడా అనేక ఇబ్బందులు వచ్చాయని, రాజ్యాంగాన్ని తమ చేతుల్లోకి తీసుకుని ప్రాథమిక హక్కులు కాలరాశారని విమర్శించారు. రాజ్యాంగంలో జరిగిన తప్పిదాలు వల్ల కొన్ని దశాబ్దాలు ఇబ్బంది పడతామని చంద్రబాబు పేర్కొన్నారు.

**టెక్నాలజీ వల్ల ఆర్థిక సృష్టి..**

ఆర్థిక సంస్కరణలతో సంపద సృష్టి జరిగిందని.. అయితే ఆ సంపద కిందిస్థాయి వారి వరకూ తీసుకువెళ్లగలగాలనే ఉద్దేశంతో 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రారంభించామని కొంత సంపద వస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. జీరో పావర్టీ కోసం సంపదను ఉపయోగించుకోవడం అవసరమని, టెక్నాలజీ వల్ల ఆర్థిక సృష్టి సులువు అయ్యిందని.. దీనికి డెమెక్రాటిక్ డివిడెంట్ అడ్వాంటెజ్‌గా ఉందని సీఎం అన్నారు. గత ఐదేళ్లు మర్చిపోదాం అనుకున్నా.. అందరికి గుర్తుండాలని.. నాల్గోసారి సీఎం అయినా ఇంకా పూర్తిగా విధ్వంసానికి గురైన వ్యవస్థను కాపాడటం కష్టంగా ఉందన్నారు. గతంలో ఎక్కువ సమయం పనిచేయాల్సి వచ్చిందని... ఇప్పుడు ఎక్కువ పని కాకుండా స్మార్ట్ వర్కు చేయాలని.. అందుకే సాయంత్రం 6 గంటల తర్వాత మీటింగులను వీలున్నంత వరకూ తగ్గిస్తానని చంద్రబాబు చెప్పారు. చిన్న పిల్లలకు కూడా రాజ్యాంగం పట్ల అవగాహన రావాలని.. ప్రతి ఒక్కరూ ప్రతి రోజు అందరం దేవుడిని ప్రార్థిస్తామని.. అయితే రాజ్యాంగాన్ని గౌరవించాలని సీఎం చంద్రబాబు సూచించారు.


# రఘురామ టార్చర్ కేసులో.. ఆ అధికారి అరెస్ట్

-మొదటిపేజీ తరువాయి

తరలించనున్నారు. నిన్న(సోమవారం) సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించిన విషయం తెలిసిందే. బెయిల్ రాకపోవడంతో ప్రకాశం ఎస్పీ ఎదుట విచారణకు విజయ్‌పాల్ హాజరయ్యారు. విచారణ తర్వాత విజయ్‌పాల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా.. ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో విచారణకు సీఐడీ రిటైర్డ్ ఏఎస్పీ విజయపాల్ ఈరోజు హాజరయ్యారు. ఆయనను ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ప్రశ్నించారు. రఘురామను గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అక్రమంగా అరెస్టు చేయడంతో పాటు ఆయనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన కేసులో అప్పుటి సీఐడీ ఏఎస్పీ విజయపాల్ విచారణను ఎదుర్కొంటున్నారు. ఆయన మంగళవారం విచారణకు హాజరయ్యారు. ఈ నెల 13న కూడా విజయ్ పాల్‌ను ఇక్కడే విచారణ జరిపారు. 50 ప్రశ్నలకు ఆయన ముక్తసరిగా సమాధానాలు ఇచ్చారు. 'ఏమో తెలియదు.. గుర్తు లేదు.. మరిచిపోయా' అంటూ సమాధానాలు ఇచ్చినట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి మరోసారి నోటీసులు జారీ చేసి విచారించారు.

**విజయ్‌పాల్‌కు ఎదురుదెబ్బ**

కాగా.. ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్‌కు ఎదురుదెబ్బ తగిలింది. తనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన నేపథ్యంలో బెయిల్ మంజూరు చేయాలని సుప్రీంకోర్టును విజయ్‌పాల్ ఆశ్రయించారు. అయితే దీనిపై



ధర్మాసనం విచారణ చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు, విజయ్‌పాల్ తరపు న్యాయవాదులు సుదీర్ఘ వాదనలు వినిపించారు. వారి వాదనలు విన్న అనంతరం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బి.వరలే ధర్మాసనం విజయపాల్ పిటిషన్‌ను కొట్టివేసింది.

**రఘురామకు సుప్రీంకోర్టు బెయిల్...**

అసలు కస్టోడియల్ టార్చరే జరగలేదని, అరెస్టు వ్యవహారంతో విజయ్ పాల్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు విపిపించారు. 2021లో ఘటన జరిగితే మూడేళ్ల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ జరుపుతున్నారని సుప్రీంకోర్టు ధర్మాసనానికి సింఘ్వీ తెలిపారు. ఇప్పటివరకూ ఏ కోర్టూ రఘురామను టార్చర్ చేసినట్లు ధ్రువీకరించలేదని ఆయన చెప్పారు. రఘురామ అరెస్టు కావడంతో సుప్రీంకోర్టే బెయిల్ ఇచ్చి అతన్ని ఆర్మీ ఆస్పత్రికి చికిత్స కోసం పంపించిన తీరును ధర్మాసనానికి ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్ర వివరించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సికింద్రాబాద్ ఆర్మీ ఆస్పత్రి వైద్య నివేదిక కూడా ఇచ్చిందని, దానిలో స్పష్టంగా అన్ని అంశాలూ ఉన్నాయని లూథ్ర తెలిపారు.

**రఘురామ న్యాయ పోరాటం..**

2021 నుంచి ఇప్పటివరకూ ఒక్కరోజూ రఘురామకృష్ణరాజు ఖాళీగా కూర్చోలేదని, న్యాయ పోరాటం చేస్తూనే ఉన్నారని సుప్రీంకోర్టుకు ఆయన తరపు న్యాయవాది సుయోధన్ చెప్పారు. రఘురామను మేజిస్ట్రేట్ ఎదుట ప్రవేశపెట్టినప్పుడు ఆయన కాళ్లకైన గాయాలను న్యాయాధికారికి చూపగా... ఆ వివరాలను అధికారికంగా నమోదు చేశారని ధర్మాసనానికి సుయోధన్ చెప్పారు. సుప్రీంకోర్టు సూచనలతో స్వతంత్ర దర్యాప్తు చేయాలని ఏపీ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు ఆయన సుప్రీంకోర్టుకు వెల్లడించారు. ఇంకా ఆ పిటిషన్ హైకోర్టులో పెండింగ్‌లోనే ఉందని రఘురామ న్యాయవాది చెప్పారు. మరోసారి వాదనలు వినిపించేందుకు సిద్ధం కాగా.. మేజిస్ట్రేట్ నమోదు చేసిన వివరాలపై సమాధానం ఉందా? అంటూ విజయ్‌పాల్ న్యాయవాది సింఘ్వీని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఎలాంటి సమాధానం చెప్పకపోవడంతో కేసు విచారణను సుప్రీంకోర్టు ముగించింది. విజయ్‌పాల్ పిటిషన్ కొట్టివేస్తూ జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బి.వరలే ధర్మాసనం తీర్పు వెలువరించింది.

# రామ్ గోపాల్ వర్మ ఎక్కడున్నా వదిలేది లేదు

-మొదటిపేజీ తరువాయి

పవన్ కల్యాణ్ మాట్లాడారు.

**పోలీసుల సామర్థ్యంపై స్పందించను..**

"ఆర్జీవీతో పాటు పలువురు నోటీసులు ఇచ్చినా విచారణకు రాకపోవడంపై ఇప్పుడే స్పందించను. ఈ కేసు విషయంలో పోలీసులను పని చేసుకొనివ్వండి. నా పని నేను చేస్తాను...పోలీసుల సామర్థ్యంపై నేనేమీ స్పందించను. హోంశాఖ, లా అండ్ ఆర్డర్ నా పరిధిలో లేదు. మీరు అడగాల్సిందే ముఖ్యమంత్రిని. నేను ఏం మాట్లాడినా బాధ్యతగా మాట్లాడాలి. మీరు చెప్పిన అన్ని అంశాలు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తా. మిమ్మల్ని ఇబ్బంది పెట్టిన వారిని పట్టుకోవడానికి ఎందుకు తటపటాయిస్తున్నారని ఢిల్లీ మీడియా నన్ను అడిగిందని సీఎం చంద్రబాబుకు చెబుతా" అని పవన్ కల్యాణ్ తెలిపారు.

**సమోసాల కోసం రూ .9 కోట్లు ఖర్చు..**

అదానీ జగన్ ముడుపుల వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని అన్నారు. సమోసాల కోసమే వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రూ .9 కోట్లు ఖర్చుపెట్టారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో అసలు బాధ్యత లేదు. పారదర్శక లేదు. జవాబుదారీతనం అసలే లేదని అన్నారు. వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులు కూటమి ప్రభుత్వానికి శాపాలుగా మారాయని చెప్పారు. జల్ జీవన్ మిషన్ బడ్జెట్ పెంచాలని, కాలవ్యవధి కూడా పెంచాలని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ని కోరానని అన్నారు.

**ఆ డిజైనింగ్ లోపాలు..**

జగన్ ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ నిధులను వాడకోలేదన్నారు. మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం వల్ల నిధులు వినియోగించలేదని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ తప్పిదాల ఫలాలను ఇప్పుడు అనుభవించాల్సి వస్తోందని చెప్పారు. ఉప రాష్ట్రపతి, ఆర్థిక మంత్రి, రైల్వే మంత్రిని ఇవాళ(మంగళవారం) కలుస్తానని తెలిపారు. రేపు



ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలుస్తానని అన్నారు. రాష్ట్రంలో పైప్ లైన్లు వేయడంలో డిజైనింగ్ లోపాలు చాలా ఉన్నాయని చెప్పారు. ఇళ్లల్లో మోటార్ పెట్టి నీరు లాగేస్తున్నారని.. ఎత్తు మీద ఉన్నవారికి నీరు అందడం లేదని అన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులు ఉన్నాయని... ఉపరితల జలవనరులు ఉన్నాయి. కానీ డిజైనింగ్ లోపాల కారణంగా నీరు అందరికీ అందడం లేదని చెప్పారు. నీటిని అందించే విషయంలో రూరల్ వాటర్ సప్లై శాఖ కూడా కొంత బాధ్యత వహించాలని పవన్ కల్యాణ్ సూచించారు.

**భారత రాజ్యాంగం ఆదర్శప్రాయం..**

"భారత రాజ్యాంగం ఆదర్శప్రాయం. భారతదేశం పలు మతాలు, సంప్రదాయాలు, ఆచారాల సమాహారం. ఇంతటి భిన్నమైన జనజీవనం మరే దేశంలోనూ కనిపించదు. ఇటువంటి విభిన్నత ఉన్నా... మేమంతా ఒక్కటే అనే భావనతో ఐక్యంగా ఉంచేదే మన రాజ్యాంగం. భారతీయులందరికీ పవిత్ర గ్రంథం. అటువంటి రాజ్యాంగం 75 వసంతాలు పూర్తి చేసుకొని వజ్రోత్సవం జరుపుకుంటున్న శుభతరుణంలో భారతీయులందరికీ నా భక్తి పూర్వక శుభాకాంక్షలు. ఈ వజ్రోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా 'హమారా సంవిధాన్ హమారా స్వాభిమాన్' నినాదంతో ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశంసిస్తున్నాను. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లోని మన రాజ్యాంగానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది" అని పవన్ కల్యాణ్ తెలిపారు.

**సమాన హక్కులు ..**

"దేశంలోని ప్రజలందరికీ సమాన అవకాశాలు, సమాన హక్కులు కల్పించడం ద్వారా మన రాజ్యాంగం ఆదర్శప్రాయంగా నిలుస్తోంది. భారత రాజ్యాంగానికి అంబేద్కర్ సారథ్యంలో ఉద్ధండులైన 389 మంది తమ మేథోశక్తిని అందజేశారు. రాజ్యాంగ రచన పూర్తి కావడానికి 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు పట్టింది. 1949 నవంబరు 26కి రాజ్యాంగ రచన పూర్తయి ఆమోదం పొందింది. మన రాజ్యాంగంలో 395 అధికరణలు, 8 షెడ్యూళ్లను పొందుపరిచారు. 1950 జనవరి 26 నుంచి మన రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. ఆనాటి నుంచి నేటి వరకు దేశానికి దిక్సూచిగా విరాజిల్లుతోంది. రాజ్యాంగ స్పూర్తిని దేశంలోని ప్రతి ఒక్కరూ అలవరుచుకుని ఈ దేశ ప్రగతికి శాయశక్తులా కృషి చేయాలి" అని పవన్ కల్యాణ్ మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

**ఆ నిధులు విడుదల చేయాలి..**

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్‌తో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. 25 లక్షల జనాభాకు 7వేల కిలో మీటర్ల రహదారుల నిర్మాణం చేయాల్సి ఉందని చెప్పారు. కేవలం 9 శాతం ఉన్న జనాభాకు మాత్రమే రోడ్ల నిర్మాణం జరిగిందని అన్నారు. దీనికి ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్ బ్యాంకు నుంచి నిధులు ఇప్పించాలని కోరానని తెలిపారు. జగన్ ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాండ్స్ నిధులు చెల్లించలేదని మండిపడ్డారు. దీంతో పనులు చేసేందుకు నిర్ణిత సమయం ముగిసిందని తెలిపారు. పనులు నిర్వహిస్తున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బ్యాంకు 90 శాతం నిధులు వచ్చేలా చూడాలని అన్నారు. ఒకవేళ నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బ్యాంకు నిధులు ఇవ్వలేని పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం 20శాతం నిధులు మంజూరు చేయాలని కోరామని.. కేంద్ర ఆర్థిక మంత్రి సానుకూలంగా స్పందించారని పవన్ కల్యాణ్ తెలిపారు.

## నెల్లూరులో వలపు వల

**నెల్లూరు :** హోటల్‌లో బంధించి, రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఏపీలోని నెల్లూరుకు చెందిన ఈ ప్రేమ జంట వ్యవహారం బెంగళూరులో రచ్చకెక్కింది. ఈ ఘటనలో పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు.కోరమంగళ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరుకు చెందిన శివ, మోనిక అనే యువతీ, యువకులు మూడేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. శివ నెల్లూరులో మెడికల్ షాప్ నిర్వహిస్తున్నారు. శివ వద్ద బాగా డబ్బు, బంగారం ఉన్నట్లు భావించిన మోనికలో దుర్బుద్ధి పుట్టింది. డబ్బులు, బంగారం ఎలాగైనా కొట్టేయాలని భావించింది. ప్రేమికుడు శివను కిడ్నాప్ చేసి బాగా డబ్బు, బంగారం వసూలు చేయాలని నిర్ణయించుకుంది. తనకు తెలిసినవారితో కుట్ర పన్నింది.నాలుగు రోజుల కిందట శివకు మోనిక ఫోన్‌చేసింది. తన స్నేహితులు శివను చూడాలని అన్నారని, బంగారు నగలు ధరించి ఇన్నోవా కారులో పెనుకొండకు రావాలని కోరింది. మోనిక మాయ మాటలను నమ్మిన శివ 60 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు.. ఇన్నోవా కారులో పుట్టపర్తి జిల్లా పెనుకొండకు వచ్చాడు.

## ఏపీ సహా 4 రాష్ట్రాల్లో రాజ్యసభ ఖాళీలకు ఉప ఎన్నికలు

ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, హర్యాణా రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఆరు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు ఈ మేరకు ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఈసీ రిలీజ్




చేసిన షెడ్యూల్ ప్రకారం.. డిసెంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. డిసెంబర్ 10ని నామినేషన్లకు చివరి తేదీగా నిర్ణయించారు. డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీ నామినేషన్ల ఉపసంహారణకు చివరి గడువు. డిసెంబరు 20వ తేదీన ఉప ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ జరగనుండగా, అదే రోజున ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఏపీలో ఖాళీగా ఉన్న 3 రాజ్యసభ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామాలు చేయడంతో రాజ్యసభ స్థానాలకు ఖాళీలు ఏర్పడ్డాయి.

## 48 గంటల్లో ఏపీలో భారీ వర్షాలు

-మొదటిపేజీ తరువాయి

ఉందని పేర్కొన్నారు. రెండ్రోజుల్లో శ్రీలంక తీరాన్ని తాకుతూ తమిళనాడు వైపు ప్రయాణించే అవకాశం ఉందన్నారు. ఈ ప్రభావంతో 5 రోజుల్లో రాయలసీమ, దక్షిణ కోస్తా, ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు. రానున్న 24 గంటల్లో నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో, రానున్న 48 గంటల్లో అన్నమయ్య, ప్రకాశం, చిత్తూరు జిల్లాల్లో, ఈనెల 30 నుంచి ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకు 45 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని, మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని పోర్టుల్లో అధికారులు ఒకటో నంబరు ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు.

## గజేంద్రసింగ్ కు 7 ప్రాజెక్టులపై ప్రతిపాదనలు అందించాం

-మొదటిపేజీ తరువాయి

కాసేపటి క్రితం ముగిసింది. సమావేశం ముగిసిన అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ... గజేంద్రసింగ్ అంటే తనకు ఎంతో గౌరవం ఉందని చెప్పారు. గతంలో ఆయన జలశక్తి మంత్రిగా ఉన్నప్పుడు పోలవరం ప్రాజెక్టు కోసం ఎంతగానో సహకరించారని తెలిపారు.



ఏపీ పర్యాటక రంగానికి సంబంధించి గజేంద్రసింగ్ కు 7 ప్రాజెక్టులపై ప్రతిపాదనలు అందించామని పవన్ వెల్లడించారు. తమ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. గండికోటను ఇండియన్ గ్రాండ్ కేనియన్ లా అభివృద్ధి చేయవచ్చని అన్నారు. రాష్ట్రంలో పర్యాటక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని గజేంద్రసింగ్ ను కోరామని చెప్పారు. మరోవైపు పవన్ కల్యాణ్ ఈరోజు కేంద్ర ఆర్థిక మంత్రి, కేంద్ర జలశక్తి మంత్రి, కేంద్ర రైల్వే మంత్రి, కేంద్ర పంచాయతీ శాఖ మంత్రితో భేటీ కానున్నారు. రేపు పార్లమెంట్ లో ప్రధాని మోదీతో సమావేశం కాబోతున్నారు.

## బెజవాడలో కేబుల్ వార్...

**విజయవాడ :** పీలో కేబుల్ వార్ నడుస్తోంది.కేబుల్ వ్యాపారంలో గుత్తాధిపత్యం కొనసాగిస్తున్న సంస్థలు కూడా గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన వెంటనే కేబుల్ వ్యాపారాన్ని దక్కించుకునేందుకు కొందరు పావులు కదిపారు. కోట్లు కురిపించే కేబుల్ వ్యాపారంలో కొందరికి మాత్రమే లాభాలు దక్కుతున్నాయని, కళ్లు చెదిరే ఆదాయం కేబుల్ వ్యాపారంలో లభిస్తోందని గుర్తించిన రాజకీయ నేతలు తమ పరిధిలో కేబుల్ వ్యాపారాన్ని దక్కించుకోడానికి పావులు కదిపారు.ఈ క్రమంలో కొందరు రాజకీయ నాయకులకు ముఖ్యనాయకుల ఆశీస్సులు లభించడంతో విజయవాడలో కేబుల్ వ్యాపారాన్ని హస్తగతం చేసుకోవడం సులువైంది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న టీవీ ఛానళ్ల ప్రసారాలపై ఆంక్షలు మొదలయ్యాయి. ఈ క్రమంలో వైసీపీ సానుభూతిపరులు తమ ఆధీనంలో ఉన్న కేబుల్ వ్యాపారాలను కొద్దినెలల క్రితం విడిచిపెట్టారు. విజయవాడ నగరానికి చెందిన ఓ ఎమ్మెల్యే అండదండలతో ఆయన మద్దతుదారులు రెండు కేబుల్ సంస్థలకు చెందిన 50వేలకు పై చిలుకు కనెక్షన్లను చేజిక్కించుకున్నారు. వైసీపీ ప్రభుత్వంలో నామినేటెడ్ పదవిలో ఉన్న నాయకుడికి చెందిన కేబుల్ టీవీ సంస్థతో పాటు, విజయవాడకు చెందిన దివంగత నాయకుడి అనుచరుడికి చెందిన కేబుల్ వ్యాపారాన్ని వదులుకున్నట్టు ప్రచారం జరిగింది. ప్రభుత్వం మారిన నెలల వ్యవధిలోనే ఈ రెండు సంస్థల నుంచి కేబుల్ కనెక్షన్లను కొత్త వర్గం తమ ఆధీనంలోకి తీసుకుంది.విజయవాడకు చెందిన ప్రజాప్రతినిధి విజయవంతంగా కేబుల్ వ్యాపారాన్ని తన గుప్పెట్లోకి తీసుకోవడంతో నగర శివార్లలోని కృష్ణాజిల్లా ఎమ్మెల్యేకు కూడా కేబుల్ వ్యాపారంపై కన్నుపడింది. ఈ ప్రాంతంలో 60వేలకు పైగా కేబుల్ కనెక్షన్లను దక్కించుకోడానికి ప్రయత్నాలు మొదలయ్యాయి. ఈ ప్రయత్నాలను కేబుల్ వ్యాపారంలో సుదీర్ఘ కాలంగా ఉన్న సంస్థ అడ్డుకునే ప్రయత్నం చేసింది. దీంతో వివాదాలు మొదలయ్యాయి. కొత్తగా మరో సంస్థ కేబుల్ లైన్లు ఏర్పాటు చేస్తూ పాత వైర్లను కత్తిరించడంతో పెనమలూరు పోలీస్ స్టేషన్‌లో పోలీస్ కేసులు నమోదయ్యాయి. ఇదంతా పక్కా ప్రణాళికతో జరుగుతోందని సిటీ కేబుల్ ఎండీ సాయిబాబు ఆరోపించారు. ఈ వ్యవహారంపై న్యాయపోరాటం చేస్తామని చెబుతున్నారు.కేబుల్ ప్రసార సంస్థలకు ఏటా కోట్లలో ఆదాయం ఉంటుంది. ఫ్రీ టూ ఎయిర్ ఛానళ్లతో పాటు పే ఛానళ్లను ప్రేక్షకులకు అందించాలంటే అయా సంస్థలు క్యారియర్ ఫీజులను చెల్లిస్తాయి. దీంతో పాటు ప్రసారాలను అందుకున్నందుకు వినియోగదారులు ప్రతి నెల చెల్లిస్తుంటారు. ప్రస్తుతం సెటాప్ బాక్సుల ద్వారా కేబుల్ ప్రసారాలు అందుతున్నాయి. మాస్టర్ సిగ్నల్ ఆపరేటర్ల నుంచి స్థానికంగా ఉండే కేబుల్ ఆపరేటర్లు ఇంటింటికి కేబుల్ వైర్ల ద్వారా ప్రసారాలను అందిస్తుంటారు.ప్రస్తుతం విజయవాడలో ఎమ్మెస్వోలు మొదలుకుని ఆపరేటర్ల వరకు నయానోభయానో లొంగదీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎవరైనా మాట వినకపోతే వారిని రకరకాల ప్రయత్నాలతో దారికి తెచ్చుకునే ప్రయత్నం జరుగుతోంది. ఇలా కేబుల్ వ్యాపారాన్ని కావాల్సిన వారికి కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని కేబుల్ ఆపరేటర్లు ఆరోపిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వ ట్రాయ్ ఆధ్వర్యంలో ప్రతి వినియోగదారుడి లెక్కను అయాలో లెక్క చూపాల్సి ఉన్నా చాలామంది కనెక్షన్లను తగ్గించి చూపిస్తారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలా కూడా భారీగా ఆదాయం దక్కుతోంది. ప్రస్తుతం ఓ వినియోగదారుడు ఆపరేటర్‌కు చెల్లించే నెలవారీ ఛార్జీలతో సగటున రూ.100–150 వరకు లాభం ఉంటుంది. ఎమ్మెస్వోల నుంచి అందే సిగ్నల్‌కు కొంత మొత్తాన్ని చెల్లించినా ఆపరేటర్లకు ప్రతి నెల గణనీయంగా ఆదాయం సమకూరుతోంది. ఈ క్రమంలో కేబుల్ వ్యాపారంలో కొత్తవారిని ప్రవేశపెట్టడంతో పాటు రాజకీయంగా పట్టు సాధించే ప్రయత్నాలు జరుగుతున్నట్టు విజయవాడలో ప్రచారం జరుగుతోంది. కేబుల్ వ్యాపారంలో పట్టు సాధించే క్రమంలో అనైతికంగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సిగ్నల్ మార్చే క్రమంలో కేబుల్ కనెక్షన్ల మీద అదనపు కమిషన్ ఆఫర్ చేస్తున్నట్టు చెబుతున్నారు. విజయవాడలో జరుగుతున్న కేబుల్ వార్‌కు రాజకీయంగా బలమైన వ్యక్తుల అండదండలు పుష్కలంగా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఫలితంగా పోలీసులు కూడా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.